RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 01.04.2024 | సంపుటి : 10 సంచిక : 262 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

జైపాల్‌రెడ్డి స్మారక అవార్డు ఇవ్వాలి

ఉత్తమ లెజిస్లేటివ్ (అసెంబ్లీ,మండలి) సభ్యులకు ఇవ్వండి

- పూర్వవైభవం కోల్పోయిన చట్టసభలు
- నాడు పుచ్చలపల్లి, సీహెచ్ రాజేశ్వర్‌రావు, నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి,ఎస్.జైపాల్‌రెడ్డి
- వాళ్ల కంఠధ్వని చట్టసభల్లో ప్రజావాణి

భారత రాజకీయ చరిత్రలో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చట్టసభల్లో 'ప్రజావాణి'ని వినిపిస్తూ లౌకికస్ఫూర్తిని కొనసాగించిన నిఖార్సైన నేతలు కొందరే..! ప్రజా సమస్యలపైనే ప్రసంగాలు చేసే నేతలూ అరుదు. అలాంటి నేతలు మాట్లాడినంతసేపు చట్టసభల్లో అత్యంత ప్రాధాన్యంగా పరిగణించేవారు. ఇప్పుడు మాత్రం ఆ ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడటమేగాక, ప్రజా సమస్యలపై మెప్పించిన వారు కరువయ్యారు. లోక్‌సభలోనూ, అసెంబ్లీలోనూ అటువంటి పార్లమెంటేరియన్లు మచ్చుకైనా కనిపించడం లేదు. అధ్యయనం, అవగాహన కొరవడి ప్రజా ఎజెండా పక్కదారిపట్టే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజకీయ నేతల కోసం పొలిటికల్ అకాడమీలు ఏర్పాటు చేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జ్యూడీషియల్, ప్రెస్, పోలీసు అకాడమీలు ఉన్నట్టుగానే పొలిటికల్ అకాడమీ నెలకొల్పాలని మేధావులు సూచిస్తున్నారు

కొత్త సభ్యుల కోసం రాజకీయ అకాడమీ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి): ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు చట్టసభల్లో అవగాహనతో కూడిన ప్రసంగాలు చేయాలి. లౌకికస్ఫూర్తిని చాటుతూ శాస్త్రీయకోణంలో సమస్యలను చూడగలగాలి. అధ్యయనం, అవగాహన, వాక్పటిమల మేళవింపుగా రాణించిన అరుదైన రాజకీయవేత్త ఎస్ జైపాల్‌రెడ్డి. సాహిత్యాన్ని, తత్వాన్ని లోతైన పరిశీలనచేసి ఆ పునాదుల మీద రాజకీయవాదాన్ని నిర్మించుకున్న నేత ఆయన. యునైటెడ్ ఫ్రంట్ మినిమం ప్రోగ్రాం రూపొందించి దేశ ప్రాధాన్యాలను వివరించిన ఆయన అవగాహన అసాధారణం. పార్లమెంటులో ఆయన ప్రసంగిస్తే నిశ్శబ్ద వాతావరణం ఏర్పడేది. చెవులు రిక్కించి మరీ

మిగతా 2లో..

ఆడ్వాణీకి భారతరత్నప్రదానం

ఇంటికి వెళ్లి అందజేసిన రాష్ట్రపతి ముర్ము, మోదీ

దిల్లీ(జనంసాక్షి): భాజపా అగ్రనేత, మాజీ ఉపప్రధాని లాల్‌కృష్ణ ఆడ్వాణీకి అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న'ను ప్రదానం చేశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి అవార్డు అందజేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో శనివారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన

మిగతా 2లో..

కాంగ్రెస్‌లో చేరిన కడియం,కావ్య

కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి,

పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ

వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా ఇరువురిలో ఒకరు ఎంపికయ్యే అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): భారాస ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ వారికి కండువా కప్పి ఆహ్వానించారు.ఇటీవల కడియం కావ్యకు భారాస వరంగల్ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. ఆ పార్టీ నుంచి పోటీ చేసే ఉద్దేశం లేదంటూ ఆమె నిరాకరించిన సంగతి తెలిసిందే. మరోవైపు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఆమె తండ్రి, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కూడా త్వరలో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.లోక్‌సభ ఎన్నికలకు ముందు కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్‌లో చేరడం గులాబీ పార్టీకి పెద్ద షాకే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం కీలక నేత. తెదేపా హయాంలో మంత్రిగా పనిచేశారు. తర్వాత భారాసలో చేరి ఆ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగానూ సేవలందించారు. కుమార్తెకు లోక్‌సభ టికెట్ ఇచ్చినా భారాసను వీడటం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొద్దిరోజులుగా వస్తున్న అవినీతి ఆరోపణలు, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాం తదితర అంశాలు భారాస ప్రతిష్ఠను దిగజార్చాయని పేర్కొంటూ లోక్‌సభ అభ్యర్థిత్వం నుంచి కావ్య తప్పుకొన్నారు.జిల్లాలోని నాయకుల మధ్య సమన్వయం, సహకారం లేకపోవడం, ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండటం పార్టీకి మరింత నష్టం చేసిందని.. ఈ పరిస్థితుల్లో తాను పోటీ నుంచి విరమించుకోవాలని నిర్ణయించుకున్నానని ఆమె కేసీఆర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. అనంతరం కడియం శ్రీహరి, కావ్యను కాంగ్రెస్ ముఖ్యనేతలు ఆ పార్టీలోకి

మిగతా 2లో..

400 కాదు.. కనీసం 200 స్థానాల్లో గెలవండి

భాజపాకు మమతా సవాల్

కోల్‌కతా(జనంసాక్షి): వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 400 కుపైగా స్థానాల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు భాజపా చెబుతోన్న విషయం తెలిసిందే. వీటిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు.కనీసం 200 నియోజకవర్గాల్లో గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. తమ రాష్ట్రంలో పౌంసత్వ సవరణ చట్టం అమలు

మిగతా 2లో..

మా ఎమ్మెల్యేలను చేర్చుకోవడం చిల్లరరాజకీయాలు

- పార్టీ ఫిరాయింపులపై మండిపడ్డ కేసీఆర్
- ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలి
- వరి పంటకు రూ.500 బోనస్ అందించాలి

సూర్యాపేట(జనంసాక్షి): కాంగ్రెస్ హయాంలో పోలీసులు ప్రజలపట్ల, ప్రతిపక్ష పార్టీ శ్రేణులపట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. ఈ దురుసు ప్రవర్తనను తగ్గించుకోవాలని హెచ్చరించారు. ఇవాళ సూర్యాపేటలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన పోలీసుల తీరును తప్పుపట్టారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికార పార్టీ కోసం దురుసుగా ప్రవర్తించడం సబబు కాదని కేసీఆర్ హితవు పలికారు.'ప్రజాస్వామ్యంలో ప్రజలుంటరు. ప్రజలకు బాధలుంటయ్. ప్రజాస్వామ్యంలో అతిగా పోవద్దని పోలీస్ మిత్రులకు చెబుతున్నా. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. మేం గూడా పదేళ్లు

మిగతా 2లో..

జైలు నుంచే హామీలు

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కేజ్రీవాల్ ప్రకటించిన ఆరు హామీలను వెల్లడించిన ఆయన సతీమణి సునీత

దిల్లీ(జనంసాక్షి): గడిచిన 75 ఏళ్లుగా దిల్లీ ప్రజలకు అన్యాయం జరుగుతోందని.. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశ రాజధానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పిస్తామని

మిగతా 9లో..

సింగరేణిలో నూతన శకం!

రూ.3 వేల కోట్ల నికర లాభాలు

2023-24 లో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి!

యువ సీఎండీ బలరాం నేతృత్వంలో నూతన రికార్డు!

(ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్)

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి, ఆల్ టైం సరికొత్త రికార్డు ను నెలకొల్పింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సీఎండీ గా ఐఆర్ఎస్ అధికారి, యువకుడు ఎన్. బలరాం ను సీఎం రేవంత్ రెడ్డి నియమించడం ఒక ఎస్సెట్ అయ్యింది. రూ.3వేల కోట్లకు పైగా సంస్థ నికర లాభాలు సాధించే అవకాశం ఉంది. ఇది గత ఏడాది కన్నా 50 శాతం అధికం, కాగా సంస్థ టర్న్ ఓవర్ 37,000 కోట్ల రూపాయలు వరకు ఉండే పరిస్థితి ఉన్నది.ఉత్పత్తి లో మణు గూరు ఏరియా మొదటి, కొత్తగూడెం రెండవ స్థానంలో ఉన్నది. సింగరేణి లో శనివారం ఒక్కరోజే 3.24 లక్షల టన్నుల బొగ్గు,62 రాక్స్ లో రవాణా అయ్యింది. సహజంగా 2.72 లక్షల టన్నులు ప్రతీ రోజు ఉంటుంది. ఇది ఐదు ఏండ్ల తర్వాత కొత్త రికార్డు కాగా,70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించి సింగరేణి తన లక్ష్యలను అధిగమించినట్లు అయ్యింది. సింగరేణి లో సీఎండీ బలరాం నాయకత్వంలో నూతన శకం ప్రారంభం అయ్యింది, అని పేర్కొనవచ్చు!ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం అనే సింగరేణి నినాదానికి, సంస్థ లో పని చేసే అధికారులు, కార్మికులు అందరూ ఒక్కటే! అనే మాటకు ఇప్పుడు కార్యరూపం కలిగింది.సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి మార్గదర్శనంలో, సీఎండీ బలరాం నాయకత్వంలో సింగరేణి మరిన్ని విజయాలు సాధిం చాలని ఆశిద్దాం!ఆల్ ది బెస్ట్ సింగరేణి బాస్ బలరాం గారు!

భాజపా 400 దాటలేదు

- మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా అది అసాధ్యం : రాహుల్ గాంధీ
- మోదీ భావజాలం తొలగే వరకు దేశం ముందుకు సాగదు
- ప్రధాని కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారు: ఖర్గే
- సీఎం కేజ్రీవాల్, సోరేన్‌లను వెంటనే విడుదల చేయాలి
- రామ్‌లీలా మైదానం వేదికగా 'ఇండియా' నేతల డిమాండ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎటువంటి మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా భాజపా 400 సీట్ల లక్ష్యాన్ని అందుకోవడం అసాధ్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరుగుతున్న ప్రతిపక్ష 'ఇండియా బ్లాక్' లోక్‌తంత్ర బచావో ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 400ను దాటేందుకు ప్రధాని ఇప్పటికే అంపైర్లను ఎన్నుకొన్నారని అన్నారు. "ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్నాయి. అంపైర్లపై ఒత్తిడి చేసి.. ఆటగాళ్లను కొనుగోలు చేసి.. కెప్టెన్లను బెదిరించి మ్యాచ్‌లు గెలవవచ్చు. దీనిని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్

మిగతా 2లో..

బెదిరించి కోట్లు వసూలు చేశారు

బయటకొస్తున్న ఫోన్‌ట్యాపింగ్ బాధితులు

కేసులో మరో కీలక పరిణామం ● హైదరాబాద్‌కు రానున్న అసలు సూత్రధారి!

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో సంచలనం సృష్టించిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఫోన్ టైపింగ్ కేసులో కీలక పరిమాణం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి అయిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి వస్తున్నట్లు సమాచారం.అమెరికా నుండి నేడు హైదరాబాద్‌కు రానున్న తెలుస్తోంది. ఫోన్ టాపింగ్ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావు చుట్టూ.. ఈ కేసు తిరుగుతున్న విషయం తెలిసిందే.ప్రభాకర్ రావును విచారిస్తే సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉంది. ప్రభాకర్

మిగతా 2లో..

ఇప్పటివరకు చూసింది టైలర్ మాత్రమే

అసలు అభివృద్ధి ముందుంది

కాంగ్రెస్ వల్లే కచ్చతీవు దీవి నిర్లక్ష్యం:మోదీ

మేరట్(జనంసాక్షి): గత పదేళ్లలో ట్రైలర్ మాత్రమే చూశారని, అసలు అభివృద్ధి ముందుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రానున్న ఐదేళ్లలో దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు భాజపా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసిందని చెప్పారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరట్‌లో ప్రధాని పర్యటించారు. ముచ్చటగా మూడోసారి భాజపా అధికారంలోకి

మిగతా 2లో..

కాంగ్రెస్‌కు మళ్లీ ఐటీ నోటీసులు

ఈ సారి మరో 1745కోట్లు కట్టాలని తాఖీదులు

సుప్రీంను ఆశ్రయించనున్న అధిష్టానం

న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి కష్టాలు రోజురోజుకు రెట్టింపవుతున్నాయి. రెండ్రోజుల క్రితం రూ.1,823 కోట్లు చెల్లించాలని నోటీసులు పంపిన

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
01.04.2024

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్‌ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్(జనంసాక్షి):నాగోల్,బండ్లగూడ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఆవరణలో ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ (సౌత్ జోన్ హైదరాబాద్) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించినారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు మార్చి 30 నుండి మార్చి 31 వరకు నిర్వహించినారు.ఈ పోటీలలో మొత్తం ఫైవ్ స్టేట్స్ సౌత్ స్టేట్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, కేరళ తమిళనాడు నుంచి క్రీడాకారులు 75 మంది మెంబర్స్ పాల్గొన్నారు.. ఈ పోటీలలో అండర్-16, అండర్-18, అండర్-18+ జూనియర్స్ అండ్ సీనియర్స్ ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.తదనంతరం ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ఆటల పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని,గెలుపు ఓటములు ముఖ్యం కాదని, ప్రతి ఆటను స్పోర్టివ్ గా తీసుకోవాలని క్రీడాకారులు స్పోర్టివ్‌గా ఆడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం ఆటల కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. క్రీడాకారులు మంచిగా క్రీడలలో రాణించి జాతీయ స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి , దేశానికి , మన తెలంగాణ రాష్ట్రానికి,వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ సౌత్ జోన్ కో ఆర్డినేటర్ డా. మాక్స్వెల్ ట్రావెర్, బఎ. పాషా, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

ఆడ్వాణీకి భారతరత్న ప్రదానం

హాజరుకాలేకపోయారు. దీంతో ఆయన నివాసానికే వెళ్లి నేడు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు.లుగుబిడ్డ పి.వి.నరసింహారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను శనివారం మరణానంతరం ప్రదానం చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపదీ ముర్ము నుంచి పీవీ కుమారుడు పీవీ ప్రభాకర్‌రావు దీనిని స్వీకరించారు. మరో మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్, హరిత విప్లవ పితామహుడిగా పేరొందిన వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్, బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్‌లకు కూడా మరణానంతరం ప్రకటించిన ఈ పురస్కారాలను వారివారి కుటుంబ సభ్యులు స్వీకరించారు. చరణ్‌సింగ్ తరఫున ఆయన మనవడు జయంత్ చౌధరి, స్వామినాథన్ తరఫున ఆయన కుమార్తె నిత్యారావు, కర్పూరీ ఠాకుర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకుర్‌లు పురస్కారాలు అందుకున్నారు.1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో ఆడ్వాణీ (ఒఐ ంటలజీనితి) జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్య అభ్యసించారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో ఉన్న డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్య పూర్తి చేశారు. దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. తొలుత రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఆ కౌన్సిల్ ఛైర్మన్‌గా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. 'ఆర్గనైజర్' పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. అయోధ్య రథయాత్రతో పాటు పలు యాత్రలు చేసి తనదైన ముద్ర వేశారు.ఆడ్వాణీ 1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 మధ్య కేంద్ర సమాచార-ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలైన అనంతరం రాజ్యసభలో కొంతకాలం పాటు ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.1980 ఏప్రిల్ 6న వాజ్‌పేయీతో కలిసి భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి భాజపా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి ఆడ్వాణీ గెలిచారు. 2004 ఎన్నికల్లో భాజపా ఓటమిపాలవ్వడంతో ఆడ్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో భాజపా ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీనగర్ నుంచి గెలుపొందిన ఆడ్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు.

బెదిరించి కోట్లు వసూలు చేశారు

రావు విచారణ అనంతరం బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎస్ఐబీ చీఫ్‌గా ఉండి ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డ ప్రభాకర్ రావు.. రాజకీయ నేతలు, ప్రముఖులు, వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారు. ఇక.. ఇప్పటికే ఈ కేసులో అదనపు ఎస్పీలు నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్న కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. అదే విధంగా టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్డీ పి.రాధాకిషన్‌రావుకు సైతం14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.సిట్ అధికారులు రాధాకిషన్‌రావుతో పాటు భుజంగరావు, తిరుపతన్నలను ప్రధానంగా రెండు కోణాల్లో ప్రశ్నించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావుతో వీరికి ఉన్న సంబంధాలు, ఆయన ఆదేశాల మేరకు చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై ఎక్కువగా దృష్టి పెట్టారు. డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు నేతృత్వంలోని బృందం సహాయంతో వీరు ప్రతిపక్ష నేతలు, కీలక వ్యక్తులతో పాటు వ్యాపారుల ఫోన్లూ ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారు. ఈ రకమైన ఆదేశాలు ఎవరు ఇచ్చారు? గుర్తించిన వివరా లను తొలుత ఆ వ్యక్తులకు చెప్పేవారా? అనే కోణాల్లో సిట్ ప్రశ్నించింది.వీరి వేధింపుల నేపథ్యంలో ఓ పార్టీకి వివిధ రూపాల్లో విరా ళాలు ఇవ్వడంతో పాటు ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు తదితరులకు కప్పం కట్టిన వాళ్లల్లో బడా బిల్డర్లు, జ్యువెలరీ దుకాణాల యజమా నులు, రియల్టర్లతో పాటు హవాలా వ్యాపా రులూ ఉన్నట్టు సిట్ అనుమానిస్తోంది. ఈ ముగ్గురినీ ప్రశ్నించిన సిట్ అధికారులు దీనికి సంబంధించి కీలక సమాచారం సేకరించారని తెలిసింది. రాచకొండ ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ భూపతి గట్టుమల్లును శుక్రవారం తెల్లవారు జామున విడిచిపెట్టారు. దాదాపు ఆరుగంటల పాటు రాధాకిషన్‌రావుతో కలిపి గట్టుమల్లును ప్రశ్నించిన సిట్ ఆయన నుంచి వాంగ్మూలం నమోదు చేసింది. ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్‌ల్లో పనిచేసిన అనేక మంది అధికారులు, సిబ్బందినీ సిట్ విచారిస్తూ వారి నుంచి వాంగ్మూలాలు సేకరిస్తోంది. ఇప్పటి వరకు 47మంది నుంచి స్టేట్‌మెంట్స్ రికార్డు చేశారని సమాచారం. రాధాకిషన్‌రావు, నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్నలు అక్రమ ఆస్తులు కూడబెట్టారని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కొన్ని ప్రాథమిక ఆధారా లు సేకరించారు. ఈ అంశాలను క్రోడీకరిస్తూ అవినీతి నిరోధక శాఖకు సమాచారమివ్వాలని సిట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

జైపాల్‌రెడ్డి స్మారక అవార్డుఇవ్వాలి

సభ్యులు వినేవారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రభుత్వాలను తమ వాగ్దాటితో మెప్పించారు. అందుకే ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్న తొలి దక్షిణ భారత ఎంపీ జైపాల్‌రెడ్డి..! డీకే సమరసింహారెడ్డి, పాగ పుల్లారెడ్డి, సీహెచ్ రాజేశ్వర్‌రావు, పుచ్చలపల్లి సుందరయ్య, నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి తదితర రాజకీయ నేతల నుంచీ చట్టసభల్లో ప్రజాగళం వినిపించేది. నిరాధారణమైన, ఆరోపణలే ప్రధానంగా చేసుకుని ఏనాడూ మాట్లాడని నేతలుగా వీరంతా మిగిలిపోయారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏదీ..?

తెలుగు గడ్డ నుంచి నేడు అసెంబ్లీలోగానీ, లోక్‌సభ లోగానీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తే నాథుడే లేడు. ప్రజల తరపున సరైన స్వరం వినిపించే గొంతుకలే లేకుండా పోయాయి సరికదా మాటకు మాటా అన్నట్టుగా నేతల తీరుంది. నిర్దిష్టమైన అంశం లేకుండా ఎదురుదాడి చేస్తేనే ప్రత్యర్థులను ఎండగట్టినట్టుగా నేటి నాయకులు భావిస్తున్నారు. రాజకీయ అధ్యయనం, ప్రజాకోణం పట్ల అవగాహన లేకపోవడమే దీనిక్కారణంగా మేధావి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జైపాల్‌రెడ్డి వంటి వ్యక్తిత్వం, నాయకత్వం తెలంగాణ సాధన సమయంలో కీలకంగా మారిందనే విషయం నేటి నేతలు గుర్తెరగాలి. కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు పెద్దదిక్కుగా వ్యవహరించారు. తెలంగాణ బిల్లు సమయంలో అనేక సమస్యలు తెలెత్తినా అడ్డంకులను అధిగమించి బిల్లును ఆమోదించేలా స్పీకర్‌ను ఒప్పించగలిగారు. నాలుగు కోట్ల మంది ఆకాంక్షలకనుగుణంగా ఆయన ప్రదర్శించిన రాజకీయ చతురత చరిత్రలో నిలిచిపోయింది. ఒకవైపు ప్రజా గొంతుకగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా రాజకీయా లు నెరిపిన ఆయన జీవితం ఆదర్శనీయం. నేటి సమా జానికి అనుసరణీయం. అందుకే ఎస్ జైపాల్‌రెడ్డి స్మాం ´క ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు ఇవ్వాలనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. మెరుగైన రాజకీయాల కోసం కొత్త నాయకులకు పొలిటికల్ అకాడమీ ఏర్పాటు చేయాలని రాజకీయ నిపుణులు సూచిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కడియం,కావ్య

ఆహ్వానించడం.. నేడు చేరిపోవడం జరిగిపోయాయి. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా కావ్య లేదా కడియం శ్రీహరిని నిలిపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అలా జరగనిపక్షంలో కడియం శ్రీహరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ఊహాగానాలూ వినిపిస్తున్నాయి.

400 కాదు..
కనీసం 200 స్థానాల్లో గెలవండి

చేయబోమని ఉద్ఘాటించిన దీదీ.. సీఏఏకు దరఖాస్తు చేసుకుంటే విదేశీయులుగా మారతారని హెచ్చరించారు. '400లకుపైగా స్థానాల్లో గెలుస్తామని భాజపా చెబుతోంది. కనీసం 200 మార్కు దాటమని చెప్పండి. సవాల్ విసురుతున్నా. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ 200లకుపైగా సీట్లలో గెలుస్తామని చెప్పారు. కానీ, 77 దగ్గరే ఆగిపోయారు' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలైన సీపీఎం, కాంగ్రెస్‌లపైనా దీదీ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఆ రెండు పార్టీలూ భాజపాతో చేతులు కలుపుతున్నాయని మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో 'ఇండియా 'కూటమి లేదన్నారు. పౌరసత్వం ఉన్నవారిని విదేశీయులుగా మార్చేందుకు సీఏఏ ఒక మార్గమని ఆరోపించారు. రాష్ట్రంలో సీఏఏ, ఎన్ఆర్‌సీలను అనుమతించే ప్రసక్తే లేదన్నారు.

భాజపా 400 దాటలేదు

అంటారు. మన ఎదుట లోక్‌సభ ఎన్నికలు ఉన్నాయి. అంపైర్లను ప్రధాని మోదీ ఎన్నుకొన్నారు. మ్యాచ్‌కు ముందే మా జట్టులోని ఇద్దరు ఆటగాళ్లను అరెస్టు చేశారు. ఈవీఎంలు, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, పత్రికలపై ఒత్తిడి లేకుండా వారు 180కి మించి స్థానాలు గెలవడం అసాధ్యం.కాంగ్రెస్ అతిపెద్ద ప్రతిపక్షం. ఎన్నికల సన్నాహాల మధ్యలో పార్టీ బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. మేము ప్రచారం చేయాలి. కార్యకర్తలను రాష్ట్రాలకు పంపాలి, పోస్టర్లు అంటించాలి. మరోవైపు మా ఖాతాలు నిలిచి పోయాయి. ఇవేం ఎన్నికలు" అని రాహుల్ మండిపడ్డారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ "ఇది భిన్నత్వంలో ఏకత్వానికి వేదిక. అందుకే మా పార్టీలు మొత్తం కలిసి ఈ ర్యాలీని నిర్వహిస్తున్నాయి. ప్రతిపక్షాల్లో ఐకమత్యం పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. మోదీని పదవి నుంచి మేము దించే వరకు దేశం సుసంపన్నం కాదు" అని వ్యాఖ్యానించారు.సీపీఐ-ఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ "భారత రాజకీయాల్లో సరికొత్త శక్తి నేడు పుట్టింది. దేశ రాజ్యాంగం, గణతంత్ర భావాన్ని రక్షించడమే నిజమైన స్వాతంత్ర్యం. మేము దానిని సాధిస్తాం. అవినీతి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నుంచి విముక్తి కల్పిస్తాం" అని పేర్కొన్నారు.పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ మాట్లాడుతూ "భాజపా ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు నిర్మించిన వారిని జైళ్లలో వేసింది. కాంగ్రెస్ నిధులను స్తంభింపజేసింది. వారిని వారు ఏమనుకొంటున్నారు. హేమంత్ సోరెన్, అరవింద్ కేజ్రీవాల్‌ను కారాగారంలో బంధించింది. ఇంటికి మీరు యజమానులా..? కాదు.. 140 కోట్ల మంది ప్రజలది ఈ ఇల్లు" అని పేర్కొన్నారు. మోదీ కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారు: ఖర్గే "రాముడు సత్యం కోసం పోరాడారు. అప్పుడు ఆయన వద్ద అధికారం లేదు. వనరులు లేవు. కనీసం రథం కూడా లేదు. కానీ రావణుడి రథం వద్ద ఉంది. వనరులు, సైన్యం, బంగారం ఉన్నాయి. రావణుడు బంగారం లాంటి లంకలో ఉండేవాడు. రాముడి వద్ద సత్యం ఉంది. ఆశ, నమ్మకం, ప్రేమ, పరోపకారం, వినయం, ధైర్యం, సాహసం ఉన్నాయి." అని ప్రియాంకాగాంధీ అన్నారు. రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం, ప్రధాని మోదీ కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలను బెదిరిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. మోదీ, భావజాలాన్ని తొలగించేంత వరకు దేశంలో ముందుకు సాగదని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విషం వంటివి, వాటిని రుచి చూడవద్దని ఘాటు వ్యాఖ్యలతో విమర్శించారు. వారు (బీజేపీ) దేశాన్ని నాశనం చేశారన్నారు. ఈ ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు లేవన్న ఖర్గే, ప్రధాని మోదీ మైదానాన్ని తవ్వి, అక్కడ ప్రతిపక్షాలను క్రికెట్ ఆడమని అడుగుతున్నారని మండిపడ్డారు.'మనందరం ఏకం కావాలి (మిత్రపక్షాలను ఉద్దేశించి), అప్పుడే మనం పోరాడగలం. పరస్పరం దాడులు చేసుకుంటే విజయం సాధించలేం. మా పార్టీ నిధులు ఇప్పటికే దోచుకున్నారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటం కోసం జరుగుతున్నాయి. మనం కచ్చితంగా ఐక్యంగా పోరాడాలి.' అని ఖర్గే అన్నారు.

దేశంలో ఎమర్జెన్సీ అమలవుతోంది : తేజస్వీయాదవ్

ఇండియా కూటమి ర్యాలీలో పాల్గొన్న ఆర్జేడీ అగ్రనేత తేజస్వీయాదవ్, దేశంలో అనధికార అత్యయిక పరిస్థితి అమలవుతోందని ఆరోపించారు. ఈడీ కేసులకు తాము భయపడబోమని తేల్చిచెప్పారు. దేశాన్ని విడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, ఈడీ, ఐటీ, సీబీఐ ఆ పార్టీ అనుబంధ సంస్థలుగా పనిచేస్తున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ ఎన్నికల్లో మోదీ సర్కార్‌ను గద్దె దింపనున్నారని తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు."హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ను బీజేపీ నేతలు అరెస్ట్ చేయించే పనిచేశారు. వారికి ఒకటే విషయం చెబుతున్నా ఇలాంటి గాండ్రింపులకు తాము భయపడబోం. మేం పోరాటం చేసే వ్యక్తులం. బోనులో సింహాన్నే బంధిస్తారు. అందరూ సింహాలే. మీరు(ప్రజలు) ఇచ్చిన బలంతో మీ (ప్రజల) పోరాటం మేం చేస్తున్నామని తేజస్వీయాదవ్ అన్నారు. అవినీతి, నిరుద్యోగం నుంచి విముక్తి కల్పిస్తాం'భారత రాజకీయాల్లో సరికొత్త శక్తి నేడు పుట్టిందని, దేశ రాజ్యాంగం, గణతంత్ర భావాన్ని రక్షించడమే నిజమైన స్వాతంత్ర్యం అని సీపీఐ-ఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తాము దానిని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అవినీతి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నుంచి విముక్తి కల్పిస్తామని పేర్కొన్నారు.'ఈ ఇంటికి మీరు యజమానులా?'బీజేపీ ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు నిర్మించిన వారిని జైళ్లలో వేసిందని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ అన్నారు. 'కాంగ్రెస్ నిధులను స్తంభింపజేసింది. వారిని వారు ఏమనుకొంటున్నారు. హేమంత్ సోరెన్, అరవింద్ కేజ్రీవాల్‌ను కారాగారంలో బంధించింది. ఇంటికి మీరు యజమానులా? కాదు 140 కోట్ల మంది ప్రజలది ఈ ఇల్లు' అని భగవంత్ మాన్ బీజేపీపై మండిపడ్డారు.

కేజ్రీవాల్, సోరేన్‌లను వెంటనే విడుదల చేయాలి

ఇటీవల అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్‌లను వెంటనే విడుదల చేయాలని ఇండియా కూటమి డిమాండ్ చేసింది.కేజ్రీవాల్‌కు మద్దతుగా ఢిల్లీలో ఆదివారం(మార్చ్ 31) భారీ సభ నిర్వహించిన ఇండియా కూటమి ఐదు డిమాండ్లు చేసింది. ఈ డిమాండ్లను కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ చదివి వినిపించారు.ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోని అన్ని పార్టీలకు సమాన అవకాశాలివ్వాలని ఎన్నికల కమిషన్(ఈసీ)ని కూటమి డిమాండ్ చేసింది. ఎన్నికల్లో సీబీఐ, ఈడీ, ఇన్‌కమ్ ట్యాక్స్ సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేయడాన్ని ఈసీ అడ్డుకోవాలి. సీఎం కేజ్రీవాల్, మాజీ సీఎం హేమంత్ సోరేన్‌లను వెంటనే విడుదల చేయాలి. ప్రతిపక్ష పార్టీలను ఆర్థికంగా దెబ్బతీసే ప్రయత్నాలను వెంటనే ఆపాలి.బీజేపీ చేస్తున్న కక్షపూరిత రాజకీయాలు, అక్రమ వసూళ్లు, ఎన్నికల బాండ్ల ద్వారా చేస్తున్న మనీలాండరింగ్‌పై విచారించడానికి సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేయాలి' అని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్, శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ థాక్రే, అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత, హేమంత్‌సోరేన్ భార్య కల్పన సోరేన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మళ్లీ ఐటీ నోటీసులు

ఆదాయపన్ను శాఖ తాజాగా మరో రూ. 1745కోట్లు కట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. 2014-15 నుంచి 2016-17 సంవత్సరాలకు సంబంధించి రూ.1,745 కోట్లు కట్టాలని ఆదాయ పన్ను శాఖ నోటీసులు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదాయ పన్ను శాఖ జారీ చేసిన రెండు నోటీసుల ప్రకారం కాంగ్రెస్ పార్టీ మొత్తం రూ. 3,567 కోట్ల చెల్లించాల్సి ఉంటుంది. 2014-15 సంవత్సరానికి రూ. 663 కోట్లు, 2015-16కు రూ.664 కోట్లు, 2016-17కు రూ. 417 కోట్లు అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రాజకీయ పార్టీలకు ఇచ్చే పన్ను మినహాయింపు ముగిసినందున ఆ పార్టీకి చెందిన మొత్తం ఆదాయంపై పన్ను విధించినట్లు తెలిపాయి.2017-18 నుంచి 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీలతో కలిపి మొత్తం రూ.1,823 కోట్లకు పైగా చెల్లించాలని ఐటీ విభాగం శుక్రవారం కాంగ్రెస్‌కు నోటీసులు జారీ చేసింది. 2017 - 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలనను నిలిపేయాలన్న కాంగ్రెస్ పిటిషన్లను గురువారం దిల్లీ హైకోర్టు కొట్టేసిన మరోసటి రోజే ఈ నోటీసులు ఇచ్చారు. కాగా, మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటీ అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఐటీశాఖ పునఃపరిశీలనను సవాల్ చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా ఇవే కారణాలతో దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. 2014-15 నుంచి 2016-17 పునఃపరిశీలనకు సంబంధించి రూ.200 కోట్లు చెల్లించాలని కాంగ్రెస్‌కు ఐటీ విభాగం స్పష్టం చేసింది.

మా ఎమ్మెల్యేలను చేర్చుకోవడం చిల్లరరాజకీయాలు

అధికారంలో ఉన్నం. పదేళ్లలో మేం ఇదే దురుసు ప్రవర్తనకు పోతే కాంగ్రెస్ నశ్యానికి కూడా మిగలకుండె. పదేళ్లు మేం ప్రజల సంక్షేమానికి పనికొచ్చే పనులు చేసినం. ఉన్నోన్ని లేనోన్ని కడుపుల పెట్టుకుని కంటికిరెప్పలా చూసుకున్నం. అదే ప్రజలను ఇప్పుడు మీరు మోసం చేస్తమంటే ఊరుకోం. రెండు లక్షల రుణ మాఫీ ఏమైంది..? ఎందుకు స్పందిస్తలేరు. ఎప్పటికల్లా చేస్తరో ఎందుకు చెప్తలేరు..? బ్యాంకులు రైతులకు నోటీలి స్తున్నా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపరు..? దానికి సమాధానం కావాలి. మేం ప్రజల పక్షాన, రైతాంగం పక్షాన అడుగుతున్నం' అన్నారు.

వరి పంటకు రూ.500 బోనస్ ఇయ్యాలె: కేసీఆర్

'ప్రభుత్వం వరి పంటకు రూ.500 బోనస్ ఇయ్యాలె. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలంటూ ఏప్రిల్ 2న బీఆర్ఎస్ శ్రేణులు జిల్లా కలెక్టర్లకు రైతుల పక్షాన మెమొరాండం సమర్పించండి. అదే రోజున శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులం హైదరాబాద్‌లో ప్రభుత్వానికి మెమొరాండం ఇస్తం. ఏప్రిల్ 6న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో వరి పంటకు బోనస్ కోసం దీక్షలు చేయండి. బోనస్ ఇచ్చే దాకా కాంగ్రెస్ సర్కారును వదిలిపెట్టే ప్రసక్తే లేదు. రైతులకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నా. దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దు. ఎప్పుడూ ఈ అసమర్థ పాలనే ఉండదు. మీ కోసం ఈ ప్రభుత్వంతో పోరాడుతం. అందరం కలిసి యుద్ధం చేద్దాం. వాళ్లు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చే దాకా వెంటపడి తరుదాం. దయచేసి ఆత్మస్థైర్యం కోల్పోవద్దని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా' అని కేసీఆర్ అన్నారు.

జనగామ, సూర్యాపేట జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించిన కేసీఆర్

కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని భారాస అధినేత కేసీఆర్ ఆరోపించారు. జనగామ, సూర్యాపేట జిల్లాల్లో ఎండిపోయిన పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో రైతులు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదన్నారు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అందరూ ఆలోచించాలని కోరారు."దేశంలోనే నంబర్ వన్‌స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితికి ఎందుకు రావాలి? నీళ్లిస్తారని నమ్మి పంటలు వేసుకున్నాం.. ముందే చెబితే వేసుకునేవాళ్లం కాదని రైతులు చెబుతున్నారు. పదేళ్లలో భారాస ప్రభుత్వం రైతు అనుకూల విధానాలు చేపట్టింది. రైతుబంధు పేరిట పెట్టుబడి సాయం అందించాం. వ్యవసాయం అద్భు తమైన దశకు వెళ్లింది. పండిన ప్రతి గింజ కొన్నాం. ధాన్యం దిగుబడిలో పంజాబ్‌ను దాటేశాం

ధైర్యంగా ఉండండి!

- పాలంబాట పట్టిన బీఆర్ఎస్ అధినేత కెసిఆర్
- తుంగతుర్తి మండలంలో ఎండిన వరి పొలాలను పరిశీలించిన వైనం
- సాగునీరు అందక పంట నష్టపోయిన రైతులను ఓదార్చిన కేసీఆర్
- రైతులు ఆత్మస్థైరాన్ని కోల్పోవద్దు.. మళ్లీ మంచి రోజులు వస్తాయని రైతులకు భరోసా
- అడుగడుగునా గులాబీ బాసుకు ఘన స్వాగతం

తుంగతుర్తి, మార్చి 31 (జనం సాక్షి) : రైతులంతా ధైర్యంగా ఉండాలని, వారికి అండగా బీఆర్ఎస్ ఉంటుందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెలుపల్లి గ్రామంలో ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందకపోవడంతో ఎండిపోయిన వరి పంటలను గులాబీ అధినేత కెసిఆర్ ఆదివారం సాగునీరు అందక ఎండిపోయిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు రైతుల చేతిలో ఉన్న ఎండిపోయిన వరి కంకులను పరిశీలించారు. ఎండిపోయిన వరి పంటలను రైతుల గోస చూసి చలించి పోయారు. ఈ సందర్భంగా పలువురు రైతులైన దయ్యాల వెంకటనారాయణ. ఆంగోత్ పూర్ల. సొంలా. సైదులు. భూక్య శ్రీను. ఆంగోతి సాలమ్మ. సురేష్. ఆంబోతు వెంకన్న లు తమ కున్న వరి పొలాలు ఎండిపోయిన తీరును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు వివరించారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా ఖరీఫ్ .రబీ సీజన్లో వరి పంటలు పండించామని కానీ ప్రస్తుత సీజన్లో ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలు సాగు నీరు అందకపోవడంతో తాము వేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు. ఎకరాకు 20,000 పైగా పెట్టుబడి పెడితే తీర పంట చేతి వచ్చే సమయానికి సాగునీరు అందకపోవటంతో తాము తీవ్రంగా నష్టపోయామని వివరించారు. గత ఐదు సంవత్సరాలుగా తుంగతుర్తి ప్రాంతమంతా గోదావరి జలాలతో సస్యశ్యామలంగా ఉండేదని చెరువులు కుంటలు గోదావరి జలాలతో కలకలలాడాయని పంటలు పుష్కలంగా దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. ఈ సంవత్సరం గోదావరి జలాలు సరిగా రాకపోవడంతో చెరువులలో కుంటలలో చుక్క నీరు కూడా లేకపోవడంతో భూగర్భ జలాలు సైతం ఎండిపోవడంతో బోర్లు కూడా పనిచేయడం లేదని అన్నారు. తమ వరి పంట పొలాలు ఎండిపోయిన తీరును ముఖ్యమంత్రికి వివరించుతుంటే కెసిఆర్ చలించి పోయారు. పంటలు ఎండిపోవడంతో తాము ఎలా జీవించాలని తమను ఆదుకునేవారు ఎవరున్నారని కెసిఆర్ తో మొరపెట్టుకున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గోదావరి జలాలు ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిందని కాలువల్లో నీరు నిండుగా వచ్చేదని నేడు కాలువలు నీరు లేక వెలవెలబోతున్నాయని దీంతో వరి పంటలు సైతం ఎండిపోయాయని వివరించారు. వ్యవసాయ బావులకు సరైన సమయంలో కరెంటు రావడం లేదని తెలిపారు. రైతుల బాధలు చూసి కేసీఆర్ రైతులెవరు అధైర్య పడవద్దని మనకు త్వరలో మంచి రోజులు వస్తాయని 24 గంటల కరెంటు తిరిగి తెచ్చుకుందామని. తెలిపారు. ఈ ప్రాంతం లో గోదావరి జలాలు రప్పించడం కోసం రైతులకు 24 గంటల కరెంటు కోసం మనమంతా ఉద్యమించుదామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ రైతు శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తు ఎల్లవేళలా అన్నదాతకు అండగా ఉంటుందని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ఈ మేరకు గులాబీ అధినేతకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ మళ్లీ కాబోయే సీఎం కేసీఆర్ అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ వెంట మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేశం. మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్. భూపాల్ రెడ్డి. పళ్ళ రాజేశ్వర్ రెడ్డి. గుజ్జ యుగంధర్ రావు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్. ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్. మాజీ స్పీకర్ మధుసూదనా చారి. కర్ణ ప్రభాకర్ ప్రభాకర్ తో పాటు పలువురు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. ఎంపీపీ గుండె గాని కవితా రాములు గౌడ్. వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అమలు కాని ఆరు గ్యారెంటీలు..
అబద్ధాల పునాధులు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కారణాలు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- అలుగునూర్లో మానకొండూర్ నియోజకవర్గస్థాయి విద్యార్థి యువ చైతన్య సదస్సు

కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (జనం సాక్షి) : ఆరు గ్యారెంటీల అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువ చైతన్య సదస్సు అలుగునూర్ లోని శ్రీ లక్ష్మీ నర్సింహా గార్డెన్ లో జరుగగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ ఉద్యమం పుట్టిందని, 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని, పదేళ్ళలో 1.61లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని మరో 30 వేల ఉద్యోగాలకు గత ప్రభుత్వం పరీక్షలు నిర్వహించిందని తెలిపారు. సీమాంధ్ర పాలనలో తెలంగాణలో అనేక ప్రాంతాల్లో బొగ్గు ఉత్పత్తి అయితే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మాత్రం ఆంధ్ర ప్రాంతంలో నిర్మాణం చేయడం జరిగిందని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 26,000 ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు. 2014 లో ఎంపీగా గెలిచిన తర్వాత కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ మంజూరు చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోక పోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధీలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు, ఒక్క నవోదయ పాఠశాల తేలేదని పేర్కొన్నారు. బండి సంజయ్ కి యువకులు, విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్రం నుంచి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎందుకు తేలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కు ఇతర రాష్ట్రాల వారు వివిధ స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు నేర్చుకుని వచ్చి 30లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ లో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ ఇంకా 23 నవోదయ విద్యాలయాలు ఎందుకు తీసుకురాలేకపోయారని అన్నారు. కేంద్రంలో 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారని అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదన్నారు. ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒడిస్సా లోక్ సభ పరిశీలకులుగా
మేనేని రోహిత్ రావు

కరీంనగర్ బ్యూరో మార్చి 31(జనం సాక్షి) : ఒడిస్సా రాష్ట్రంలో రాబోతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ జాతీయ కమిటీ పలు లోక్ సభ నియోజకవర్గాలకు గాను పలువురు కాంగ్రెస్ నాయకులను నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈ నియామకాలలో కరీంనగర్ నియోజకవర్గ నేత దివంగత ఎమ్మెస్సార్ మనువడు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు ఒడిస్సా లోక్ సభ పరిశీలకులు గా నియమిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ... పార్టీ కోసం ఎల్లవేళలా సేవలు చేయుటకు సిద్ధంగా ఉన్నానని, ఒడిస్సా ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసే అవకాశాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి, రాహుల్ గాంధీ కి, కేసీ వేణుగోపాల్కి, ఏఐసీసీ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రాల్లో అరెస్టులు దేనికి సంకేతం?

- ఓడిపోతామనే భయంలో బీజేపీ
- సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో సభ్యులు రాఘవులు
- ఫోన్ట్యాపింగ్ అప్రజాస్వామికం : ఎస్ వీరయ్య

హైదరాబాద్, మార్చి 31 (జనంసాక్షి) : 2019లో వచ్చిన ఫలితాలు రావేమోననే భయంతోనే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ను అరెస్టు చేశారని, బీజేపీ మతోన్మాద విధానాలను ప్రశ్నిస్తూ విస్తారంగా దేశవ్యాప్తంగా క్యాంపెయిన్ చేయాలని మా పార్టీ నిర్ణయించిందని సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. హైదరాబాద్లోని ఎంబీ భవన్లో శనివారం టి జ్యోతి అధ్యక్షతన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం, ఆదివారం చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాఘవులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను కకావికలం చేస్తున్నదని విమర్శించారు. ప్రతిపక్షాలను ప్రలోభాలకు గురిచేసి లొంగదీసుకోవడం లేదంటే, ఈడీ, సీబీఐ, ఐటీని ఉపయోగించి భయభ్రాంతులకు గురిచేయడం వినకుంటే అరెస్టు చేసి జైలులో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్లలో అత్యధిక భాగం, రూ.6,566 కోట్లు బీజేపీకి వచ్చాయని వివరించారు. అధికారంలో ఎవరుంటారు? ప్రతిపక్షంలో ఎవరుంటారనేది తమకు ముఖ్యం కాదనీ, దేశంలో ప్రజాస్వామ్యం బతకాలనీ, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. ఆర్థికంగా గొప్ప ముందడుగు వేశామని బీజేపీ చెప్తున్నదని అన్నారు. బ్రిటిష్ వారి కాలం కంటే ఇప్పుడు అసమానతలు ఎక్కువయ్యాయంటూ ఓ సంస్థ ప్రకటించిందన్నారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలనీ, ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారని అన్నారు.

ఫోన్ట్యాపింగ్ అప్రజాస్వామికం : ఎస్.వీరయ్య

ఫోన్ట్యాపింగ్ వ్యవహారం అప్రజాస్వామికమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు. వ్యక్తిగత గోప్యతకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. ట్యాపింగ్కు అవసరమైన పరికరాలు కొనుగోలు చేయాలంటే కేంద్రం అనుమతి కావాలని చెప్పారు. ట్యాపింగ్ చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా పోలీసులే చేశారా? లేదా గత ప్రభుత్వమే ట్యాపింగ్ చేయించిందా?అన్నది విచారణలో తేలాలనీ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కేంద్రం స్పందించడం లేదన్నారు. ట్యాపింగ్ వ్యవహారం పూర్తిగా చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా చేశారని చెప్పారు. మేడిగడ్డ కుంగిపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరమ్మత్తులు చేపట్టాలంటూ బీఆర్ఎస్ నేతలంటుంటే, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకూ పగుళ్లు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులంటున్నారని వివరించారు. పార్లమెంటు ఎన్నికలకు ఇంకా సమయముందని చెప్పారు. సీపీఐ పార్లమెంటు ఎన్నికల్లో వైఖరిని ప్రకటించాలని అన్నారు. అవసరమైతే సీపీఐ, సీపీఐ(ఎం) సంప్రదించుకుంటాయని వివరించారు. ఈ పరిణామాలను చూసి ఎవరికి మద్దతివ్వాలో తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపదను దోచుకుంటున్న
మెగా కంపెనీ యాజమాన్యం!

మంథని, మార్చి 31 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామం సరస్వతి పంప్ హౌస్ కెనాల్ గోదావరి నీటిలో ఉన్న చాపలను స్థానిక మత్స్యకారులు పట్టుకోవడానికి వెళ్లగా మెగా కంపెనీ యాజమాన్యం సెక్యూరిటీ సిబ్బందితో వారిని అడ్డుకొని వారిని భయాందోళన గురిచేస్తూ వాళ్ళ ఉపాధి పై దెబ్బ తీస్తు మెగా కంపెనీ వారు వారే చేపలను పట్టి అక్రమంగా హైదరాబాద్ తరలిస్తూ మిగిలిన చేపలను అక్కడే పడవ వేస్తూ మత్స సంపాదన దోచుకుంటున్నారని స్థానిక మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. ఇందులో భాగంగా మెగా కంపెనీ వారు శనివారం చేపలు పడుతుండగా స్థానిక మత్స్యకారులు వెళ్లి అడగగా మెగా కంపెనీ ఇంజనీర్ నిర్లక్ష్యంగా మాట్లాడుతూ మెగా కంపెనీదే గోదావరి, అందులోని చేపలు మా సంస్థవి ఎవరు పట్టవదు ఇవి మా చేపలు ఇందులో మత్స్యకారులకు హక్కు లేదనే విధంగా మాట్లాడారని, మత్స్యకారులకు అన్యాయం చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీరబోని రాజేందర్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు, మత్స్య కార్మికులు సాదుల సదానందం , సాదుల కృష్ణ , సాదుల శ్రీనివాస్, ఉదరి నాగరాజు, కొంతం సదానందం, ఉదరి శివ పాల్గొన్నారు.

సీఓఈ ఫలితాల్లో బెల్లంపల్లికి తిరుగులేని విజయం

- 14 మందికి ప్రతిష్టాత్మక సిఓఈ లలో సీట్లు
- రెండు దశల్లో జరిగిన ప్రవేశ పరీక్షలో పోటీని నెగ్గి సత్తా చాటిన విద్యార్థులు
- అభినందించిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి

బెల్లంపల్లి, మార్చి 31, (జనంసాక్షి) : సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ) లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కోసం రెండు దశల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను సంస్థ శనివారం విడుదల చేసింది. ఈఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం, బెల్లంపల్లి విద్యార్థులు విజయ దుందుభీ మోగించారు. ఏకంగా 14మంది విద్యార్థులు సీట్లు సాధించి తమ సత్తాను చాటారు. సిఓఈ మొదటి దశ ప్రవేశ పరీక్షకు హాజరైన 74మంది విద్యార్థులకు గాను 53మంది రెండవ దశ పరీక్షకు అర్హత సాధించారు. వీరిలో 14మంది విద్యార్థులు ప్రీమియర్ సిఓఈలలో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీమియర్(స్టేట్) సిఓఈ లైన గౌలిదొడ్డి, చిల్కూర్, షేక్ పేట, అల్లనూర్, ఇబ్రహీం పట్నం సిఓఈలలో అడ్మిషన్లకై విడుదలచేసిన ఫలితాల్లో 14మంది సీట్లు సాధించడం చాలా ఆనం దంగా ఉందన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాల్లో ఉన్న మిగిలిన సిఓఈలలో అడ్మీషన్స్ కోసం రాబోవు రెండవ దశ ఫలితాలో మరికొన్ని సీట్లు సాధిస్తామని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు ధీమా వ్యక్తంచేశారు.

సీట్లు సాధించిన విద్యార్థుల వివరాలు

అల్తాటి వినయ్ (బైపిసి) - గౌలిదొడ్డి, మేరుగు అజయ్ కుమార్ (బైపిసి) - గౌలిదొడ్డి, దాగం సాయి సిద్ధార్థ (బైపిసి)- గౌలిదొడ్డి, గుమ్మడి ఉజ్వల్ (బైపిసి)-గౌలిదొడ్డి, గౌలిదొడ్డిర్థ (బైపిసి)- గౌలిదొడ్డి, దుగుట సౌమిత్(బైపిసి)- గౌలిదొడ్డి, దుర్గం నవీన్ (బైపిసి) గౌలిదొడ్డి, గోమాస అభిషేక్ (బైపిసి)- గౌలిదొడ్డి, బొల్లం అభినవ్ తేజ్ (బైపిసి)- గౌలిదొడ్డి, జాడి ప్రపుల్ (బైపిసి)- అల్లనూరు, గొల్లమాడ చక్రధర్ (బైపిసి) అల్లనూరు, చిలుముల రాకేష్ (ఎంపిసి) - అల్లనూరు, దుర్గం కార్తీక్ (ఎంపిసి) - అల్లనూరు, సూర్యవంశి కరణ్ కుమార్ (ఎంపిసి)- చిల్కూర్, బక్కం సాయ్ విగ్నేష్ (ఎంఈసి) - ఇబ్రహింపట్నం, తీవ్రమైన పోటీని నెగ్గి అత్యధిక సంఖ్యలో సీట్లు సాధించిన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులను ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె పోన్ ద్వారా విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

బాధిత కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ

సిర్పూర్(టి), మార్చి 31 (జనం సాక్షి) : సిర్పూర్ టి మండలంల కేంద్రానికి చెందిన దుర్గం భాస్కర్, అన్నయ్య దుర్గం శేఖర్, కొంతకాలం కిందట మతిస్థిమితం లేక నదిలో పడి మరణించాడు, ఆదివారం మంత్రి సీతక్క కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా దుర్గం శేఖర్, చిత్ర పటానికి పూలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కుటుంబ సభ్యుల ను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఆరెకుల సంఘ నాయకులు చనకపురి శంకర్,ప్రధాన కార్యదర్శి బూజాజి, చత్రపతి శివాజీని జయంతిని అధికారికంగా ప్రకటించాలని ఆరోజు సెలవు దినంగా ప్రకటించాలని వినతి పత్రం అందజేశారు, మండలంలో హెవీ వెహికల్స్ అదుపు చేయాలని కోరారు, మండల కేంద్రంలో ఇప్పటివరకు ప్రయాణ ప్రాంగణం లేదని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రావి శ్రీనివాస్, ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.

చరిత్ర సాక్షిగా మార్చి 31 ఓ విప్లవ దినం

హిజ్రీ 8వ సంవత్సరం,మార్చి 31చరిత్రలో ఓ మరుపురాని ఘట్టాన్ని ఆవిష్కరించిన తేది..మానవ మహోపకారి అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన పది వేల మంది అనుచరులతో మక్కాకు బయలుదేరారు.తను పుట్టి పెరిగిన నేల.సంవత్సరాల తరబడి భౌతికంగా,మానసికంగా హింసించిన ప్రజలు నిస్సహాయంగా ప్రవక్త రాకను వీక్షిస్తున్న సందర్భం.మానవులంతా ఒక్కటే,అందరి దేవుడు ఒక్కడే,ఆయన జనన మరణాలకు అతీతుడు.ఆయనను పోల్చదగిన ఏ మనిషి,ఏ ప్రాణి,ఏ వస్తువు ఈ భూమండలంపై లేదు అని బోధించినందుకు ఒంటె ప్రేగుల్ని తెచ్చి ఆయన నమాజ్ చేసుకుంటున్నప్పుడు మెడకు చుట్టి లాగిన పాషండులు నక్కి నక్కి చూస్తున్న సందర్భం.మనుషుల్లో పుట్టుక రీత్యా ఎవరూ గొప్పవాడు,తక్కువ వాడు కాదు అని , నల్ల జాతి వారిని బానిసత్వం నుండి విముక్తి చేయమని ప్రవక్త చెప్పినందుకు అగ్రవర్ణ అరబ్బు దురహంకారంతో రాళ్లతో పైశాచికంగా దాడి చేసిన క్రూరులు ప్రవక్త తమపై తమపై ప్రతీకారం తీర్చుకుంటారేమోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న సమయమది.ఆడపిల్లల్ని చంపడం తప్పు,ధర్మం ప్రకారం పురుషులకు గల అన్ని హక్కులు మహిళలకూ ఉన్నాయని,స్త్రీని గౌరవించండి అని చెప్పినందుకు ప్రవక్తను నానా దుర్భాషలాడి అనుక్షణం పరిహసించిన నీచులు ఇప్పుడు గజగజా వణుకుతున్న క్షణమది.సంవత్సరాల తరబడి ప్రవక్తను,ఆయన సహచరులకు అన్నపానీయాలు అందకుండా చేసి ఎంతోమందిని బలిగొన్న దుర్మార్గులు ఇక తమ పని అయిపోయింది అని భావించి భీతితో చూస్తున్న రోజిది...

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా సరిహద్దుల వద్ద నిలబడి ప్రశాంత వదనంతో నిలబడి తను పుట్టి పెరిగిన ఆ నేల వైపు తదేకంగా చూశారు.తన సహచరులు వైపుకు తిరిగి ఓ నా సహచరులారా అహంభావంతో, విజయగర్వంతో గాక వినయంతో,అణుకువతో మక్కాలో ప్రవేశించండి,పాత గాయాలను మర్చిపొండి అని చెప్పి మక్కాలో ప్రవేశించారు.వస్తూనే బిగ్గరగా ఓ మక్కా వాసులారా మీపై ఎటువంటి ప్రతీకారం లేదు.నిర్భయంగా,నిశ్చయంగా ఉండండి.అల్లాహ్ అనంత కరుణామయుడు .మాపై జరిగిన ఏ హింసకూ ప్రతీకారం లేదు అని పలకగానే యావత్తు మక్కా ప్రజలు నిశ్చేష్టులైనారు.ప్రతీకార న్యాయం అరబ్బులకు చాలా సహజం కదా! అయినా ప్రవక్త మనల్ని క్షమించడమేమిటి?అని విస్తుపోయారు.వారి కన్నులు అశ్రు పూరితాలయ్యాయి.. పశ్చాత్తాపంతో తల్లడిల్లిపోయారు..ప్రవక్త కాబా చెంత చేరి కాబాను తన స్వహస్తాలతో పరిశుద్ధం చేస్తుండగా పవిత్ర ఖుర్ఆన్ వాక్యం అవతరించింది."సత్యం వచ్చేసింది.అసత్యం నిష్క్రమించింది.అసత్యమైతే ఎప్పటికైనా నిష్క్రమించవల్సిందే'

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులు వైపుకు తిరిగారు హజ్రత్ బిలాల్ ను తన వైపుకు రమ్మన్నారు.జీవితంలో నల్లజాతి బానిసగా అరబ్బు అగ్రవర్ణ దురహంకారుల చేతుల్లో హింసింపబడి ప్రవక్త బోధించిన సామాజిక సమానత్వానికి ఆకర్షితుడై ప్రవక్త చేతుల మీదుగా ఇస్లాం స్వీకరించి ప్రవక్తకు సైదోడుగా నిల్చిన బిలాల్ ఆర్ద్రమైన కన్నులతో ప్రవక్త వంక చూస్తున్నారు.బిలాల్ పవిత్రమైన ఈ కాబాపై ఎక్కి తొలి అజాన్ ఇవ్వు అని కోరగానే బిలాల్ కళ్లు ఉద్వేగంతో అశ్రుపూరితాలయ్యాయి.ఏ మక్కాలో అయితే తనను జాతి పేరుతో హింసించారో,బానిసగా చూశారో అలాంటి మక్కాలో,అందునా పవిత్రమైన కాబా గృహం పైకెక్కి తొలి అజాన్ ఇవ్వమనటంతో బిలాల్ ఆనందాశ్రువులతో తాడు సహాయంతో కాబా పైకెక్కి "అల్లాహో అక్బర్,అల్లాహో అక్బర్ (అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు)అని అజాన్ ఇస్తుంటే మక్కా మొత్తం విస్తుపోయింది..ఒక నల్లజాతి బానిసకు ఇంతటి సౌభాగ్యమా!ఇంత పెద్ద స్థానమా? ఇంతమంది అరబ్బులం ఉండగా ప్రవక్త ఆయనకు అవకాశం కల్పించడమేంటి ? గుసగుసలు మొదలయ్యాయి.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గంభీరంగా అరబ్బులు వైపుకు తేరీపార జూసి పుట్టుక రీత్యా ఎవరూ అధికులూ కాదు,అల్పులూ కాదు.మానవులంతా సమానులే.వంశాల,గోత్రాల ఘనతల్ని రద్దు చేస్తున్నాను, దైవానికి భయపడండి అంటూ చెప్పగానే ఆ కొద్దిసేపు కలిగిన ఆధిపత్య భావన ఎంత పాపమో తల్చుకుని అరబ్బులు కన్నీరుమున్నీరయ్యారు...చరిత్ర సాక్షిగా ప్రవక్త ప్రేమకు,కరుణకు తలవంచి మొత్తం మక్కా వినయంతో ఇస్లాం స్వీకరించింది....హజ్రత్ బిలాల్ రజిఅల్లా గొంతు అజాన్ రూపంలో ఆనాటి నుండి ప్రతిధ్వనించింది. హయ్యాలస్సలాహ్, హయ్యాలస్సలాహ్ (మీరు సన్మార్గం వైపుకు రండి, మీరు సన్మార్గం వైపుకు రండి) హయ్యాలల్ఫలాహ్, హయ్యాలల్ఫలాహ్ (మీరు సాఫల్యం వైపుకు రండి.మీరు సాఫల్యం వైపుకు రండి.హజ్రత్ బిలాల్ రజి గొంతు నుండి మొదలైన ఈ అజాన్ అప్పటి నుండి ఇప్పటివరకూ కోటానుకోట్ల గొంతుల నుండి విస్తరించి సూర్యుని వెలుతురు ప్రసరించే ప్రతి చోట,ప్రతిక్షణం భూమండలం మొత్తం వింటూనే ఉంది.

- కరీముల్లా,
సామాజిక కవి

జెఎన్యు గొంతు ఎత్తుతున్నది!

భారతదేశం కోసం జవహర్ లాల్ నెహ్రు(జెఎన్యు) యూనివర్సిటీ గొంతు ఎత్తు తూనే ఉంటది! దేశం లో పిడిత, తాడిత ప్రజల కోసం జె ఎన్యూ గొంతు వినిపిస్తూనే ఉంటుంది. న్యాయం కోసం, హక్కుల కోసం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కుల పరిరక్షణ కోసం, సర్కార్ దాష్టికానికి వ్యతిరేకంగా జెఎన్ యు మాట్లాడుతుంది. ఉద్యమిస్తుంది! రోడ్ల మీదికి విద్యార్థులు, ప్రొఫెసర్లు వస్తారు. ప్రజలు ఇచ్చిన టాక్స్ లతో యూనివర్సిటీ నడుస్తోంది. మేము చదువుకుంటున్నాం. అలాంటిది మేము ప్రజల కోసం నిలబడలేమా అంటాడు యూనివర్సిటీ లో ఇటీవల జరిగిన స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షుడు గా ఎంపిక అయిన ధనుంజయ్! ధనుంజయ్ ప్యానల్లో నాలుగు పదవులకు, నలుగురు గెలిచారు. కేంద్రం, అటు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎన్ని ప్రయత్నాలు, ఒత్తిళ్ళు చేసినా ఏబీవీపీ ఓటమి పాలు అయ్యింది.

నాలుగు ఏండ్ల తర్వాత జరిగిన జెఎన్ యు స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో వామపక్ష భావజాలం వైపే మొగ్గు విజయం కు సోపానం అయ్యింది. బీహార్ కు చెందిన, దళిత కుటుంబం నుంచి వచ్చిన ధనుంజయ్ పై వామ పక్ష భావజాల ప్రభావం, ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్న, అదే బీహార్ కు చెందిన కనహ్య కుమార్ ప్రభావం ఉన్నట్లు కనిపిస్తున్నది.విజయం సాధించిన ప్యానల్ లో ఒక ముస్లిం కూడా ఉన్నాడు.జెఎన్యు పై నక్సలైట్లు, టెర్రరిస్టులు, దేశ ద్రోహం ఆరోపణలు చేసే, ఈ దేశ ప్రజలను కులం, మతం పేరిట విడ దీసి రాజకీయాలు చేసే వారు, ఓట్ల, సీట్ల, అధికారం కోసం నానా యాగి చేసే వారు ఉన్నారు. అలాంటి రాజకీయాలను, ప్రభుత్వం ను నిల దీయడం లో జెఎన్ యు ఎప్పుడు ముందున్నది.

రైతులు, నిరుద్యోగుల కోసం!

రైతుల, నిరుద్యోగుల, మహిళా పెహ్ల్వాన్ ల పోరాటానికి, ఉద్యోగుల పోరుకు, దేశంలో ఉపాధి,హయ్యర్ ఎడ్యుకేషన్, కోసం, దేశ ప్రజల ఐక్యత కోసం ఎప్పుడు కూడ గొంతు ఎత్తుతూనే ఉన్నది. ముస్లింల మీద, ఆదివాసీలు, దళితుల మీద దాడుల పైనను జెఎన్యు పోరాటం చేస్తూనే ఉన్నది.సమాజం కోసం, కూడు, బట్ట కోసం,కూలి, రైతు, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం తాము గొంతు ఎత్తడం, యువతను ఒక్కటి చేయడం కొనసాగుతుందని ధనుంజయ్ అంటాడు!సమాజం పట్ల విషం నింపే, మనుషులను పరస్పరం హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటు శత్రుత్వం పెంచే పని 2014 నుంచి బీజేపీ చేస్తున్నదని ఆయన అంటాడు. నడిచే ట్రైన్ లో జైశ్రీరామ్ అనాలని ముగ్గురిని కాల్చి చంపుతారు, విద్వేషం మొత్తం సమాజం లోనికి వ్యాపింప చేస్తారు!ఇదే బీజేపీ 'పిచ్' దీని మీద యువత ఆడవద్దు అంటాడు ధనుంజయ్! ఏబీవీపీ జెఎన్యూ ఎన్నికల్లో ఉద్యోగం ఆశ చూపింది. బెదిరింపులు, అదిరింపులు అన్నీ జరిగాయి. కాని ఏది పని చేయలేదు. వామ పక్ష భావ జాలమే, ఎర్ర జెండానే విజయం సాధించింది అంటాడు ఆయన!

జెఎన్యు ప్రభావం దేశం పై ఉంటుందా?

అవును జెఎన్ యు లో విజయం దేశంలోని బీజేపీ నియంతృత్వ, మతోన్మాద పాలనకు రెఫరండం లాంటిది అంటున్నారు. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల మీద ఈ ప్రభావం ఉండే అవకాశం లేక పోలేదు. వామ పక్షాలు, కాంగ్రెస్ తో కూడిన 'ఇండియా' కూటమి లో ఉన్నాయి. ఆ ప్రభావం ఉంటుంది. దేశంలో ఇప్పటికే అతి పెద్ద ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా 8250 కోట్ల పార్టీ చందా పొందిన బీజేపీ, ఈ చందా ఇచ్చిన వారి గురించి, ఎంత దాచినా ఒక్కొక్క విషయం బయటకు వస్తుంటే, చూసి దేశం విస్తు పోతున్నది. అవినీతి, నల్లధనం, గురించి పదే పదే మాట్లాడే పీఎం నరేంద్ర మోడీ చెప్పేది అంతా అబద్ధం, అంట గాగేది అంతా, అవినీతి పరుల తోనే అనేది వెల్లడి అవుతున్నది. విపక్ష పార్టీ లకు ముఖ్యంగా కాంగ్రెస్ కు ఎన్నికల్లో ఒక్క పైసా దొరక కుండా, అకౌంట్స్ ఫ్రీజ్ చేసిన విధానం జనం లో చర్చనీయంశం అయిపోయింది. ఇదంతా వెరసి బీజేపీ కి పెద్ద దెబ్బ పడే పరిస్థితి స్పష్టంగా జెఎన్యూ ఎన్నికల్లో ముందస్తుగా స్పష్టంగా కనిపిస్తున్నది!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

నేర - ధన రాజకీయాలను నిలువరించాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి.

ఎన్నికలు – ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం ప్రస్తుత లోక్ సభ లోని పార్లమెంట్ సభ్యులు ఎన్నికల సమయాలలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 514 మంది సిట్టింగ్ పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులలో ఏకంగా 225 మంది పార్లమెంట్ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఈ విధంగా ప్రస్తుత పార్లమెంటు (లోక్ సభ) లో 44 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయిననూ వారు ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఈ రకంగా 'పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులలో ఏకంగా 44 శాతం మంది నేర చరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా ఆంతిమంగా ప్రజాస్వామ్య పరాభావాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

ప్రస్తుత లోక్ సభ సభ్యులలో హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, కిడ్నాప్ మరియు మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తదితర తీవ్రమైన క్రిమినల్ కేసులు ఏకంగా 29 శాతం మంది పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులపై నమోదు కావడాన్ని ప్రజాస్వామ్య పరాభావానికి పరాకాష్టగా పేర్కొనవచ్చు. అలాగే తీవ్రమైన నేరాభియోగాలు కలిగి ఉన్న పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులలో మొత్తం 9 మందిపై హత్యా కేసులు నమోదు కాగా వారిలో ఐదుగురు బి.జె.పి పార్టీకి చెందిన పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులు ఉండడం గమనార్హం. 28 మంది పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులపై తీవ్రమైన హత్యాయత్నం కేసులు నమోదు కాగా వారిలో 21 మంది పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులు బి.జె.పి.కి చెందినవారే కావడం గమనార్హం. నేరచరిత ఎక్కువగా ఉన్న పార్లమెంట్ సభ్యులలో ఎక్కువ మంది భారతీయ జనతా పార్టీకి చెందిన వారు అగ్రభాగాన ఉండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. అనునిత్యం ప్రజాస్వామ్య ప్రవచనాలు వల్లించే భారతీయ జనతా పార్టీ చెందిన ప్రజాప్రతినిధులు తీవ్రమైన నేరాల్లో నిందితులుగా ఉండడం అప్రజాస్వామిక రాజకీయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులలో 16 మంది పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులు ఇరుక్కుని ఉండగా ముగ్గురు పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులపై రేప్ కేసులు ఉండడం గమనార్హం. మహిళలపై నేరాలకు పాల్పడి అత్యాచార నిందితులుగా పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులు సైతం ఉండడం చాలా సిగ్గుచేటైన విషయం. ఆయా రాష్ట్రాల్లో సగానికిపైగా పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులపై కేసులున్నాయి. ఉత్తర్ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులపై ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికలో పేర్కొనడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. మొత్తంగా ఈ నివేదిక అనేక నేరమయ నీచ రాజకీయాలను బహిర్గతపరిచింది. నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడు విచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానం కల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి.

ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక ప్రకారం పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులలో 5 శాతం మంది కోటీశ్వరులు ఉండగా వారి ఒక్కొక్కరి సంపద వంద కోట్లకు మించి ఉంది అనేది కాదనలేని వాస్తవం కాగా ఈ కోటీశ్వరులలో ఎక్కువ మంది భారతీయ జనతా పార్టీ (బి.జె.పి) మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు ఉండడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఇక 73 శాతం మంది పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులు గ్రాడ్యుయేషన్ వరకు పూర్తి చేసినట్లు ఎ.డి.ఆర్ తన నివేదికలో ప్రస్తావించింది. ఈ రకంగా లోక్ సభలో అత్యధిక శాతం గ్రాడ్యుయేట్స్ ఉండడం శుభపరిణామం. అలాగే మొత్తం పార్లమెంట్ (లోక్ సభ) సభ్యులలో మహిళలు కేవలం 15 శాతం మాత్రమే ఉండడం తద్వారా ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు సీట్లు కేటాయించడంలో డొల్లతనాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది అని చెప్పవచ్చు. అందువల్ల ఇకనైననూ ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు వారి కోటా మేరకు ఎన్నికల్లో సీట్లు కేటాయించాల్సి అవసరం తప్పకుండా ఉంది.

నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కి వేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్ముని దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారతదేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలు అన్ని కూడా నేర మరియు ధన రాజకీయాలలో పాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈరోజుల్లో కనీసం గ్రామ పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలిచాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం' తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

జేజేసీపీ బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
9493319690

నిజంగా ఏప్రిల్ ఫూల్

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీలోకి వలసలు వస్తున్నాయి.హర్యానాలోని ఆయారాం గాయరాం అన్నట్లు జరుగుతుంది.ఒక పార్టీ నుండి ఎన్నికై ఇంకో పార్టీలోకి మరి ఎం.పి అభ్యర్థిగా పోటీచేస్తున్న దానం నాగేందర్,వరంగల్ లో పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన కడియం కావ్య కాంగ్రెస్ లోకి రావడం తమ కూతుళ్ళ భవిష్యత్తు కోసం విలువలను ఫణంగా పెట్టిన కె.కె,కడియం మనల్ని ఫూల్స్ చేసినట్టే,సీరియల్ ను తలదన్నే విధంగా ఒకరిపై ఒకరు కౌంటర్ వేసుకుంటున్నారు దాంట్లో బిజెపి కూడా వచ్చి మా పార్టీని టచ్ చేసి చూడండి మీ ప్రభుత్వం ఉండదు అనే అల్టిమేట్ జారీ చేయడం జరిగింది అసలు పార్లమెంటరీ ప్రభుత్వాలు మెజార్టీ మార్క్ ఆధారపడి ఉంటాయి అసలు పార్టీ నిరోధక చట్టం లోని లొసుగులను ఆధారం చేసుకొని అధికారపక్ష స్పీకర్లు పక్షపాత ధోరణి తో వ్యవహరించి పదవులను కాపాడుతున్నాయి 2014లో ఆంధ్రప్రదేశ్లోనూ తెలంగాణలోని ఫిరాయింపులకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు మ పిరాయింపుల నిరోధక చట్టం అర్థ రహితంగా మారింది అందుకే న్యాయస్థానాలు జోక్యం చేసుకొని పిరాయింపుల నిరోధక చట్టానికి పలని పెట్టే విధంగా న్యాయ సమీక్ష జరపాలి లేకుంటే ఎన్నుకున్న ప్రజలను నాయకులు పూలు చేస్తున్నారు ఇంకా ఈ చట్టాన్ని బాగా పదులు పెడుతూ ఒక పార్టీ నుంచి ఎన్నికైన తర్వాత ఇంకో పార్టీలోకి పిరాయిస్తే భవిష్యత్తులో ఎటువంటి పదవులకు పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించే విధంగా చట్టం చేయాలి కొన్నిసార్లు అనిపిస్తుంది స్పీకర్లను కూడా ఎమ్మెల్యేల మాదిరిగా ఎన్నుకునే వ్యవస్థ వస్తే బాగుంటుంది ఏ రాజకీయ పార్టీ కూడా నీతివంతంగా లేదు కాంగ్రెస్ బిజెపి రెండు కూడా గవర్నర్ల వ్యవస్థను తమకు అనుకూలంగా వాడుకున్నవే ఇక సిబిఐ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్లు తమ పార్టీలో ఉంటే నీతివంతులు మిగతా పార్టీలో పోతే అవినీతిపరులుగా ముద్ర వేస్తున్నాయి అంబేద్కర్ చెప్పినట్టు ఎంత చెడ్డ రాజ్యాంగమైన పాలితులు మంచిగా ఉంటే ఉత్తమ వస్తాయి ఎంత ఉత్తమ రాజ్యాంగం ఉన్న పాలితులు చెడ్డవారైతే ఫలితాలు భిన్నంగా వస్తాయి అందుకే సుప్రీంకోర్టు క్రియశీలక న్యాయ పరిధిలో భాగంగా ఫిరాయింపుల నిరోధక చట్టంపై సమీక్ష జరిపి ప్రజలను ఫూల్ చేస్తున్న పాలకులను నిజంగానే ఫూల్ చెయ్యాలి. శాసన వ్యవస్థ చేసిన చట్టాలు కార్యనిర్వాహ వర్గం చేసిన విధానాలు సరిగా లేనప్పుడు న్యాయ సమీక్ష అధికారాన్ని న్యాయస్థానాలు వినియోగించి ఇటువంటి అప్రజా స్వామీ కపిరాయింపులను నిరోధించాలి

- ఉమాశేషారావు వైద్య
లెక్చరర్ ఇన్ పాలిటిక్స్
9440408080

మరాల దాడులతో వణుకుతున్న హైతీ

పెరిగిన ఇంధన ధరలకు ప్రతిస్పందనగా 7 జూలై 2018న హైతీ అంతటా నగరాల్లో మొదలైన ప్రజా నిరసనలు 2019 నుండి 2021 వరకు కొనసాగి అప్పటి హైతీ ప్రెసిడెంట్ జోవెనెల్ మోయిస్ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్లగా మారాయి. ఫిబ్రవరి 2021న ఈ ప్రజా తిరుగుబాటు వెనుక ప్రతిపక్షాల హస్తం ఉందని 23 మందిని అరెస్టు చేయడంతో నిరసనకారులు పోలీసుల మధ్య ఘర్షణలు జరిగాయి. 7 జూలై 2021న 28 మంది విదేశీ కిరాయి సైనికుల బృందంచే జోవెనెల్ మోయిస్ హత్య చేయబడ్డారు. అనుమానిత హంతకులు ముగ్గురు మరణించారు. 20 మందిని అరెస్టు చేశారు. ఇతర ముష్కరుల కోసం అలాగే దాడికి సూత్రధారుల కోసం అన్వేషణ కొనసాగుతోంది. 20 జూలై 2021న ఏరియల్ హెన్రీ తాత్కాలిక ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సెప్టెంబరు 2022లో పెరుగుతున్న ఇంధన ధరలకు ప్రతిస్పందనగా మరిన్ని నిరసనలు చెలరేగాయి. హైతీ యొక్క అతిపెద్ద ఇంధన డిపో చుట్టూ ముఠాల సమాఖ్య దిగ్బంధనాన్ని సృష్టించింది. దీనికితోడు కలరా వ్యాప్తి విస్తృతమైన ఆకలితో కలిపి సంక్షోభం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి దేశంలోని ముఠా నాయకులలో ఒకరైన జిమ్మీ చెరిజియర్పై ఆంక్షలు విధించేలా చేసింది. 2022లో కెనడా ముగ్గురు సంపన్న వ్యాపారవేత్తలపై ఆంక్షలు జారీ చేసింది. అక్టోబర్ 2023లో భద్రతా మండలికి నివేదిక మార్టెల్లీ, దీబ్ మరియు లాటోర్ట్యూ ముఠాలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించింది. మార్చి 2024లో ముఠా హింసను అరికట్టడంలో కెన్యా పోలీసుల సహాయాన్ని పొందేందుకు ఉద్దేశించిన పర్యటన తర్వాత తాత్కాలిక ప్రధాన మంత్రి హెన్రీ హైతీకి తిరిగి రాకుండా నిరోధించబడ్డారు. భారీ సాయుధ ప్రత్యర్థులు పోలీసు స్టేషన్లు అంతర్జాతీయ విమానాశ్రయాలపై దాడులు చేయడంతో సహా తాజా దాడులను మొదలుపెట్టారు. ఈ పరిస్థితుల్లో ప్రధాని ఏరియల్ హెన్రీ మార్చి 11న తన రాజీనామాను ప్రకటించారు.

ప్రస్తుత హైతీలో పరిస్థితులు: 25 సెప్టెంబర్ 2023 నుండి 29 ఫిబ్రవరి 2024 వరకు హైతీలో నెలకొన్న పరిస్థితులను ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ మిషన్ నివేదికను వెల్లడించింది. అవినీతి, శిక్షార్హత, పేలవమైన పాలన, పెరుగుతున్న ముఠా హింస స్థాయిలతో కలిపి కరేబియన్ దేశంలో చట్ట పాలనను నాశనం చేశాయి. ప్రభుత్వ సంస్థలను పతనానికి చేరువ చేసింది. 2023లో ముఠా హింసాకాండలో మరణించిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది, 4,451 మంది మరణించారు. 1,668 మంది గాయపడ్డారు. యుయన్ ప్రకారం జనవరి నుండి మార్చి 2024 మధ్య నేర సమూహాలు హింసలో పాల్గొనని దాదాపు 1,500 మందిని చంపాయి. 800 మంది గాయపడ్డారు. సురక్షిత ప్రాంతాల మీద తీవ్రదాడుల కారణంగా సుమారు 50,000 మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. ప్రజలను క్రూరంగా, శిక్షించడానికి నియంత్రించడానికి ముఠాలు మహిళలపై లైంగిక హింసను కొనసాగిస్తున్నాయి. మహిళలు కళ్లముందే తమ భర్తలను చంపి అత్యాచారాలకు గురయ్యారు. ముఠాలు పిల్లలను వారి పనులలో రిక్రూట్ చేయడం, దుర్వినియోగం చేయడం కొనసాగిస్తున్నాయి. ప్రతీకార భయంతో ముఠాలను విడిచిపెట్టలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో యువగ్యాంగ్ సభ్యులు తప్పించుకోవడానికి ప్రయత్నించినందుకు చంపబడ్డారు. వస్తువులు,సేవల రాకపోకలపై ముఠాలు విధించే ఆంక్షల వల్ల ప్రజల రోజువారీ జీవితం కూడా అస్తవ్యస్తమైంది. ముఠా హింస తీవ్రతరం కావడంతో జాతీయ పోలీసులు దానిని ఎదుర్కోలేక పోవడంతో "ఆత్మ రక్షణ బ్రిగేడ్లు" అని పిలవబడేవి పుట్టుకొస్తూనే ఉన్నాయి. ముఠాలు న్యాయాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. ఆయుధాల రవాణాపై నిషేధం ఉన్నప్పటికీ పోరస్ సరిహద్దుల గుండా వచ్చే ముఠాల కోసం ఆయుధాలు, మందుగుండు సామాగ్రి సరఫరా అవుతునే ఉ

సూపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్‌ను గెలిపించండి

నియోజకవర్గం కర్మన్ ఘాట్ కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్‌లో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాహాజరైన,పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి పట్నం మహేందర్ రెడ్డి మాజీ ఎంఎల్‌ఏ మైనంపల్లి హనుమంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ..గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించామో...అదే విధంగా ప్రస్తుత పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత-మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బీజేపీ బిఆర్ఎస్ లకు సరైన బుద్ధి చెప్పాలి అని కోరారు. అదేవిధంగా మహిళాల అభివృద్ధి అభ్యున్నతి ద్రుష్టి లో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలకు చేసే మేలును గుర్తుపెట్టుకొని నేడు మహిళాలు కాంగ్రెస్ అభ్యర్థిగా మన ముందుకు వచ్చిన సునీతరెడ్డిని ఆధరించి అభిమానించి గెలిపించవల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ చ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు కృషి చేస్తున్న మని తుమ్మల పేరుకొన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్నవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి, చైర్మన్ మలిరెడ్డిరాంరెడ్డి, బండి రమేష్, మిద్దల జితేందర్, ఈశ్వరమ్మా యాదవ్, కృష్ణప్రసాద్ పార్లమెంటు మరియు నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, పలు డివిజన్‌ల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల

ఎల్బీ నగర్ మార్చి 31(జనం సాక్షి)

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్

బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, మార్చి 31 (జనంసాక్షి)

పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ భరత్ నగర్ గల్ఫ్ ఎంక్లేవ్ హరిప్రియ ఫార్చ్యూన్ ఎవెన్యూ ప్రియదర్శిని గృహతార కాలనీలలో పర్యటిస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధికం మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూపిస్తూ పరిష్కరించాలని తెలుపగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి సమగ్ర అభివృద్ధి కృషి చేస్తానన్నారు. ఇందులో ముఖ్యంగా గోల్ఫ్ ఎంక్లేవ్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సిసి రోడ్లు వీధి దీపాలు హరి ప్రియ ఎంక్లేవ్‌లో డ్రైనేజ్ అవుట్లెట్ సమస్య పరిష్కరించాలని సీసీ రోడ్ల పార్కును అభివృద్ధి చేయించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు తెలుపగా వెంటనే డ్రైనేజ్ సిస్టంని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి కాలనీలో మంచినీటి సౌకర్యం సిసి రోడ్లు డ్రైనేజీలు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి గడపకు ప్రతి ఇంటికి చేరాయని రానున్న రోజుల్లో పార్లమెంట్లో తెలంగాణ కోసం గొంతును వినిపించాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ కు కానుకగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్ బిఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, దోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శోభన్, హనుమంతు చారి, స్వామి మాస్ ,సతీష్, సందీప్, నాందేవ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

మల్కాజిగిరి, మార్చి 31 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారెంటీలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కోరారు. ఆదివారం సఫిల్ గూడా పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, లాఫింగ్ క్లబ్ సభ్యులను, మౌలాలి డివిజన్ పరిధిలోని సాయి నాథ పురం ఆఫీసర్స్ కాలనీలో మార్నింగ్ వాకర్స్‌తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరడం జరిగింది. అనంతరం శ్రీజా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయి నాథ్ పురం బస్ స్టాప్ దగ్గర ఉచిత మజ్జిగ క్యాంపును ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సూర్యమూర్తి, భారతి, జానకి, శ్రీకర్, రమా, శాస్త్రీ, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతిష్ కుమార్, వినోద్ యావ్, ఫారుక్, సలీమ్, చుంకు శ్రీనివాస్, వంశీ మోహన్, లోహిత్ రెడ్డి, శ్రీనివాస్, సందీప్ గౌడ్, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ హార్ట్ హాస్పిటల్‌ని ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి

శేరిలింగంపల్లి, మార్చి 31 (జనం సాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధి మాతృశ్రీ నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన పల్స్ హార్ట్ హాస్పిటల్‌ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మేరకు శేరిలింగంపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పల్స్ హాట్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి ఆయన తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గుండె మరియు మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ గా వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు నగరంలో విస్తరించిన పల్స్ హాట్ హాస్పిటల్స్ యాజమాన్యం అత్యాధునికమైన వైద్య సౌకర్యాలతో గుండె జబ్బుల చికిత్సలను అందించడంలో ఎంతో ప్రసిద్ధిగాంచడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన ఈ హాస్పిటల్స్ నందు 100 పడకల సదుపాయంతో అత్యాధునిక కార్డియాక్ క్యాథ్‌లాబ్, అధునాతన ఆపరేషన్ థియేటర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో ఉన్నతమైన క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, జాయింట్ రీప్లేస్‌మెంట్, పల్మోనాలజీ, యూరాలజీ, గైనకాలజీ, డెర్మటాలజీ, స్పైన్ సర్జరీ, గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాలతోపాటు క్వాటర్నరీ కార్డియాక్ కేర్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని శేరిలింగంపల్లి వాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. పల్స్ హార్ట్ సెంటర్‌ను నగరంలో ముందుగా 2007వ సంవత్సరంలో సమాజంలో విద్య, వైద్య సేవలు అందించడమే పరమావధిగా ఎంఎస్ఎస్ ముఖర్జీ ప్రారంభించడం జరిగిందన్నారు. తదనంతర క్రమంలో పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా విస్తరణ కోసం డాక్టర్ సంజూష కుంచా, డాక్టర్ మొవ్వా శ్రీనివాస్ మరియు డాక్టర్ క్రాంతికుమార్ డాక్టర్ ముఖర్జీతో కలిసి ముందుకు నడవడం జరిగిందన్నారు. రోగులపట్ల సానుభూతితో కూడిన వైద్య విధానానికి పేరుగాంచిన పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆత్మీయతతో గుండె వైద్యం' ఆత్మీయతతో కూడిన నాణ్యమైన వైద్యం అనే నినాదంతో పనిచేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ ముఖర్జీ మాట్లాడుతూ... పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఇటీవల భారతదేశంలో టిఆర్ఐసి మరియు మైవల్ వాల్వ్‌లను ఉపయోగించి రెండు కుడి వైపు గుండె కవాటాలకు శస్త్రచికిత్స అవసరం లేకుండా మొదటి సారిగా విజయవంతంగా చికిత్స చేసినందుకు వారి ప్రత్యేకంగా అభినందించడం జరుగుతుందన్నారు. ఈ ఆసుపత్రి సంక్లిష్టమైన యాంజియోప్లాస్టీ, కార్డియాక్ సర్జరీలలో ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందని తెలియజెప్పడానికి సంతసిస్తున్నానని డాక్టర్ ముఖర్జీ పేర్కొన్నారు. కాగా ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు వైద్య నిపుణులు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ కోరడం విశేషం. పల్స్ హార్ట్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్న పల్స్ హార్ట్ సెంటర్‌ను ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మల్టీజోన్ -1, ఐజి పోలీస్ ఎవి. రంగనాథ్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సిహెచ్ విట్టల్, భారతీయ చలనచిత్ర దర్శకుడు బి. సుకుమార్ విశిష్ట అతిథులుగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నియోజకవర్గ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చి 31 (జనం సాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తద్వారా...చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం గడ్డపై తప్పకుండా కాంగ్రెస్ జెండాను ఎగరేసి తీరుతామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు కొండలరావు నేతృత్వంలో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భాజపా, బిఆర్ఎస్ పార్టీల నుండి భారీ సంఖ్యలో యువకులు, నాయకులు కొండలరావు ఆధ్వర్యంలో వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలను కప్పి జగదీశ్వర్ గౌడ్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా, తెలంగాణ రాష్ట్రాన్ని గులాబి దళం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలుగా పీల్చిపి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రూపంలో ఉన్న ఓ గజదొంగ రెండు దఫాలుగా పాలించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో నిట్టనిలువునా ముంచడం జరిగిందని, తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటమాడిన కసాయి అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్నే ప్రశ్నార్థకం చేసిన రాజకీయ పార్టీగా గులాబీ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత చీకటి పాలన ఏదైనా ఉందంటే అది కెసిఆర్ హయామేనని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శేరిలింగంపల్లికి ప్రత్యేక నిధులను కేటాయింపజేయడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి, శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని వాలిదాసు ధీమాను వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త సైనికులై ఉద్యమించాల్సిన అవసరం ఉందని, ఇదే తరుణంలో చేవెళ్ల పార్లమెంటు గెలుపును ఇటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బహుమతిగా అందించాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కాంగ్రెస్లో చేరిన వారిలో బొక్క రామ్మోహన్ రావు, మోహన్ రావు, మృత్యుంజయరావు, ఎరమేడల శ్రీనివాస్, వెంకటరమణ, ఎంవిఎస్ సాయిబాబు, వేణు, కావూరి శ్రీనివాస్, రామారావు, రాధాకృష్ణ, రామరాజు, వెంకటేశ్వరరావు, భుజంగరావు, సిహెచ్ శ్రీనివాసరావు, పురుషోత్తం, రాంబాబు తదితరులుఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

3 లక్షల మెజార్టీతో కచ్చితంగా గెలవబోతున్నాం

చేవెళ్ల మాజీ ఎంపీ, పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

రాజేంద్రనగర్, మార్చి 31 (జనం సాక్షి)

చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లో కచ్చితంగా గెలవడం ఖాయమని చేవెళ్ల మాజీ ఎంపీ, పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉప్పర్పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్ అధ్యక్షతన రాజేంద్రనగర్ కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల భాజపా పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి మోడీ నీతివంతమైన పాలనతో ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తున్నాయని, గడిచిన పదేళ్ల మోడీ పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన అంటూ, ప్రత్యర్థుల మొహం మార్చుకొని అటు ఇటు తిరుగుతున్నారని, మన పార్లమెంటు సెగ్మెంట్లో ఏ ప్రాంతం వెళ్లిన ప్రజలు, అభిమానులు అడుగడుగునా ఆదరణ చూపిస్తున్నార న్నారు. చేవెళ్ల పార్లమెంటు భాజపా కచ్చితంగా గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేస్తూ, పార్టీ శ్రేణుల మొహం లోనే చిరునవ్వు కళతో గెలుస్తున్నామని మొదటగా లక్ష మెజార్టీతో గెలుస్తామని అంచనా వేసినప్పటికీ, సర్వే ప్రకారం మూడు లక్షల ఓట్లతో కచ్చితంగా గెలుస్తున్నామని పోటీ ఎవరితో లేదని మన మధ్యనే ఉందని ఏ ఏ డివిజన్లలో, బూత్ లలో ఎవరెవరి ఆధ్వర్యంలో ఎంత ఎక్కువగా వచ్చాయని మాత్రమే పోటీ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్కా నరసిం హారెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు మహేందర్, వై. శ్రీధర్, బుక్క వేణుగోపాల్, కాడెం సుధాకర్, మహాలింగం గౌడ్, నందకిషోర్, కొమురయ్య, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, చంద్రయ్య, డి. లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్, బొక్క బాల్రెడ్డి, సోల్కర్ రెడ్డి, జోగి రవి, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌లు కార్మికుల ఆరోగ్యానికి మేలు

కార్మిక మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు మస్తాన్

జవహర్ నగర్ మార్చి 31, (జనం సాక్షి):

కార్మిక మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమ బోర్డువారి సహకారంతో ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజి నగర్, ముత్తు స్వామి కాలనీలో యస్. జయలక్ష్మి కార్మిక భవన్‌లో భవన నిర్మాణ కార్మికులకు హెల్ క్యాంప్ నిర్వర్తించారు. క్యాంప్‌లో సుమారు వంద మందికి చెకప్ చేసి మందులు పంపిణి చేశారన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ కార్మిక సమాఖ్య బోర్డు వారు హెల్త్ క్యాంప్‌లు నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి క్యాంప్ లు కార్మికుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాదగిరి, ఐఎఫ్టీయు నాయకులు. మల్లేష్, హెల్ ఆర్గనేజర్ సమీర్ ఎస్ కె మీరా తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పులే..అబివృద్ధి శూన్యం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి

తాండూరు మార్చి 31(జనం సాక్షి)

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అప్పులే కానీ అబివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణం చెన్ గెష్ పూర్ రోడ్డు మార్గంలోని క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 38వేల కోట్ల కాంట్రాక్టు బిల్లులు పెండింగ్‌లో ఉంచిందన్నారు. 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంచి వ్యక్తిగా గుర్తింపు ఉన్న రంజిత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే కాకుండా చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టారని అన్నారు. చేవేళ్లతో పాటు సీఎం ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరిలో వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డిలను నిలబెట్టారని ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత ప్రభుత్వ పథకాలలో అందరికి భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా అన్ని ప్రాంతాల్లో ఆదరించిన ప్రజల కోసం పనిచేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్న ఎంపీ కొండా చేసిందేమి లేదన్నారు. అపోలో ఆసుపత్రిలో ఏ పార్టీ మనిషి అని తెలుసుకుని సేవలందిస్తారని విమర్శించారు. మోడీ పేరు తీసుకోకుండా పనిచేస్తానని, రాహుల్ గాంధీ పేరు లేకుండా పనిచేసేందుకు సిద్ధమా అని కొండా విసిరిన సవాల్ ను స్వీకరిస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. చేవేళ్ల ఎన్నికల్లో ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, మురళీకృష్ణ గౌడ్, డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, సాయిపూర్ బాల్ రెడ్డి, మక్సూద్, మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, బోయరవి, రాము, జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, మాజీ కౌన్సిలర్ పరిమళ, బషీరాబాద్ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాకేష్ మహరాజ్, మాజీ ఎంపీ-శరణు బసప్ప, కరణ్ కోట్ ఎంపీటీసీ రాజ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగప్ప, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

తాండూరు మార్చి 31(జనం సాక్షి)

మత సామరస్యతకు ప్రతీక ఇఫ్తార్ విందని తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం తాండూరు పట్టణం చెన్ గెష్ పూర్ రోడ్డు మార్గంలోని క్లాసిక్ గార్డెన్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్. కుమార్ మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ మెంబర్ ఎం. రమేష్ మహరాజ్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కట్ పల్లి బార్ అసోసియేషన్‌లో లేడీస్ సెక్రటరీగా అన్నెం సదాలక్ష్మి

శేరిలింగంపల్లి, మార్చి 31 (జనం సాక్షి) :

న్యాయవాదులకు సంబంధించి కూకట్పల్లి బారసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికలలో లేడీ సెక్రటరీగా అన్నెం సదాలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు కూకట్ పల్లి బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన న్యాయవాదుల ఎన్నికలు హెూరాహెూరీగా కొనసాగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో లేడీస్ సెక్రటరీ విభాగంలో జరిగిన ఎన్నికలలో అన్నెం సదాలక్ష్మికి ప్రత్యర్థిపై 99 ఓట్ల భారీ ఆదిక్యం లభించింది. దీంతో సదాలక్ష్మి విజయలక్ష్మి వరించడంతో కూకట్పల్లి బార్ అసోసియేషన్‌లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు సదాలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సమర్థతపై నమ్మకం ఉండి తనను ఓట్లేసి గెలిపించిన ప్రతి న్యాయవాదికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
01 ఏప్రిల్ 2024

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల బ్రోచర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో మార్చి 31 (జనం సాక్షి)

వనపర్తి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల మే 1, 2 తేదీలలో వనపర్తిలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలను మరియు నేషనల్ సెలక్షన్స్ పోటీలను తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారు వనపర్తి జిల్లా బిగ్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల నుండి సుమారుగా 1200 మంది క్రీడాకారులు పాల్గొనుచున్నారు ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్ని వనపర్తి శాసనసభ సభ్యులు తడిమేగా రెడ్డి ఆవిష్కరించారు వనపర్తికి వస్తున్నటువంటి క్రీడాకారులకు సరియైన వసతులు ఏర్పాటు చేయాలని మాస్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే శేఖర్, జనరల్ సెక్రెటరీ ఎం శివకృష్ణ యాదవ్, మున్సిపల్ కోఆప్షన్ ఎస్ కె కైరున్, 26వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఎస్ కె షఫీ, మద్ద మన్యం పాల్గొన్నారు.

మనం చేసే పనులే ప్రజల హృదయాల్లో మనకు స్థానం కల్పిస్తాయి

ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మన చేసే పనులే ప్రజల హృదయాల్లో మనకు స్థానం కల్పిస్తాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని యుబి గార్డెన్ నిర్వాహకులు ఒబేదుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ అందించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ధనం ఎంత సంపాదించినా సంతోషం ఉండదని, పేదవారికి, ఆప్తులకు అండగా నిలిచినప్పుడే సంతోషంగా ఉంటుందన్నారు. అందరూ రంజాన్ పండుగను గొప్పగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఒబేదుల్లా షరీఫ్ చేస్తున్న ఈ సామాజిక సేవ విలువ కట్టలేనిదని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను అభినందించారు . ఇలాంటి సామాజిక సేవల్లో పాల్గొనేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, యుబి గార్డెన్ నిర్వాహకులు చాంద్ బాయ్, హాధి, జాకీర్ హుస్సేన్, అజ్మత్ అలి, వాహిద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

2వేల మంది డిఎస్పీ నిరుద్యోగ యువతకు ఉచిత మెటీరియల్ పంపిణీ

వనపర్తి బ్యూరో మార్చి 31 (జనం సాక్షి)

వనపర్తి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఎస్ ఏ, బి యూ (సాయమ్మ – బుచ్చన్న) చారిటబుల్ ట్రస్ట్ కుమారి పద్మారాణి, చైర్మన్ ఆధ్వర్యంలో డీఎస్సీకి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం 2000 మందికి ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేశాము. ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. విజేత కాంపిటీషన్స్ పబ్లికేషన్స్ చైర్మన్ సాయిబాబు, హైకోర్టు, సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ కె వెంకటరావు జ్యోతి ప్రజ్వలనం చేశారు. మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల డైరెక్టర్ జి శ్రీనివాస్,టి ఆర్ఏఎస్ఎమ్ఏ అధ్యక్షులు పాపయ్య నాయుడు, వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస గౌడ్, సిటిజన్ ఫోరం అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, కళాభినందన్ సంస్థ అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు మాల్యాల బాలస్వామి, యాదవ సంఘం నాయకులు చిన్నయ్య, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ డి స్వప్న,ప్రిన్సిపాల్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. కీర్తిశేషులు మీరాశి పల్లె గొల్ల బుచ్చన్న విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎదిగినంత మాత్రాన సరిపోదు సమాజానికి ఏదైనా తిరిగి ఇవ్వాలని ఉద్దేశంతో నిరుద్యోగ యువకులకు గతంలో కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ కోసం మెటీరియల్ పంపిణీ చేశాం. ఇప్పుడు డీఎస్సీ కోసం సిద్ధం చేసిన మెటీరియల్ పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రస్టు సేవలను వక్తలు కొనియాడారు.

బిజెపి గెలుపు ఖాయం

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

మూడో సారి కేంద్రంలో ప్రధాని మోడి నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఒకప్రకటన విడుదల చేస్తూ వరుసగా మూడో సారి కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు సంకల్పంతో ఉన్నారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్ అన్నారు.ఆసంకల్పాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని అన్నారు.కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం అయిందన్నారు.రైతు బందు,రుణమాఫీ అమలు చేయలేదని మహిళలకు 2వేల 5వందల నగదు పంపిణీ, ఉచిత కరెంట్ అమలులో ఘోరంగా విఫలం అయిందనీ విమర్శించారు. కాంగ్రెస్ గ్యారెంటీ ల అమలును ప్రశ్నిస్తుంది తెలంగాణ పేరుతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు నిచ్చారు.బి ఆర్ ఎస్ అవినీతి,ప్రస్తుత కాంగ్రెస్ ఈ 5ఏళ్లలో రాష్ట్రాన్ని మరింత లూటీ చేస్తుందని అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.ఈ సారి బిజెపి సొంతంగా 350సీట్లు గెలిచెలా రాష్ట్రంలో డబుల్ డిజిట్ సీట్లు గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఏప్రిల్ 2న నిర్వహించే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం చేపట్టాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) సమావేశ మందిరంలో ఎంఎల్‌సి ఎన్నిక కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ, కౌంటింగ్ రిహార్సల్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన ఉదయం 8 గంటలకు మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6:30 గంటలో వరకు కౌంటింగ్ కేంద్రంలో రిపోర్టు చేయాలని ఆయన సూచించారు. కౌంటింగ్ టేబుల్స్ వద్ద కేటాయింపు చేసిన కౌంటింగ్ సిబ్బంది ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంటుందని, ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని టేబుల్స్ వద్దకు ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు. ఉదయం 7.30 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరిచి బ్యాలెట్ బాక్సులు తీసుకురావాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారని, కాబట్టి కౌంటింగ్ లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతామన్నారు. కౌంటింగ్ కోసం 5 టేబుల్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభం లెక్కింపులో మొత్తం 10 పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను లెక్కిస్తారని అన్నారు.

ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతి అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కిస్తామని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అనంతరం మొత్తం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపు కోసం కావలసిన కోటాను నిర్ధారిస్తామని అన్నారు. ఎవరైనా అభ్యర్థి కోటాకు సరిపడు ఓట్లను సాధించినట్లయితే అతనిని గెలుపొందినట్లుగా ప్రకటిస్తామని, ఏ అభ్యర్థికీ కోటాకు కావలసిన ఓట్లు రానట్లయితే తదుపరి ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టి తదుపరి ప్రాధాన్యత క్రమం ఆధారంగా ఓట్ల లెక్కింపు జరుపుతామన్నారు. ఈ ప్రక్రియ ఏదేని అభ్యర్థి కోటాను సాధించేవరకు చేపడతామన్నారు. ఏ అభ్యర్థికీ కోటా రానట్లయితే చివరికి మిగిలిన అభ్యర్థి గెలుపొందినట్లుగా ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నారాయణపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మహబూబ్ నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డిఆర్ఓ కెవివి రవి కుమార్, మహబూబ్ నగర్ ఆర్‌డిఓ నవీన్, షాద్ నగర్ ఆర్‌డిఓ వి. మాధవ రావు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

లోక రక్షకుని బోధనలు సమాజ హితం

ఈస్టర్ పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉంది

ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

లోక రక్షకుడు అయిన యేసు క్రీస్తు ప్రభువును శిలువ వేసిన తర్వాత తిరిగి మళ్లీ మూడు రోజుల అనంతరం లోక కళ్యాణం కోసమే ప్రజలను రక్షించడానికి తిరిగి వచ్చిన ఈరోజు (ఈస్టర్) ఎంతో శుభదినం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కల్వరీ కొండ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు మానవ జన్మ ఎంతో పవిత్రమైనదని, సన్మార్గంలో మనం జీవించినంత కాలం భగవంతుడు, ప్రకృతి సహకరిస్తాయని, సమాజం బాగున్నప్పుడే అందరూ బాగుంటారని ఆయన చెప్పారు. అందరూ సుఖసంతోషాలతో, కలిసి మెలిసి సోదరి భావంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. యేసు క్రీస్తు బోధనలు సమాజ హితం అని ఆయన అన్నారు. సమాజంలో అందరం కలిసి ఈ కల్వరి కొండ చర్చిని ఇంకా అభివృద్ధి చేసుకోవాలని, అన్ని విధాలా అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణలు

మాట్లాడుతూ ధర్మం దారి తప్పినప్పుడు ఆ దేవుడే ఏదో ఓ రూపంలో తిరిగి వస్తాడు అనే నమ్మకానికి నిదర్శనమే ఈస్టర్ అన్నారు. ఈ ఈస్టర్ పండుగలో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, డాక్టర్ స్యామిల్, డాక్టర్ రెవరెండ్ ఆశీర్వాదం, రివరెండ్ ఎస్ వరప్రసాద్, క్రిస్టియన్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి

ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ అల్తాఫ్ హుస్సేన్

బిజినేపల్లి, మార్చి 31 (జనం సాక్షి):

వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన రుణాలను ప్రజలు సకాలంలో సకాలంలో చెల్లించాలని ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ కేంద్రంలో ఆదివారం మహిళా సంఘాల సభ్యులు, పలువురు రైతులు బ్యాంక్ వేనేజర్ అల్తాఫ్ హుస్సేన్, ఫీల్డ్ ఆఫీసర్ పారుక్ పాషలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు రుణ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించడం వల్ల వడ్డీ తగ్గడంతో పాటు ఎక్కువ రుణాలను పొంది ఆర్థికంగా ఎదుగవచ్చన్నారు. అంతేకాకుండా తమ అవసరాలను ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సిన అవసరం లేదని, క్రమం తప్పకుండా రుణాలను చెల్లించే రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు బ్యాంక్ల ద్వారా రుణ మంజూరు పొందవచ్చని వివరించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఎన్నో పథకాల ఫలాలు పొందాలంటే బ్యాంక్ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మానస, అశోక్, జమీల్, వివోఏల మండల అధ్యక్షుడు వెంకట్రాములు, శుభాకర్, అంజనేయులు, స్వామి మహిళా సంఘాల సభ్యులు జయమ్మ, అనసూయ తదితరులున్నారు.

మోదీ నాయకత్వమే యువతకు స్ఫూర్తి

- బీజేపీలోకి వలసలు కట్టిన యువత
- జిల్లా బీజేపీ అధ్యక్షులు డి. నారాయణ

వనపర్తి బ్యూరో మార్చి 31 (జనం సాక్షి)

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో ప్రపంచ వ్యాప్తంగా అగ్ర స్థానంలో భారత్ దేశాన్ని నిలబెట్టిన నాయకుని స్ఫూర్తితో బిజెపి లోకి యువత పెద్ద సంఖ్యలో చేరుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో వనపర్తి అధ్యక్షులు బచ్చు రామ్ అధ్యక్షతన రవి ఆధ్వర్యంలో రాజనగరం 12 వార్డు నుంచి 40 మంది యువత బిజెపి పార్టీ లో చేరారు. వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి నారాయణ బిజెపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలుతో యువకులు పెద్ద ఎత్తున ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని, రష్యా ఉక్రెన్ యుద్ధం సమయంలో భారతదేశ పౌరులు దాదాపు 30 వేల మంది భారత యువకులు ఎంబిబిఎస్ చదువుకుంటున్నారని ఆ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యుద్ధాన్ని గంటల సమయంలో ఆపి మన దేశ యువకులను భారతదేశానికి రప్పించిన ఘనత నరేంద్ర మోడీ కె సాధ్యం అయిందని గుర్తు చేశారు. మన భారత దేశ మే కాకుండా మనజాతీయ జెండాలు పట్టుకొని ఇతర దేశాల యువకులు యువతులను బార్డర్ దాటించాడు అదే నరేంద్ర మోడీ సాధించిన ఘనత, వింగ్ కమాండర్ అభినందన్ బింద్ర పాకిస్తాన్ లో పడిపోయినప్పుడురెండు రోజుల్లో భారతదేశం తీసుకురాడం జరిగిందిని దాదాపు రెండు మూడు సంవత్సరాల నుండి పెట్రోల్ డీజిల్ పెరుగుతలేదు మరల రెండు రూపాయలు పెట్రోల్ డీజిల్ మీద తగ్గించినాడు మహిళా దినోత్సవ సందర్భంగా గ్యాస్ రేట్లను గ్యాస్ సిలిండర్లు పై వందల రూపాయలు రేటు తగ్గించిన ఘనతనరేంద్ర మోడీ ఘనత ఇవన్నీ స్ఫూర్తిగా తీసుకొని భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని యువకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర ఓబిసి శ్రీశైలం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్

బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ కుమారస్వామి బిజెపి పట్టణ కార్యదర్శులు రాము రాయన్న సాగర్ విజయ్ ఉపేందర్ దాసర్ల రవి రాఘవేంద్ర రఘు శివ రాములు దాదాపు 40 మంది కార్యకర్తలు రాజనగరం యువకులు బిజెపిలో చేరడం జరిగిందని ఎంపీ అభ్యర్థి భరత్ను గెలిపించాలని పెద్ద ఎత్తున రాజనగరం ఓటు బ్యాంకు తేవాలని యువతకు సూచించించారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న 8 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు

స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు

వనపర్తి బ్యూరో మార్చి 31 (జనం సాక్షి)

వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం భారీగా కొనసాగుతుంది. ఈ క్రమంలో ఆదివారం వనపర్తి మున్సిపాలిటీ బిఆరెస్ కౌన్సిలర్లు 8 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక మహేష్,20వ వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, 7వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు, 26వ వార్డు కౌన్సిలర్ జంపన్న యాదవ్, బి23వ వార్డ్ కౌన్సిలర్ భువనేశ్వరి,19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ,18 వ వార్డు కౌన్సిలర్ సత్యమ్మ, 9వ వార్డ్ కౌన్సిలర్ భాష నాయకులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో పాటు, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నుంచి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచానని తనను వనపర్తి నియోజకవర్గంలోని ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్, కౌన్సిలర్లు వెంకటేష్, విభూది నారాయణ, సత్యం సాగర్, జయసుధ మధు, లక్ష్మీ రవి యాదవ్, సుమిత్ర యాదగిరి, బ్రహ్మం చారి, నాయకులు లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన డికే అరుణ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇటీవల మరణించిన రెండు కుటుంబాలను బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాలమూరు పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డి కే.అరుణ శనివారం పరామర్శించారు. హోలీ పండుగ రోజున వాటర్ ట్యాంక్ పేలి పోయిన సంఘటనలో ప్రణీత మరణించగా మరో ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. వారు కుటుంబాలను డి కే.అరుణ పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే ప్రముఖ చిత్ర కరుడు విఎచ్‌పి నేత తాటి నర్శప్ప మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ పాండు రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్య యాదవ్,అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీ శ్యామ్ సుందర్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఉన్నారు.

ప్రజలు ఆశీర్వదిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతా

బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

గద్వాల నడిగడ్డ, మార్చి 31 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అభిలాష్ రావు హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేయడం జరిగిందనీ, తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగిందనీ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని వట్టి మాయమాటలు చెప్పి ప్రజలకు మోసం చేయడం జరిగిందనీ ,ఆరు గ్యారెంటీల అమలు దేవునికే తెలుసు ప్రజల పరిస్థితి రైతుల పరిస్థితి చాలా దీనమైన పరిస్థితిగా మారింది. సరైన కరెంటు నీళ్లు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఎంపీగా గెలిపించి నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. నేను నడిగడ్డ వాసిని, బహుజన బిడ్డని, టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయడం జరుగుతుందనీ, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎన్నో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి నేరుగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించి త్వరలో జరగబోయే మే 13వ తేదీ నాడున నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలకు కారు గుర్తుపైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు , ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీలు ప్రతాప్ విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, దౌలు, వైస్ లు సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, వీరన్న, దామోదర్, గద్వాల్ టౌన్ పార్టీ అధ్యక్షులు, గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు రాముడు, డి ఆర్ విజయ్, ఉరుకుందు రామకృష్ణారెడ్డి, వెంకటన్న, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా స్వరాజ్య

తెలంగాణ

సోమవారం
1 ఏప్రిల్ 2024

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org

ఇంకెన్నాళ్ళు బలికావాలి

నేను ఈ ఊరు వచ్చిన కొత్తలో ఎవరూ తెలియదు. నాకు ఇద్దరు చిన్నపిల్లలు. నా భర్తకు ఫీల్డ్‌వర్క్ ఉండడంతో తొందరగా ఇంటినుండి వెళ్లాల్సి వచ్చేది. దాంతో ఇంట్లో పని చేయడానికి నాకు ఒక పని పిల్ల కావలసి వచ్చి మా ఇంటి ఓనర్‌కు చెప్పడం జరిగింది. ఆమె ఒక మహిళను మాట్లాడి మా ఇంట్లో పనికి పెట్టారు. పనిచేసే మహిళ పేరు భారతమ్మ. భారతమ్మ నల్లగా దృఢంగా ఉండేవారు. ఆమె పెద్దవారు కాబట్టి అమెకి పని చెప్పడం నాకు ఇబ్బందిగా అనిపించి వద్దు అని చెప్పాను. దాంతో మా ఇంటి ఓనరు "పనివాళ్ళు దొరకరు. అందులో నమ్మకంగా ఉండేవారు అసలే దొరకరు. నువ్వు కొన్నిరోజులు పెట్టుకో మరీ ఇబ్బంది అనిపిస్తే మరొకరిని చూద్దాం" అన్నది. ఆమె ఇచ్చిన భరోసాతో భారతమ్మను పనిలో పెట్టుకున్నాను. భారతమ్మ వారం రోజులకే నాకు బాగా అలవాటు అయింది. నాకు తెలియని విషయాలు చెప్పడం, పిల్లలను మంచిగా చూసుకోవడం, మంచిగా పని చేయడంతో నాకు బాగా దగ్గరయింది. భారతమ్మకి ఎప్పుడైనా వీలుకాకపోతే వాళ్ల కూతురు చిట్టమ్మను పంపిస్తూ ఉండేది. చిట్టమ్మకు 16 సంవత్సరాలు ఉంటాయి. నల్లగా అందంగా ఉండేది. తను నవ్వితే ఎంతో బాగుండేది. "చిట్టమ్మా చదువు కోకుండా ఎందుకు పనులు చేస్తున్నావు?" అని అడిగితే "నాన్నకి ఆరోగ్యం బాగోలేదు. తమ్ముళ్లు చెల్లెలు ఉన్నారు. అమ్మకి సహాయంగా ఉంటుందని పనికి వెళుతున్నాను" అని చెప్పేది. "చదువుకుంటే బాగుంటుంది కదా" అని నేను కొంచెం పొడిగిస్తూ మాట్లాడితే, "మా తమ్ముళ్ళు, చెల్లి చదువుతున్నారు" అని చెప్పి నవ్వి వెళ్లిపోయేది.

అప్పుడప్పుడు భారతమ్మతో చిన్న కూతురు రాధ కూడా వస్తుండేది. రాధ అప్పటికి 5వ తరగతి చదువుతూ ఉండేది. ఇంటికి వచ్చి పిల్లలతో అడుకుంటూ ఉండేది. అలా భారతమ్మ మా కుటుంబంకి నాకు బాగా దగ్గర అయింది. ఒక సంవత్సరం తర్వాత చిట్టమ్మకు పెళ్లి చేసింది భారతమ్మ. అంత చిన్న వయసులో పెళ్లి ఎందుకు చేస్తున్నావని అడగగా "మేనరిక సంబంధం. వాళ్లు మళ్లీ మళ్లీ అడుగుతున్నారు. ఎప్పటికైనా ఆడపిల్లలకి పెళ్లి చేయాల్సిందే కదమ్మ" అని నిట్టూర్చింది. నేను ఎక్కువగా మాట్లాడలేకపోయాను.

మేము అనుకోకుండా ఇల్లు మారవలసి వచ్చింది. దూరం అయినా భారతమ్మ మా ఇంటికి మాత్రం వచ్చేది. ఇంతకు ముందులా భారతమ్మ మొహంలో చిరునవ్వు ఉండేది కాదు. ముభావంగా ఉండేది. విషయం అడిగితే చిట్టెమ్మ భర్త బాగా తాగుతాడని, దాంతో ఇష్టం వచ్చినట్లు చిట్టెమ్మను కొడుతున్నాడని చెప్పి బాధపడింది. "ఇంటికి దగ్గరలోనే ఉంటారు, తల్లిగా చూసి తట్టుకోలేకపోతున్నాను. భర్తను విడిచిపెట్టి రమ్మని ఎంత చెప్పినా రానని మొండికేస్తుంది" అని ఏడ్చింది. అప్పటికే చిట్టమ్మకి ఒక బాబు పుట్టాడని తెలుసు. బంధువులు అవ్వడంతో అందులో ఒకే వీధిలో ఉండటంతో చిట్టమ్మను కొట్టినప్పుడు భారతమ్మ వెళితే "మొగుడు అన్నాక కొడతాడు తిడతాడు. మొగుడు పెళ్ళాలు అన్నాక గొడవలు ఉండవా? నువ్వు పక్కనే ఉన్నందుకు వురికి వురికి వస్తావు" అని చిట్టెమ్మ అత్త భారతమ్మ పై విరుచుకుపడి ఇష్టం వచ్చినట్లు తిడతాదంట. ఆ తిట్లకు భయపడి తను గట్టిగా అడిగితే తన మీద ఉన్న కోపంతో పిల్లను మరింత కొడతారని బాధతో, భారతమ్మ పెద్దగా పట్టించుకోవడం మానేసింది.

కొన్ని రోజులకి తనకు ఆరోగ్యం బాగోలేక పనికి రాలేక రాధను పంపించేది. రాధ వచ్చినప్పుడల్లా ఇంటిదగ్గర విషయాలు చెప్పేది.

తర్వాత కొన్ని రోజులకు తను కూడా రావడం మానేసింది. అలా కొంతకాలం వాళ్ళు దూరమయ్యారు. నేను మరొకసారి ఇల్లు మారిన సందర్భం వచ్చినప్పుడు మా ఇంటి ప్రక్క ఇంటలోనే చిట్టమ్మ పనిచేయడం చూశాను. చిట్టెమ్మను చూడగానే చాలా సంతోషం అనిపించింది. ఇద్దరు పిల్లలతో పెద్దగా అయ్యింది. "ఎలా ఉన్నావ్ చిట్టమ్మ" అని అడగ్గా నవ్వుతూ. "అలాగే ఉన్నాను అమ్మ" అని చెప్పింది. మీ పిల్లలు పెద్దగా అయ్యారు" అంది. నేను కూడా నవ్వుతూ "అవును చిట్టమ్మ" అన్నాను. "నీ భర్త కొట్టడం మానేశాడా" అని అడిగాను. "వాడు ఎందుకు మానుతాడు అమ్మ? వాడు తాగుడు మానడు. తాగి నన్ను కొట్టడం మానడు" అంది అదే చిరునవ్వుతో. "నాకే అలవాటు అయిపోయింది అమ్మ" అంది. "ఒకసారి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వకపోయావా" అని అడిగాను నేను అమాయకంగా. "ఎన్నోసార్లు ఇచ్చాను. వాళ్లు పిలవడం. తాగి వచ్చి వాడు అక్కడే పడిపోవడం. అక్కడినుంచి మళ్ళీ నేనే మోసుకు రావడం. వాళ్లు బెదిరించిన బెదిరే రకం కాదు. కేసు పెడితే బెయిల్ పై బయటకు వచ్చి ఇంటి దగ్గర వీరంగం వేస్తాడు. ఈ తాగుడు చూడమ్మా... మనుషులను పశువులను చేస్తుంది అడు తాగని రోజు ఉండదు తాగని పూట ఉండదు.... తాగి కొట్లాటలకు పోతే అవే కేసులు వాడిని ఏమీ చేయలేక పోతున్నాయి. చిల్లర దొంగతనాలు చేయడం, ఆ డబ్బులతో తాగడం లేదంటే నన్ను డబ్బులు అడగడం. ఇవ్వలేను అన్నప్పుడు నన్ను పశువు కన్నా దారుణంగా కొట్టడం అలవాటై పోయింది. వాడిని చూసి వీధిలో అందరూ భయపడుతూ ఉంటారు. అందుకే ఎవరు ఏమి చెప్పలేరు. ఇప్పుడు వాడి కోసం ఆలోచన చేయడమే మానేశాను.

పిల్లలు ఉన్నారు. వాళ్ళని బాగా చదివించాలి. వాడు ఏమైనా తాగని ఎక్కడైనా చావని" అని అంటూనే "ఇదిగో ఒక పది రోజుల ముందు కొడితే నెత్తికి మూడు కుట్లు పడ్డాయి" అని నెత్తి వంచి చూపించింది. నాకు చాలా బాధనిపించింది. "ఈసారి నాతో రా. నేను కంప్లైంట్ ఇస్తాను వాడికి బెయిల్ రాకుండా చూద్దాం" అన్నాను. "నాకు తెలుసమ్మా! మీరు మహిళా సంఘంలో పనిచేస్తున్నారని మీ దగ్గరికి వెళ్ళమని తెలిసిన వాళ్ళు చెప్పారు. కానీ, నేనే వద్దని అనుకున్నాను". "ఎందుకు... ఎందుకు చిట్టమ్మ..?" అన్నాను. "నా మొగుడు చాలా మూర్ఖుడు. మీరు నాకు సపోర్ట్‌గా మాట్లాడితే వాడు ఇంకా ఎంతకైనా తెగిస్తాడు. దొంగతనాలు, రౌడీయిజం వాడికి కొత్తేమీ కాదు. మీరు ఎప్పుడు పడితే అప్పుడు వస్తుంటారు. పిల్లలు కూడా ఇటువైపే తిరుగుతూ ఉంటారు. వాడు ఏమైనా చేస్తాడమ్మా... నా వలన మీరు నష్టపోవద్దు. వాడు

రేపటి సంచికలో

పోరులో మహిళా కార్మిక శక్తి

ఇటీవలి పోరాటాలకు సంబంధించి తప్పక చెప్పుకోవాల్సిన ప్రధాన అంశం ఒకటుంది. అదేమిటంటే మహిళల ప్రాతినిధ్యం పెరగడం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అది కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, విద్యార్థి మరే ఇతర వర్గాలైనా సరే వారి పోరాటంలో మహిళల పాత్ర ప్రధానంగా వుంటోంది. కార్మిక సంఘాలు చేపట్టే ఏ కార్యక్రమంలోనైనా సరే...అది జాతీయ స్థాయి అయినా, రాష్ట్ర స్థాయి అయినా లేదా అంతకంటే కింది స్థాయి అయినా వర్కింగ్ మహిళల ప్రాతినిధ్యం ఎప్పుడూ కూడా 40 నుండి 45 శాతంగా వుంటోంది. కొన్ని సందర్భాల్లో అయితే 50 శాతం కూడా దాటుతోంది. భారతదేశంలో కార్మికోద్యమం ముఖ్యంగా మహిళా కార్మికుల ఉద్యమం రైతుల పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది.

దేశం ఒకపక్క ఆర్థికంగా సూపర్ పవర్‌గా మారుతోందని మోడీ ప్రభుత్వం చెబుతుంటే.. మరోపక్క ప్రపంచ ఆర్థిక వేదిక గణాంకాల ప్రకారం లింగ సమానతలో 146 దేశాల్లో భారత్ 127వ స్థానంలో వుంది. మనం నిరుద్యోగానికి సంబంధించి అత్యంత అధ్వానమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాం. భారత్‌లో మహిళల పని ప్రాతినిధ్య రేటు 30 శాతం కన్నా తక్కువగా వుంది. అందులో సగం మంది ఎలాంటి చెల్లింపులు లేని హెల్పర్లే! మెజారిటీ వ్యవసాయ కార్మికులు మహిళలే. వ్యవసాయ కార్యకలాపాల్లో ప్రధాన భాగం నిర్వహించేది, చిన్న చిన్న కమతాల్లో జంతువుల పెంపకం వంటి పనులు చేసేది ఆయా కుటుంబాలకు చెందిన మహిళలే, కానీ వారిని ఎన్నడూ రైతులుగా పరిగణించరు. లేదా వారికి స్వంతంగా భూమి వుండదు. లేదా వాటిపై ఎలాంటి చట్టపరమైన హక్కులు, అర్హతలు వుండవు. ఇళ్లల్లో పని చేయడం వంటి వృత్తుల్లో వుండే మహిళలు అత్యంత అమానుషమైన పరిస్థితులను ఎదుర్కొంటూ వుంటారు. వారికి ఎలాంటి చట్టబద్ధమైన రక్షణ వుండదు. పైగా పురుషులతో పోలిస్తే వీరి వేతనాల్లో అంతరాలు చాలా ఎక్కువగా వుంటాయి. పని ప్రదేశాల్లో ఎలాంటి భద్రత లేదా రక్షణ వుండదు.

ఫ్రంట్‌లైన్ వర్కర్లు - వేతన అసమానతలు

దాదాపు కోటి మంది మహిళా కార్మికులు వున్నారు. భారత ప్రభుత్వం అమలు చేసే వివిధ మౌలిక సేవల పథకాల్లో పనిచేసే స్కీమ్ వర్కర్లు ఫ్రంట్‌లైన్ కమ్యూనిటీ వర్కర్లుగా వున్నారు. వారిని వలంటీర్లుగా వ్యవహరిస్తారు. వారికి కనీస వేతనాలు, సామాజిక భద్రతతో పాటు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు వుండవు. కోవిడ్ నిర్వహణలో ప్రధాన భాగం, ప్రజలతో ప్రత్యక్షంగా పెట్టుకునే సంబంధాలు వంటివన్నీ ఈ ఫ్రంట్‌లైన్ వర్కర్లతోనే చేయించారు. కానీ, వేతనాల్లో లింగ అసమానత పెరుగుతోంది. వివిధ అధ్యయనాల్లో వెల్లడైన అంశాల ప్రకారం, పురుష కార్మికులు లేదా ఉద్యోగులు, మహిళా కార్మికులు లేదా ఉద్యోగుల మధ్య వేతనాల్లో అంతరం 35-55 శాతంగా వుంది.

రక్షణ కరువు

మహిళా కార్మికులు ముఖ్యంగా అసంఘటిత రంగాల్లోని మహిళా కార్మికుల్లో అత్యధికులకు ఎలాంటి ప్రసూతి ప్రయోజనాలు రావు. క్రెచ్ సదుపాయాలు వుండవు. వారు రాత్రివేళ్లల్లో కూడా విధులు నిర్వహించాల్సి వుంటుంది. మహిళలకు కల్పించిన రక్షణాత్మక చట్టాలన్నీ లేబర్ కోడ్‌ల ద్వారా లాగేసుకుంటున్నారు. ఇళ్లల్లో హింస, అలాగే పని ప్రదేశాల్లో హింస ప్రమాదకరమైన రీతిలో పెరిగిపోయింది. మహిళల పాత్రలను పున: సాంప్రదాయీకరణ చేయడం ద్వారా ప్రభుత్వ, ప్రభుత్వ రంగంలో క్యాజువలైజేషన్, కాంట్రాక్టీకరణ జరిగాయి.

తిరోగమన విధానాలపై ప్రతిఘటన

పాలక వర్గాలు అనుసరించే వివిధ మార్గాలు, పద్ధతుల ద్వారా పెట్టుబడిదారీ సంక్షోభ భారంలో మహిళా కార్మికులు అసమానమైన రీతిలో తమ వాటాను భరించాల్సి వస్తోంది. దీంతో వారు కార్మిక సంఘాల ద్వారా సంఘటితం అవుతున్నారు. తద్వారా ప్రభుత్వ దాడులను తిప్పికొట్టడంలో చారిత్రక పాత్ర పోషిస్తున్నారు. కార్మిక వర్గం, రైతాంగ ఉద్యమాల్లో మాదిరిగానే, ఇక్కడ కూడా కార్పొరేట్, మతోన్మాద కూటమి అనుసరించే తిరోగమన విధానాలను మహిళా కార్మిక ఉద్యమం తీవ్రంగా ప్రతిఘటిస్తూనే వుంది. ఇటీవలి పోరాటాలకు సంబంధించి తప్పక చెప్పుకోవాల్సిన ప్రధాన అంశం ఒకటుంది. అదేమిటంటే మహిళల ప్రాతినిధ్యం పెరగడం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అది కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, విద్యార్థి మరే ఇతర వర్గాలైనా సరే వారి పోరాటంలో మహిళల పాత్ర ప్రధానంగా వుంటోంది. కార్మిక సంఘాలు చేపట్టే ఏ కార్యక్రమంలోనైనా సరే..అది జాతీయ స్థాయి అయినా, రాష్ట్ర స్థాయి అయినా లేదా అంతకంటే కింది స్థాయి అయినా వర్కింగ్ మహిళల ప్రాతినిధ్యం ఎప్పుడూ కూడా 40 నుండి 45 శాతంగా వుంటోంది. కొన్ని సందర్భాల్లో అయితే 50 శాతం కూడా దాటుతోంది. భారతదేశంలో కార్మికోద్యమం ముఖ్యంగా మహిళా కార్మికుల ఉద్యమం రైతుల పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది.

పెరిగిన ప్రాతినిధ్యం

పెద్ద ఎత్తున ప్రజా సమీకరణలు, సుదీర్ఘ సమ్మెలు చేపట్టడం ద్వారా స్కీమ్ వర్కర్లు-అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు-సిఐటియు నేతృత్వంలో కార్మిక వర్గంలోనే అత్యంత సమరశీలురుగా ఆవిర్భవించారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో స్కీమ్ వర్కర్లు అనేక విజయవంతమైన సమ్మెలు నిర్వహించారు. హర్యానా లోని 73 రోజుల ఆశా వర్కర్ల సమ్మె తీవ్ర అణచివేతను ఎదుర్కొంది. అయినప్పటికీ, హర్యానా లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రం నుంచి నెలవారీ వేతనంగా రూ.6100 ఇచ్చి, అదనంగా 50శాతం రాయితీలు చెల్లించేలా చేసింది. గతేడాది హర్యానాలో అంగన్‌వాడీ కార్మికులు చేసిన సమ్మె నాలుగు మాసాల పాటు సాగింది. తర్వాత వారికి దాదాపు రూ.1200 అదనపు మొత్తం వేతనంగా అందజేస్తున్నారు. మధ్య ప్రదేశ్‌లో ఆశా వర్కర్ల 62 రోజుల సమ్మె, బీహార్‌లో 32 రోజుల సమ్మె, జమ్మూకాశ్మీర్‌లో దాదాపు రెండు మాసాల పాటు జరిగిన సమ్మె, మహారాష్ట్రలో 22 రోజుల పాటు జరిగిన సమ్మెలతో వారి వేతనాల్లో ఒక మోస్తరు పెంపుదల లభించింది. మరోపక్క ఢిల్లీలో అంగన్‌వాడీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. హర్యానా లోని మధ్యాహ్న భోజన కార్మికులు కూడా సమ్మె ద్వారా రూ.7500 వేతనాన్ని సాధించుకోగలిగారు. ఆంధ్రప్ర దేశ్, అస్సాం, తెలంగాణ, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగా ల్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కూడా గత కొన్నేళ్లలో పెద్ద పెద్ద పోరాటాలే జరిగాయి. ఈ పోరాటాల ద్వారా ఆయా సంఘాలు వేతనాలు పెంచగలిగాయి. రాష్ట్ర స్థాయిలో వన్ టైమ్ రిటైర్మెంట్ ప్రయోజనాలు వంటి సదుపాయాలను కూడా పొందగలిగారు. ఈ పోరాటాలు చెల్లింపులు లేని పనికి సంబంధించిన అంశాన్ని జాతీయస్థాయి చర్చల్లో ముందుకు తీసుకువచ్చాయి. సంరక్షణ పని, సంరక్షణ ఉద్యోగాల నాణ్యత గురించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చాయి. అసంఘటిత రంగాల్లో గల విస్తృత సంఖ్యలోని కార్మికులకు పోరాటాలు చేయగలిగే విశ్వాసాన్ని ఈ పోరాటాలు కల్పించాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోగా బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ 50 లక్షల కుటుంబాలకు ప్రచారం చేరాలని స్కీమ్ వర్కర్లు నిర్ణయించారు.

కార్మిక వర్గ పోరాటాల్లో, సంఘీభావ చర్యల్లో మరింత మంది మహిళలు పాల్గొనడం వల్ల రైతాంగ పోరాటాల్లో కూడా మరింత మంది మహిళలు రావడానికి వీలవుతుంది. ఇది రైతులు, కార్మికుల మధ్య ఐక్యతకు దోహదపడుతుంది. నవంబరు 26-28 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన కార్మిక కర్షక మహా ధర్నా భారతదేశంలోని వర్గ పోరాటాల్లో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ మహిళల ప్రాతినిధ్యం అనేక సామాజిక అడ్డంకులను ఛేదించడంలో, పలు రంగాల్లో, ప్రాంతాల్లో పోరాటాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది.

యువతితో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

మల్కాజిగిరి,మార్చి31(జనంసాక్షి) : రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న యువతితో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని నేరేడ్ మెట్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం. నేరేడ్ మెట్ లోనీ ఒక కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న యువతి (19) ఈనెల 29న బాలానగర్ లో ట్యూషన్స్ చదువుకొని నేరేడ్ మెట్ బస్టాప్‌లో దిగి ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా డిఫెన్స్ కాలనీలోని రామాలయం వద్దకు రాగానే సదరు వ్యక్తి యువతి చేయి పట్టుకొని ఫోనులో ఎవరితో మాట్లాడుతున్నావని ఆమెతో అసభ్యంగా ప్రవర్తించి భయపెట్టి యువతి వివరాలు అడిగి ఆమె ఫోను లాక్కుని పరారయ్యాడు. దీంతో యువతి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పరిసర ప్రాంతాలలోని సిసి పుటేజుల ఆధారంగా సప్తగిరి కాలనీలో నివాస ముండే చింతమల్ల మహేందర్ అలియాస్ చింటూ గా గుర్తించి అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి బాధితురాలి వివో సెల్ ఫోను మరియు నిందితుడి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

ప్రపంచ చరిత్రలో నిర్మాతలు ప్రజలే

- డబ్బులు ఉంటేనే పదవులు
- బిఆర్ఎస్ కాంగ్రెస్ నన్ను తొక్కాలని ప్రయత్నం చేస్తున్నారు
- పొలిటికల్ లీడర్ మెరిట్ డబ్బు, దాదాగిరి : ఈటెల రాజేందర్

మల్కాజిగిరి, మార్చి 31 (జనంసాక్షి) : ప్రపంచంలో చరిత్ర నిర్మాతలు నాయకులు కాదు ప్రజలే' ప్రజాస్వామ్యంలో ఎవర్ని ఎన్నుకోవాలో నిర్ణయించే సత్తా వారికే ఉంటుందని మల్కాజిగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్ గీతా నగర్ పార్క్‌లో డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ ఏర్పాటుచేసిన మార్నింగ్ వాక్‌లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎట్లా సంపాదించాలో తెలియదు కానీ, సంపాదించాలి. ఖర్చు పెట్టాలి మళ్ళీ సంపాదించాలి ఇది నేటి రాజకీయం. ఊర్లలో సర్పంచ్ ను చేయాలన్న,ఎంపీపీని చేయాలన్న నీ దగ్గర ఎన్ని డబ్బులు ఉన్నాయని డబ్బులు ఉంటేనే ముందుకు రా అని అడుగుతున్నారు.ఆత్మగౌరవాన్ని వెలకట్టే దుస్థితి ఈ దేశంలో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి పార్టీ ఇస్తున్న పోటీకి తట్టుకోలేక మల్కాజిగిరి పార్లమెంట్ లో బీఆర్ఎస్ పార్టీ ముగ్గురు అభ్యర్థులను మార్చారు.

కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా ముగ్గురు నలుగురు అభ్యర్థుల్ని మార్చారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లకి ఈటల రాజేందర్ గెలిస్తే మెడ మీద కత్తి ఉన్నట్టే అనుకుంటున్నారు. బీఆర్ఎస్ వాళ్లు మేము ఎలాగో ఓడిపోతున్నాం బిజెపి ప్రతిపక్ష హోదా కొస్తే మనల్ని మింగేస్తది,వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారనుకుంటుంది.ఇద్దరు కలిసి నన్ను తొక్కలని ప్రయత్నం చేస్తున్నారు. దీనిని కాపాడగలిగే శక్తి మల్కాజిగిరి ప్రజలకు ఉన్నది తప్ప నాకు ఉండే ఆస్కారం లేదు.పదవి అమ్మ నాన్న ఇస్తే వచ్చేదో కొనుక్కుంటే వచ్చేదో కాదని, ప్రజల ఆత్మలు ఆవిష్కరించి ఆశీర్వదించితే వచ్చే పదవి తప్ప దానికంటే భిన్నమైనది లేదని అన్నారు.అన్నిటికీ మెరిట్ ఉండాలి.ఇంజనీరింగ్ కావాలన్నా, డాక్టర్ కావాలన్నా, పొలిటికల్ లీడర్ కావాలన్నా మెరిట్ కావాలని నేను అంటున్నా.కానీ ఇప్పుడున్న పొలిటికల్ లీడర్‌కి మెరిట్ ఏంటంటే ఎంత డబ్బుంది, ఎంత దాదాగిరీ చేయగలడు ఇదే మెరిట్ తప్ప ప్రజల జీవితాలు ఏంటి మనం ఏం చేయాలి అన్న మెరిట్ లేదు.కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎన్నికలలో గెలవడానికి ఎన్ని అడ్డదారులు తొక్కుతున్నారో మీరే చూస్తున్నారు.

వాళ్లు డబ్బులు ఉన్నవాళ్లు వారితో నేను ఎలా పోటీ పడగలను.నన్ను రక్షించగలిగితే ధర్మం రక్షించాలి,న్యాయం రక్షించాలి, బాగా తెలివి ఉన్న వాళ్లు నన్ను రక్షించాలి.నా స్వప్నం 370లో మల్కాజిగిరి ఉండాలనేది.అది నేను అనుకుంటే అవ్వదు మీరు అనుకుంటే అవుతుంది.ధర్మం గెలవడానికి ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సరిహద్దు వద్ద పకడ్బందీగా వాహనాల తనిఖీలు

- ఎన్నికల్లో భాగంగా ప్రతి వాహనానికి తనిఖీలు నిర్వహిస్తున్నాం
- ఒక్కరోజే రూ. 6,76,000 సీజ్

దౌల్తాబాద్ మర్చి,31(జనం సాక్షి): దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసుల వాహన తనిఖీలు నిర్వహించగా ఆదివారం రోజు న కర్ణాటక రాష్ట్రంలోని గుర్మిటికల్ నుండి హైదరాబాద్ కి ఎపి 39 డిపి 9421 నెంబర్ గల కారు ను తనిఖీలు చేయగా 168500 రూపాయలు, 250000 రూపాయల విలువ గల బంగారం, 140000 రూపాయల విలువ గల వెండి.మరియు అదే సమయంలో మరొక కెఏ 33 ఎం 9833 నెంబర్ గల వాహనం లో 175000 రూపాయలు రెండు వాహనాలలో 6,76,000 విలువ గల నగదు మరియు ఆభరణాలు సీజ్ చేసినట్లు తెలిపిన కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి దౌల్తాబాద్ ఎస్సై శ్రీశైలం యాదవ్, ఏఎస్ఐ మూతరాజు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

ఇబ్రహీంపట్నం, మార్చి 31 (జనం సాక్షి): ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని విక్రయిస్తున్న నిందితుల్ని ఆదిభట్ల పోలీసులు పక్కా సమాచారంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈనెల 30న దాదాపు సాయంత్రం ఐదున్నర గంటలకు ఎస్సై రాజు ఇతర సిబ్బందితో కలిసి రావిరాల గ్రామంలోని వండర్ లా ఎక్స్ రోడ్ వద్ద పహారాలో ఉండగా ముగ్గురు వ్యక్తులు బొంగులూరు నుంచి రావిరాల వైపు వెళ్లే దారిలో వండర్ లా ఎక్స్ రోడ్ వద్ద చేతి సంచులతో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా ఖచ్చితమైన సమాచారం ఉండడంతో వారిని అనుమానితులుగా భావించి వెంటనే అరెస్టు చేశామని పేర్కొన్నారు. తుర్కయంజాల్ లోని మస్కట్ కంపెనీ వద్ద నున్న స్వగ్రామం నివాసంలో ఉంటున్న వకీల్ కుమార్ (31) (బీహార్), తుర్కయంజాల్ లోని మస్కట్ కంపెనీ వద్ద స్వగ్రామానికి చెందిన సబీర్ గాజీ (24) (వెస్ట్ బెంగాల్), నాదర్గుల్ లోని పౌల్ట్రీ ఫాం వద్ద నివాసముంటున్న కొఖన్ గాజి (30) (వెస్ట్ బెంగాల్) లను అరెస్ట్ చేశామని వకీల్ కుమార్ వద్ద కేజీ గంజాయి సెల్ ఫోన్, సబీర్ వద్ద కేజి గంజాయి సెల్ఫోన్, కొఖన్ వద్ద 100 గ్రాముల గంజాయి సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు కృష్ణ, వెంకటేష్, సిబ్బందిని సీఐ అభినందించారు.

ఆస్తిపన్ను వసూలులో రాజేంద్రనగర్ టాప్

నిర్దేశించిన లక్ష్యానికి 99 శాతం కలెక్షన్ : కమిషనర్ కె. రవికుమార్

రాజేంద్రనగర్, మార్చి 31 (జనం సాక్షి) : జిహెచ్ఎంసి పరిధిలోని రాజేంద్రనగర్ 11 సర్కిల్ పరిధిలో పై అధికారులు నిర్దేశించిన లక్ష్యాన్ని 100 శాతానికి 99 శాతం వరకు చేరుకున్నారు.2024 ఆర్థిక సంవత్సరం లో రాజేంద్రనగర్ నుండి రూ. 52.46 కోట్ల లక్ష్యానికి గాను 51.13 గా ఆదివారం రాత్రి 8 గంటల వరకు లక్ష్యాన్ని చేరమని మరికొన్ని గంటల్లో100% చేరుకుంటామని కమిషనర్ కె. రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి పన్నుల విషయంలో క్రింది స్థాయి అధికారులను, సిబ్బందిని ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి, పన్ను ఎగవేత లో ఉదాసీనంగా వ్యవహరించిన వారికి సైతం నోటీసులు పంపించి హెచ్చరించడంతో అనుకున్న లక్ష్యానికి చేరామని, ఈ జిహెచ్ఎంసి పరిధిలో ఈ లక్ష్యానికి చేరుకోవడం మరో రికార్డు అని, తన్ను వసూలు చివరి రోజున మూడు కోట్ల రూపాయల వరకు వసూలు చేశామని ఆయన వెల్లడించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరడంలో రాజకీయ నాయకులు, ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఉప్పల్ నియోజకవర్గంలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

- మార్నింగ్ వాకర్స్ తో మమేకమై నేతాజీ నగర్ పార్కులో ప్రచారం
- గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

కాప్రా, మార్చి 31 (జనంసాక్షి) : ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతుంది. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్లోని నేతాజీ నగర్ పార్కులో ఆదివారం ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్ ను అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రచారం చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంటు నుంచి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి వాకర్స్ ని కోరారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి మన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు సునీత మహేందర్ రెడ్డిని కూడా ఇదే తరహాలో భారీ మెజార్

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
01 ఏప్రిల్ 2024
తెలంగాణ

అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం బ్యూరో, మార్చి31(జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్ లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయి కోడ్, హెూదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ %ఉ% సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగు వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించు కోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్. ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్నింగ్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు, మీడియా, విద్యుత్, బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్ ఆర్టీసీ అగ్నిమాపక సేవలు ట్రాఫిక్ పోలీస్, మొదలగు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం పై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించు కోవచ్ ని అన్నారు. 85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవ లేని సీనియర్ సిటిజెన్లకు, నడవ లేని దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, ఆర్డీఓ గణేష్, ఎస్డిసి రాజేశ్వరి, డీఈఓ సోమశేఖర శర్మ, కలెక్టరేట్ ఏఓ అరుణ, కలెక్టరేట్ సూపరిండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు, కుంటలు నీళ్లతో నిండుగా ఉండేవి

రేవంత్ పాలనలో కరెంట్,సాగు,తాగునీళ్లు లేక ప్రజలు,రైతులు అల్లాడుతున్నరు ఎంపీ రవిచంద్ర

ఖమ్మం బ్యూరో, మార్చి 31 (జనంసాక్షి):
ఎండిన పంటలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం అందించాలని, కష్టకాలంలో కేకే పార్టీని వీడి వెళ్లడం విచారకరమని, గత ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లా గొప్పగా అభివృద్ధి చెందిదని, తెలంగాణ కోసం పోరాడిన నామను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దాం: ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో చెరువులు, కుంటలు, వాగులు,వంకలు నిండుగా నీళ్లతో కళకళలాడేవని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పాలేరు రిజర్వాయర్ ను తాను 1993 నుంచి చూస్తున్నానని,ఇప్పటి మాదిరిగా ఎప్పుడు కూడా ఎండి పోలేదన్నారు.కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు,కుంటలు మత్తళ్లు దూకేవని పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు,సంద్ర వెంకటవీరయ్య,బానోతు మదన్ లాల్,మెచ్చా నాగేశ్వరరావు, చంద్రావతి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,మేయర్ నీరజ,డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి ఆదివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేఖరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,నీళ్లు లేక ఎండిపోతున్న పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లిలో సాగునీళ్లు అందుక ఎండిన పంట పొలాలను చూసి వచ్చామని,రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనకు భిన్నంగా రేవంత్ పరిపాలన కొనసాగుతున్నది,ఆ పదేళ్లు రైతులు,ప్రజలు కరెంట్, సాగు,తాగునీళ్లు పుష్కలంగా అందుబాటులో ఉండి సంతోషిస్తే, ఇప్పుడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు.పంటలు ఎండి పోయి విలపిస్తున్న రైతున్నలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు గౌరవ మర్యాదలు అందుకున్న నాయకులు ఈ కష్టకాలంలో పార్టీని వీడివెళ్లడం సమంజసం కాదన్నారు.బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పార్టీని వీడివెళ్లడం తీవ్ర విచారకరమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లోకసభ లోపల,బయట అలుపెరగని పోరాటం చేసిన,ప్రజల గొంతుకను వినిపించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును నాయకులు,కార్యకర్తలు కష్టపడి బడుగు బలహీన వర్గాల వారిని ఏకోన్ముఖుల్ని చేసి భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని వద్దిరాజు ధీమాగా చెప్పారు.

ఎండిన పొలాలను పరిశీలించిన ఎంపీ వద్దిరాజు

నేలకొండపల్లి ,మార్చి31(జనం సాక్షి)
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సంద్ర వెంకటవీరయ్య, చంద్రావతి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి నేలకొండపల్లిలో ఎండిన పంట పొలాలను సందర్శించారు, పరిశీలించారు.ఎండిన పంట పొలాలను సందర్శించి రైతన్నల ఆత్మస్థైర్యాన్ని మరింత పెంపొందించాలని,అండగా ఉంటామని భరోసానివ్వాల్సిందిగా పార్టీ ఆదేశాల మేరకు వారు నేలకొండపల్లిలో పర్యటించారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని పూర్తిగా ఎండిపోయిన వరి పంటపొలాలను వారు సందర్శించారు, పరిశీలించారు,రైతులతో మాట్లాడి ప్రభుత్వంతో పోరాడి ఎకరాకు 10వేల చొప్పున నష్టపరిహారం ఇప్పిస్తామని ధైర్యంగా ఉండాలని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల వచ్చిన కరువుగా దీనిని గుర్తించాలి..

పార్లమెంట్ ఎన్నికల్లో 15 సీట్లు గెలుపొందడం ఖాయం

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం అర్బన్, మార్చి 31 (జనంసాక్షి):
.ఖమ్మం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ,కేసిఆర్ అంటేనే కాలువలు, చెరువులు, నదులు.. ఆయన లేకపోతే నీటి ఎద్దడి వస్తుంది. అని కేవలం 4 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది.కేవలం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల వచ్చిన కరువుగా దీనిని గుర్తించాలి. మన చేతుల్లో ఉన్న వ్యవస్థలను మనం 10 ఏళ్లు భద్రంగా కాపడుకున్నాం.నాగార్జున సాగర్ లో ఉన్న నీళ్లను తాగునీటి గా తీసుకోలేని పరిస్థితి ఈ ప్రభుత్వం ది.రాష్ట్రంలో పంటలు ఎండిపోవడమే కాదు, తాగునీటికి కూడా సమస్యలు వచ్చాయి. గడచిన 10ఏళ్లలో ఎప్పుడైనా ఈ పరిస్థితి వచ్చిందా ప్రజలు ఆలోచన చేయాలి.మార్చ్ లోనే ఈ సమస్య ఉంటే ఏప్రిల్, మే లో ఎంత నీటి ఎద్దడి ఉంటుందో అర్థం చేసుకోవాలి.ఒక్క నీటి సమస్యే కాదు.. కరెంట్ సమస్య కూడా రాష్ట్రంలో నడుస్తుంది. రానున్న రోజుల్లో ఇది తీవ్రం అవుతుంది.ఈ ప్రభుత్వం అధికారంలోకి కి వచ్చి 4 నెలలు అవుతున్నా ఇంతవరకు రైతులకు రైతు బంధు పడలేదు.రైతులకు ఎకరానికి నష్టం కింద రూ.30 వేలు ఇచ్చి వారిని ఆదుకోవాలి.ఖమ్మం నగర ప్రజలు ఎన్నో కుటుంబాలు మిషన్ భగీరథ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.కేవలం సగం టీఎంసీ మాత్రమే ఉంది నీళ్ళు కేవలం వారం రోజులు మాత్రమే వస్తాయి ఆ తర్వాత జిల్లా ప్రజల పరిస్థితి ఏంటి..? ముందు చూపు లేకపోతే ఇలానే ఉంటుంది.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రేపటి నుండి బీఆర్ఎస్ అభ్యర్థి నామనాగేశ్వర రావు ప్రచారం నిర్వహిస్తారు.నామా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

ఎంపీ నామా నాగేశ్వరరావు కామెంట్స్...
తెలంగాణ రైతు బిడ్డగా రైతుల కష్టాలు దగ్గరగా చూసిన వ్యక్తిగా ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్న సమస్యలను చూసి చాలా బాధపడ్డాను.జిల్లా ప్రజలకు, రైతు బిడ్డగా సాయం చేద్దామని రాజకీయాల్లోకి వచ్చాను.ంతులు ఇప్పుడు తల పట్టుకుంటున్నారు, మేము కాంగ్రెస్ పార్టీకి ఓట్ వేశారని అందుకు ఇప్పుడు అనుభవిస్తున్నాం అని బాధపడుతున్నారు.కనీసం మీరైన వచ్చారు చూడటానికి అని రైతు వాపోయాడు.ఒక్క తడి నీళ్ళు వదిలి ఉంటే పంట చేతికి వచ్చేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాధను చూస్తే కళ్ళలో నీళ్ళు తిరిగాయి. మా సమయంలో వరి అన్నం తినాలి అంటే పండగ. పండగ రావాలని అనుకునేవాళ్లం కానీ, కేసిఆర్ హయాంలో బియ్యం ఎగుమతుల్లో నెంబర్ వన్ స్థానంలో నీలిచాం.నాలుగు నెలల్లో రాష్ట్రంలో ఎన్ని కష్టాలు వచ్చాయో రాష్ట్ర ప్రజలకు తెలుసు.నీళ్ళు లేక రాష్ట్ర ప్రజలు నిత్యం బోర్లు వేస్తున్నారు.మేము రెండు సార్లు హెలికాప్టర్ లో వస్తె నీళ్ళు, పచ్చని పొలాలు కనిపించేవి ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకు వచ్చామో, రైతుల పక్షాన అలానే నిలుస్తాం.

సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ లో సీటు సాధించిన అభిషేక్

మధిర ఆర్సి,మార్చి31(జనంసాక్షి)

నిన్న విడుదల చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంట్రన్స్ ఫలితాల్లో చిలుకూరి విద్యార్థి, కుక్కల అభిషేక్ కు ఇంటర్లో ఫ్రీ సీట్ లభించింది. హైదరాబాద్ గౌలి దొడ్డి సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్ లో రెండు లెవెల్స్ లో ఈ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీటు సంపాదించినాడు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న ఈ కళాశాలలో సీటు సంపాదించడం అంటే ఒక రకంగా విద్యార్థి ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ కళాశాలలో ఐఐటి జేఈఈ ఎంసెట్ లో ఉత్తమ శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రతిభ గలిగిన ఈ కళాశాలలో సీటు సంపాదించిన అభిషేకును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊట్ల శంకర్రావు, ఉపాధ్యాయులు వి రాధాకృష్ణ, వై సుధాకర్, భూలక్ష్మి, కళావతి శ్రీనివాసు రవి కిరణ్ లతోపాటు ఇతర ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నిడమానూరు వంశీ సంధ్య మరియు ఇతర పెద్దలు అభిషేక్ ను అభినందించారు.

అధికారుల నిర్లక్ష్యానికి ఆది నిదర్శనం కాదా

ఖమ్మం అర్బన్, మార్చ్31 (జనం సాక్షి)
అది నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం. వేల వాహనాలు తిరిగే మార్గం. వందల మంది ప్రయాణికులు ప్రయాణం చేసే ఈ మార్గం లో ఒక లారీ ఆగిపోయి వారం రోజులు అవుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరత్తినట్టుగా వున్నారు. కొత్త బస్టాండు సమీపం లో ఈ వాహనం ఆగి పోయింది ఈ మార్గం నుండే రోజు బస్సులు తిరుగుతాయి. బయట రాష్ట్రాలకు పోయే లారీలు ట్రాన్స్పోర్ట్ మొత్తం ఈ మార్గం గుండా నే ప్రయాణిస్తాయి. అటువంటి మార్గం లో అడ్డంగా వాహనం నిలిచిపోయి వారం అవుతున్న అధికారులు మాత్రం నిద్రాసనం వదలలేదు అంతే కాకుండా రోజు బస్టాండ్ కి పక్కన వున్న మార్కెట్ కి వేల మంది వస్తు పోతు వుంటారు. లారీ అక్కడ అడ్డంగా ఆగిపోయి వుండడం వలన వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరు. జిల్లా లో వున్న ముగ్గురు మంత్రులు కూడా ఇదే దారిలో ప్రయాణిస్తారు అయిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యని సత్వరమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పాలేరు జలాశయాన్ని సాగర్ జలాలతో నింపాలని డిమాండ్ చేసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు..

కూసుమంచి,మార్చి31(జనంసాక్షి).
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,మాజీ ఎమ్మెల్యేలు సంద్ర వెంకటవీరయ్య,బానోతు మదన్ లాల్, చంద్రావతి తదితరులతో కలిసి పాలేరు జలాశయాన్ని సందర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా రైతులు,ప్రజలకు అండగా నిలిచేందుకు గాను క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందిగా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపు మేరకు వారు ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు పాలేరు రిజర్వాయర్ నీళ్లు లేక ఎండిపోతుండడం చూసి ఆందోళన వ్యక్తం చేశారు.సాగర్ ప్రాజెక్ట్ నుంచి కృష్ణా జలాలను వదిలి పాలేరు రిజర్వాయర్ ను నింపాలని,పంట పొలాలకు సాగు,ప్రజలకు తాగునీళ్లు అందించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు, పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రాంమూర్తి, శేఖర్ తదితర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖమ్మంజిల్లా చంద్రాయపాలెంలో ఉద్రిక్తత..

ఖమ్మం జిల్లా బ్యూరో,మార్చి31(జనంసాక్షి):
చంద్రాయపాలెంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోడుభూముల విషయంలో గిరిజన వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గిరిజనుల దాడిని పోలీసులు అడ్డుకున్నారు.అయితే అడ్డుకున్న పోలీసులపైనే గిరిజనులు దాడికి దిగారు. పోలీసులపై పెద్దసంఖ్యలో గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో సత్తుపల్లి సీఐ కిరణ్, నలుగురు సిబ్బదికి గాయాలు అయ్యాయి. బుగ్గపాడు, చంద్రాయపాలెం గిరిజనుల మధ్య పోడు భుమూల విషయంతో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణను అడ్డగించిన పోలిసులను వెంటపడి మరీ గిరిజనలు కర్రలతో కొట్టారు. ఒక్కసారిగా అక్కడి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతంగా మారింది.సీఐ కిరణ్, నలుగురు సిబ్బదికి గాయాలు అయ్యాయి. బుగ్గపాడు, చంద్రాయపాలెం గిరిజనుల మధ్య పోడు భుమూల విషయంతో ఘర్షణ చోటు చేసుంది. ఈ ఘర్షణను అడ్డగించిన పోలిసులను వెంటపడి మరీ గిరిజనలు కర్రలతో కొట్టారు. ఒక్కసారిగా అక్కడి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతంగా మారింది.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నిర్వీర్యం చేస్తున్నారు..

ఖమ్మం బ్యూరో,మార్చి31(జనంసాక్షి):
.. ఈరోజు ఖమ్మంలో సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశాలు వెంకట్ పాల్గొని మాట్లాడుతూ 2005లో వామపక్షాల ఎంపీల పోరాట ఫలితంగా వ్యవసాయ కార్మిక సంఘాల ఉద్యమాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల కోసం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడింది ఈ చట్టాన్ని నేడు బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నిర్వీర్యం చేస్తూ కేంద్ర బడ్జెట్ తగ్గించుకుంటూ వస్తున్నారు. కార్మికుల సంఖ్యను కోట్ల మంది తగ్గిస్తున్నారు ఇది దుర్మార్గమైన చర్య రాజకీయ మ్యానిఫెస్టోలో వ్యవసాయ కూలీల కోసం వారి అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తామని ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని మంచి వైద్యము చదువు కల్పిస్తామని వాగ్దానం చేస్తున్నారు కానీ వ్యవసాయ కూలీల పట్ల అవి నెరవేరటం లేదు అసలుకే అధిక ధరలతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నపేదలకు ప్రభుత్వం పని దినాలు తగ్గించడం కారణంగా ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు. 100 రోజుల పనికి నేడు కేవలం సంవత్సరానికి 40 నుండి 50 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారు రోజు కూలి చట్టం ప్రకారం 272 రూపాయలు ఇవ్వాలి కానీ 150 రూపాయలు 100 రూపాయల లోపు మాత్రమే కూలీలకు వస్తుంది వేసవి అలవెన్స్ ఇవ్వడం లేదు పని ప్రదేశాల్లో సౌకర్యం లేదు ఇవి కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని అన్నారు ఇప్పటికైనా ఉపాధి పనుల దగ్గర వ్యవసాయ కూలీలకు సరైన వసతి కల్పించాలని రోజు కూలికి 600 రూపాయలు చొప్పున ఇవ్వాలని సంవత్సరానికి ?200 పని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ కార్మిక కూలీలకు సంవత్సరానికి 12,000 ఇస్తామని వాగ్దానం చేసి సీఎం రేవంత్ రెడ్డి వాటి గురించి పట్టించుకోవడం లేదు. వ్యవసాయ కూలీలు అనేక రకాల ప్రమాదాలలో మరణించిన ఎలాంటి బీమా సౌకర్యం లేదు కూలి బీమా పథకం అమలు చేయాలని కూలి బంధు పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. కేంద్రంలో పాల్గొన కొనసాగించిన బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని కార్పోరేట్ మతోన్మాద శక్తులకు ప్రోత్సహిస్తుందని ఒక శాతం ఉన్న సంపన్నులు 43% ఆర్థిక సంపద పోగు చేసుకుంటున్నారని 50 శాతం ఉన్న ప్రజల చేతుల్లో మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఇంత వ్యత్యాసంతో నేడు భారతదేశం రెండు ఆర్థిక వ్యవస్థగా తయారైందని దీని కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్థిక విధానాలు కార్పొరేట్ గుత్తా పెట్టుబడుదాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు అప్పగించటం వారికి అధిక లాభాలను చేకూర్చటం బ్యాంకుల ద్వారా వారికి అనేక లోన్స్ సౌకర్యాలు కల్పించడం ముఖ్య కారణం దేశంలో ఐక్యతతో మతసామరస్యంతో ఉన్న దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థలను ప్రోత్సహించి మత ఘర్షణలకు తావిస్తుంది విద్య సైన్సు పరిపాలన రంగాలలో మతత్వ భావాలను పెంచి పోషిస్తుంది పాఠ్యాంశాలను మతతత్వంతో నింపి వేస్తున్నారు పది సంవత్సరాలలో బిజెపి పాలన. రైతుల పట్ల కార్మికుల పట్ల వ్యవసాయ కూలీల పట్ల వారికి నష్టం కలిగించే చట్టాలను తీసుకొని వచ్చి ప్రభుత్వ రంగాన్ని పతనం చేశారు ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు రాబోయే ఎన్నికలలో బిజెపి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులందరూ పోరాడాలని బిజెపి ఓటమికి కృషి చేయాలని అన్నారు.. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ.. ఉపాధి పనులకు 272 రూపాయల నుండి 300 రూపాయలు పెంచుతున్నట్టుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సోచనీయం కేవలం 28 రూపాయలు పెంచి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటుంది ఈ సరైంది కాదు రోజుకు 600 రూపాయలు చొప్పున ఇవ్వాలని అన్నారు మార్చి ఏప్రిల్ మే నెలలో జరిగే ఈ ఉపాధి పనులకు పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇల్లు ఇళ్ల స్థలాలు అర్హతకలిగిన వారు పింఛన్లు రేషన్ కార్డుల

అటు ఆర్డర్.. ఇటు డెలివరీ

- కోరుకున్న వెంటనే అందుతున్న కార్లు
- ఉత్పత్తి పెరగడమే కారణం

హైదరాబాద్: డబ్బులున్నా.. కావాల్సిన మోడల్ కారును కొనుగోలు చేసేందుకు నెలల తరబడి వేచి ఉండాల్సిన స్థితి ఇటీవలి వరకు ఉండేది.కొన్ని మోడళ్ల కోసం 3-4 నెలలు, మరికొన్నింటికి ఏడాది సమయమూ పట్టేది. కొవిడ్ పరిణామాల్లో.. వేర్వేరు కారణాలతో కార్ల ఉత్పత్తి తగ్గడం; అదే సమయంలో ఒక్కసారిగా వాహనాలకు గిరాకీ పెరగడం ఇందుకు కారణం. కొన్ని రోజుల్లో ఈ పరిస్థితులు మారబోతున్నాయి. చిప్‌సెట్లతో పాటు ఇతర విడిభాగాల సరఫరా మెరుగు పడటంతో, కార్ల ఉత్పత్తిని పెంచేందుకు వాహన సంస్థలు సిద్ధం అవుతున్నాయి. అందువల్ల కారు కోసం ఆర్డర్ ఇచ్చి, ఎక్కువ రోజులు వేచి ఉండాల్సిన అవసరం ఉండదని నివేదికలు చెబుతున్నాయి. మూడేళ్లుగా కార్ల మార్కెట్‌లో వృద్ధి 9 శాతానికి పైగానే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు 43 లక్షల కార్లు విక్రయమయ్యే అవకాశాలున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుతం బుకింగ్‌లు పెద్దగా ఉండటం లేదు. మరోవైపు కార్ల ధరలు పెరుగుతూ వస్తున్నా యి. ఫలితంగా విక్రయాల్లో వృద్ధి పరంగా చూస్తే, 2024-25లో నెమ్మదించే వీలుందని అంటున్నారు. పాత కార్ల మార్కెట్ విస్తృతమవుతున్నందున, కొత్త వాహనాల అమ్మకాలపై ప్రభావం పడుతుందనే అంచనాలున్నాయి.కొవిడ్ పరిణామాల్లో వాహనాల తయారీకి అవసరమైన కొన్ని కీలక విడిభాగాల సరఫరాలో కొరత ఏర్పడింది. ముఖ్యంగా సెమికండక్టర్లు లభించలేదు. మనదేశంలో చూస్తే ఒక దశలో 7 లక్షలకు పైగా కార్ల డెలివరీలు నిలిచిపోయిన సందర్భాలున్నాయి. సెమికండక్టర్ల లభ్యత పెరిగాక, కంపెనీలు క్రమంగా ఉత్పత్తిని అధికం చేస్తూ వస్తున్నాయి. ఫలితంగా కార్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం అంతగా ఉండకపోవచ్చని స్పష్టం చేస్తున్నాయి.డీలర్ల వద్ద నిల్వలు పెరుగుతున్నందున, కార్లను వేగంగా విక్రయించేందుకు కంపెనీలు రాయితీలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. సాధారణంగా ఏడాది చివర లేదా పండగల వేళల్లో కంపెనీలు రాయితీలను అందిస్తుంటాయి. ఈసారి నిల్వలను వదిలించుకునేందుకు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. కొనుగోలుదార్లను ఆకట్టుకునేందుకు డీలర్లు కూడా కొన్ని ఉచితాలు అందించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ సంవత్సరంలో ఈ పరిస్థితులు కొనసాగే అవకాశాలున్నాయి.

క్రెడిట్ కార్డ్ రూల్స్

ఏప్రిల్ 1 నుంచి పలు మార్పులు

జనంసాక్షి:ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాబోతోంది. ఆర్థిక సంవత్సరంతో పాటు కొత్త ఏడాదిలో కొన్ని ఆర్థిక సంబంధమైన మార్పులు కూడా చోటుచేసుకోబోతున్నాయి.ఎన్‌పీఎస్ లాగిన్, క్రెడిట్ కార్డు రివార్డుల విషయంలో మార్పులు రాబోతున్నాయి. ఆ వివరాలు చూసేయండి..ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎన్‌పీఎస్ ఖాతా లాగిన్‌కు సంబంధించి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక నిర్ణయం తీసుకుంది. భద్రతను మరింత మెరుగు పరుస్తూ 2 ఫ్యాక్టర్ ఆధార్ బేస్డ్ అథంటికేషన్ వ్యవస్థను తీసుకొచ్చింది. పాస్‌వర్డ్ ఆధారిత యూజర్లందరూ ఏప్రిల్ 1 నుంచి ఈ విధానాన్నే అనుసరించాల్సి ఉంటుంది. మార్చి 15న ఈ మేరకు ఓ సర్క్యులర్ జారీ చేసింది.డెబిట్ కార్డులపై నిర్వహణ ఛార్జీలను ఎస్‌బీఐ సవరించింది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. క్లాసిక్ డెబిట్ కార్డులు, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై వార్షిక నిర్వహణ రుసుములను రూ.125 నుంచి రూ.200కు పెంచింది. యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డు, మై కార్డ్‌ల నిర్వహణ ఛార్జీలను రూ.175 నుంచి రూ.250కి చేర్చింది. ప్లాటినం డెబిట్ కార్డుల విభాగంలోని ఎస్‌బీఐ ప్లాటినం డెబిట్ కార్డు ఛార్జీని రూ.250 నుంచి రూ.325కు పెంచింది. ప్లాటినం బిజినెస్ కార్డు ఛార్జీలు రూ.350 నుంచి రూ.425కు పెరిగాయి. ఈ ఛార్జీలపై జీఎస్టీ అదనం. ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంక్.. ఏప్రిల్ 1 నుంచి ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఎస్‌బీఐ అందిస్తున్న ంజఖీజఓ, ాఃఎ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది. కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసీఐసీఐ బ్యాంక్ సవరించింది. 1 నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. రాబోయే త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.35,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డ్, మేక్ మై ట్రిప్ ఐసీఐసీఐ బ్యాంక్ ప్లాటినం క్రెడిట్ కార్డ్ సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.యెస్ బ్యాంక్ కూడా లాంజ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరించింది. ఏ త్రైమాసికంలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10,000 వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది.యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న మాగ్నస్ క్రెడిట్ కార్డ్‌పై రివార్డ్ పాయింట్లు, లాంజ్ యాక్సెస్‌తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్/ఆభరణాలు, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే 3 నెలల్లో కనీసం రూ.50,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా ఏడాదికి 8 నుంచి 4కు తగ్గించనుంది. ఏప్రిల్ 20 నుంచి కొత్త మార్పులు అమల్లోకి వస్తాయి.బీమా పాలసీలను డిజిటలైజేషన్ చేయడాన్ని ఎఖీఆంఎ తప్పనిసరి చేసింది. అంటే ఇకపై నుంచి అన్ని బీమా సంస్థలూ ఎలక్ట్రానిక్ పద్ధతిలో పాలసీలను అందించాల్సి ఉంటుంది. జీవిత, ఆరోగ్య, సాధారణ బీమా సహా అన్ని బీమా పాలసీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి.



రుణ రేట్లు పెంచేశారు

అన్ని బ్యాంకులదీ అదే బాట

దిల్లీ: ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్.. బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాలపై వడ్డీ రేట్లను సవరించింది. రుణ రేటును 10బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది.బీఓఐ నిర్ణయంతో వడ్డీ రేట్లు 2.75 శాతం నుంచి 2.85 శాతానికి చేరాయి. ఏప్రిల్ 5న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు వెలువడున్న తరుణంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. ఎన్‌పీఎస్ లాగిన్, క్రెడిట్ కార్డ్ రూల్స్.. ఏప్రిల్ 1 నుంచి రాబోతున్న మార్పులి వీ..పెంచిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తా యని బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో ఈ రేట్లతో అనుసంధానం అయిన రుణాలు ప్రియంకానున్నాయి. మరోవైపు.. ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంక్ కూడా వడ్డీ రేట్లను 5 బేసిస్ పాయింట్లు పెంచింది. కొత్త వడ్డీ రేట్లు ఏప్రిల్ 3 నుంచి అమల్లోకి రానున్నాయి.

బడ్జెట్‌ను దాటిన డివిడెండ్

కేంద్రానికి రూ.63,000 కోట్ల ఆదాయం

దిల్లీ: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వచ్చే డివిడెండ్ ఆదాయం బడ్జెట్ అంచనాల కంటే 26 శాతం పెరిగి రూ.63,000 కోట్లకు చేరింది.కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్, గెయిల్ వంటి సంస్థల నుంచి ఈ ఆర్థిక సంవత్సరం గణనీయ రాబడి రావడమే అందుకు కారణం. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం డివిడెండ్ ఆదాయ అంచనాలను సవరించి రూ.50,000 కోట్లుగా లెక్కగట్టింది. దీపమ్ వెబ్‌సైట్ ప్రకారం 2024 మార్చి 31తో ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి రూ.62,929.27 కోట్ల డివిడెండ్ ఆదాయం అందింది. మార్చి నెలలో ఓఎన్‌జీసీ నుంచి రూ.2,964 కోట్లు, కోల్ ఇండియా రూ.2,043 కోట్లు, పవర్ గ్రిడ్ రూ.2,143 కోట్లు, ఎన్‌ఎండీసీ రూ.1,024 కోట్లు, హెచ్‌ఏఎల్ రూ.1,054 కోట్లు, గెయిల్ నుంచి రూ.1,863 కోట్ల డివిడెండ్ అందింది. గత ఆర్థిక సంవత్సరం కేంద్రానికి వివిధ కంపెనీల నుంచి వచ్చిన డివిడెండ్ రూ.59,952.84 కోట్లుగా నమోదైంది.ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక ఫలితాలు మెరుగ్గా నమోదైన నేపథ్యంలోనే డివిడెండ్లు పెద్ద ఎత్తున అందినట్లు తెలుస్తోంది. రిటైల్, సంస్థాగత మదుపర్లు సైతం దీనివల్ల లాభపడనున్నారు. ఫలితంగా పీఎస్‌యూ కంపెనీల షేర్లపై వారిలో ఆసక్తి పెరిగే అవకాశం ఉంటుంది.

రిలయన్స్ @ 125 బిలియన్ డాలర్లు

పదేళ్లలో కంపెనీ మూలధన వ్యయం

దిల్లీ: హైడ్రోకార్బన్, టెలికాం వ్యాపారాల విస్తరణ కోసం గత పదేళ్లలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 125 బిలియన్ డాలర్లకు పైగా మూలధనాన్ని వెచ్చించిందని గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక తెలిపింది.రాబోయే మూడేళ్లలో రిటైల్, నూతన ఇంధన రంగంపై దృష్టి సారించనున్నట్లు పేర్కొంది. దీర్ఘకాల

క్యాపెక్స్ సైకిళ్ల నుంచి కంపెనీ క్రమంగా బయటకొస్తోందని విశ్లేషించింది. "రిలయన్స్ 2013-18 ఆర్థిక సంవత్సరాల మధ్య 'ఆయిల్-టు-కెమికల్ బిజినెస్‌లో 30 బిలియన్ డాలర్ల మూలధనాన్ని చొప్పించింది. 2013-24 మధ్య 4జీ/5జీ కోసం టెలికాం బిజినెస్‌లో 60 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. దేశవ్యాప్త 5జీ విస్తరణ దాదాపు పూర్తయ్యింది. త్వరలో టెలికాం టారిఫ్‌లు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ఓ2సీ బిజినెస్‌తో పాటు ఇకపై టెలికాం నుంచి కూడా రిలయన్స్‌కు భారీ నగదు ప్రవాహం రానుంది. తక్కువ మూలధనం అవసరమయ్యే రిటైల్, నూతన ఇంధన రంగాలపై కంపెనీ వచ్చే మూడేళ్లలో దృష్టి సారించే అవకాశం ఉంది" అని గోల్డ్‌మన్ శాక్స్ నివేదిక పేర్కొంది.2022-23లో రిలయన్స్ మూలధన వ్యయం 17.6 బిలియన్ డాలర్లకు చేరినట్లు అంచనా వేసిన నివేదిక.. 2025-26 నాటికి అది క్రమంగా 11.2 బిలియన్ డాలర్లకు చేరుతుందని తెలిపింది. 2024-27 ఆర్థిక సంవత్సరాల మధ్య కంపెనీ రిటైల్ వ్యాపార ఎబిట్‌డా రెండింతలవుతుందని పేర్కొంది.

ఆర్థిక సంవత్సరం మార్చి నుంచే ఎందుకు?

ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమై మార్చి 31న ముగుస్తుంది. ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ నుంచి మార్చి వరకు మాత్రమే ఎందుకు పరిగణిస్తారు, అని చాలామందికి అనుమానం రావొచ్చు.దీనికి ఖచ్చితమైన కారణాలు తెలియనప్పటికీ.. ఆర్థిక పరిశోధకులు కొన్ని ప్రధాన కారణాలను వెల్లడించారు.బ్రిటీష్ దేశాల్లో ఏప్రిల్ నుంచి మార్చి వరకు అకౌంటింగ్ వ్యవధిని అనుసరించారు. భారతదేశం సుమారు 150 సంవత్సరాలు బ్రిటిష్ నియంత్రణలో ఉన్నప్పుడు కూడా ఈస్టిండియా కంపెనీ ఇదే విధానాన్ని కొనసాగించింది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఈ పద్ధతినే భారత ప్రభుత్వం కొనసాగిస్తూ వస్తోంది.భారతదేశం వ్యవసాయ దేశం. కాబట్టి చాలా వరకు ఆదాయం ప్రధానంగా పంటలపై ఆధారపడి ఉంటాయి. ఫిబ్రవరి, మార్చి

కాలంలో పండిన దిగుబడుల అంచనాపై ఆదాయం ఆధారపడి ఉంటుంది. ఈ రెండు నెలల వ్యవధిలో ఆదాయం పెరుగుతుందా/తగ్గుతుందా అనే అంచనా కూడా వేస్తారు. అందువల్ల ఆర్థిక సంవత్సరాన్ని ఏప్రిల్ నుంచి మార్చి వరకు తీసుకోవడానికి ఇది ఒక ప్రధాన కారణం.భారతదేశంలో నవరాత్రి, దీపావళి వంటి ప్రధాన పండుగలు అక్టోబర్, నవంబర్ నెలల్లో వస్తాయి. ఆ తరువాత డిసెంబర్‌లో క్రిస్మస్ వస్తుంది. ఈ సమయంలో వ్యాపారుల అమ్మకాలు భారీగా ఉంటాయి. కాబట్టి డిసెంబర్‌ను ఆర్థిక సంవత్సరం చివరి నెలగా పరిగణించలేరు. మార్చిలో పెద్దగా పండుగలు లేకపోవడం వల్ల ఆర్థిక సంవత్సరం క్లోజింగ్ నెలగా పరిగణలోకి తీసుకోవడం జరిగింది.భారతదేశంలో ఏప్రిల్ నెల హిందూ నూతన సంవత్సరానికి సంబంధించినది. ఈ కారణంగా మన దేశంలో ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణించాలని ప్రభుత్వం భావించి ఉండవచ్చని చెబుతారు.ఏప్రిల్ నుంచి మార్చి వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణించే దేశాల జాబితాలో భారత్ మాత్రమే కాకుండా "కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్ న్యూజిలాండ్. హాంగ్ కాంగ్, జపాన్" దేశాలు కూడా ఉన్నాయి.

పెరూ అధ్యక్షురాలి ఇంట్లో 'రోలెక్స్'ల కోసం సోదాలు!

లీమా: రోలెక్స్ గేట్ వ్యవహారం పెరూను కుదిపేస్తోంది. అధ్యక్షురాలు డినా బొలార్టీ వద్ద 10కి పైగా అతి ఖరీదైన లెక్స్ గడియారాలున్నాయన్న ఆరోపణలపై దర్యాప్తు మొదలైంది.వాటికోసం కోర్టు ఆదేశాలతో లిమాలోని ఆమె నివాసంలో పోలీసులు సోదా లు నిర్వహించారు! సోదాలను టీవీ చానల్‌లో ప్రసారం చేశారు. వాచ్‌లు దొరికాయో లేదో వెల్లడించలేదు. తనవద్ద 18 ఏళ్ల వయసులో సొంత డబ్బులతో కొనుక్కున్న ఒకే రోలెక్స్ ఉందని డినా అంటున్నారు.

జైలు నుంచే హామీలు

అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నట్లు ఆయన సతీమణి సునీత వెల్లడించారు.విపక్ష కూటమి ఆదివారం దిల్లీలో చేపట్టిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆమె.. ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. విద్య, వైద్యంతో పాటు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని.. విపక్ష కూటమికి అవకాశం కల్పిస్తే గొప్ప దేశాన్ని నిర్మిస్తామని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. భారతమాత ఇబ్బందుల్లో ఉందని, ఈ దౌర్జన్యం పనిచేయదని సునీత అన్నారు. తన భర్తకు దేశవ్యాప్తంగా ఎంతో మద్దతు లభిస్తోందన్నారు.దిల్లీ రామ్‌లీలా మైదానంలో జరిగిన సభలో భావోద్వేగ ప్రసంగం చేసిన సునీత.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేశ ప్రజలు కేజ్రీవాల్‌తోనే ఉన్నారని, ఆయన్ను ఎప్పటికీ జైల్లోనే ఉంచలేరన్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ పంపిన సందేశంలోని ఆరు గ్యారంటీలను వెల్లడించారు. "దేశవ్యాప్తంగా కరెంటు కోతలు ఉండవు. పేదలకు ఉచిత విద్యుత్తు అమలు. సమాజంలోని అన్ని వర్గాల వారి కోసం నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి గ్రామంలో మంచి పాఠశాల. ప్రతి గ్రామంలోనూ మొహల్లా క్లినిక్, ప్రతి జిల్లాకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి. స్వామినాథన్ నివేదిక ఆధారంగా రైతుల పంటలకు కనీస మద్దతు ధర. దిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పిస్తాం" అని కేజ్రీవాల్ తన సందేశంలో పేర్కొన్నారు. ఐదేళ్లలో ఈ ఐదు హామీలను నెరవేరుస్తామని చెప్పారు.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

ఆటో బుక్ చేసుకున్న ప్రయాణికుడు..

బిల్లు చూసి గుండె గుబేల్

జనంసాక్షి: మనం ఒక్కోసారి ఆటో లేదా క్యాబ్ బుక్ చేసుకున్నప్పుడు మొదట చూపించిన ఛార్జీకి, ప్రయాణం పూర్తయిన అనంతరం చూపించే రుసుముకు తేడా ఉంటుంది.అదనంగా ఇరవై, ముప్పై రూపాయలు అయినా చెల్లిస్తుంటాము. కాని అదే బిల్లు కోట్లలో వస్తే ఓ ఉబర్ వినియోగదారునికి ఇదే పరిస్థితి ఎదురైంది.అసలేమైందంటే.. నోయిడాకు చెందిన దీపక్ టెంగూరియా ఉబర్ ఆటోను బుక్ చేసుకున్నాడు. ఆ సమయంలో చెల్లించవలసిన మొత్తం రూ.62గా చూపించింది. అనంతరం యాప్‌లో ఏకంగా రూ.7.66కోట్ల బిల్లు చెల్లించాలని నోటిఫికేషన్ వచ్చింది. దీంతో దీపక్ నిర్ఘాంతపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను అతని స్నేహితుడు ఆశిష్ మిశ్రా ఎక్స్‌లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. పోస్టులో అతడు "ఉబర్ ఆటో బుక్ చేసుకున్నందుకు ఆ కంపెనీ నా స్నేహితుడిని గొప్పవాడిని చేసింది. ఈ ఫ్రాంచైజీనే కొనాలనుకుంటున్నాడు. విచిత్రమేంటంటే ట్రిప్ రద్దు కాకపోవడం విశేషం. 62రూపాయలకు ఆటోను బుక్ చేసుకొని మీరు కూడా కోటీశ్వరులుగా మారండి. "అంటూ రాసుకొచ్చారు.కంపెనీ పంపిన బిల్లులో వెయిటింగ్ చార్జిగా రూ.5,99,09189 చూపించగా, ప్రమోషన్ ఖర్చును రద్దుచేశారు.. వీడియోలో ఈ విషయంపై ఆశిష్ స్పందిస్తూ చంద్రయాన్ నుంచి ఆటోను బుక్ చేసినా ఇంత ఖర్చు అయ్యేది కాదంటూ వ్యాఖ్యానించారు. పోస్టు వైరల్ కావడంతో ఉబర్ సంస్థ ఎక్స్ వేదికగా స్పందించింది. దీపక్‌కు క్షమాపణలు తెలిపింది. సమస్యను పరిశీలిస్తున్నామని తమకు కొంత సమయమివ్వాలని, బిల్లును అప్డేట్ చేస్తామని పేర్కొంది. వీడియో నెట్టింట వైరలవ్వడంతో నెటిజన్లు స్పందిస్తూ ప్రమోషన్ డిస్కౌంట్ కింద రూ.75 తగ్గించారు సంతోషపడండి అంటూ చమత్కరిస్తున్నారు.



అప్పుల సంగతి సరే

- మరి ఆస్తులెంతో తెలుసా?
- దేశ ఆర్థికమంత్రి ఆస్తుల చిట్టా..

జనంసాక్షి:కేంద్ర ఆర్థిక మంత్రి 'నిర్మలా సీతారామన్' రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి కావలసినంత డబ్బు తన దగ్గర లేదని ఇప్పటికే పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీ చేయనని, ప్రచారంలో మాత్రం పాల్గొంటానని స్పష్టం చేశారు. ఒక ఆర్థిక మంత్రి దగ్గర డబ్బు లేదు అన్న మాటలు కొందరికి ఆశ్చర్యాన్ని కలిగించినప్పటికీ.. అది నిజమే అని తాజాగా వెల్లడైన కొన్ని విషయాల ద్వారా తెలుస్తోంది.కేంద్ర ఆర్థిక మంత్రికి కొంతవరకు ఆస్తులు ఉన్నప్పటికీ.. అప్పులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. 2022లో రాజ్యసభ సభ్యురాలిగా నామినేషన్ వేసిన సమయంలో ఆమె దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆమె ఆస్తులు, అప్పులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. దీని ప్రకారం ఈమె మొత్తం ఆస్తుల విలువ రూ. 2.53 కోట్లుగా ఉంది.నిర్మలా సీతారామన్‌కు ఉన్న మొత్తం ఆస్తిలో రూ. 1.87 కోట్ల స్థిరాస్థులు, రూ.65.55 లక్షల విలువైన చరాస్తులు ఉన్నట్లు సమాచారం. అప్పు రూ.26.91 లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. 2016లో సీతారామన్ ఆస్తి విలువ రూ. 99.36 లక్షలు కాగా, 2022 నాటికి రూ. 1.7 కోట్లకు పెరిగింది. 2024 నాటికి ఈ ఆస్తి విలువ కొంత వరకు పెరిగి ఉండవచ్చు.2016, 2022 డిక్లరేషన్‌ల ప్రకారం నిర్మలా సీతారామన్‌కు ఒక 'బజాజ్ చేతక్' స్కూటర్ ఉన్నట్లు సమాచారం. 2016లో రూ.7.87 లక్షల విలువైన 315 గ్రాముల బంగారం ఉన్నట్లు పేర్కొన్నారుపెరిగిన ధరల కారణంగా ఆ బంగారం విలువ దాదాపు రెండింతలు పెరిగి రూ.14.49 లక్షలకు చేరుకుంది. ఇప్పటి ధరల ప్రకారం బంగారం విలువ రూ. 19.4 లక్షల నుంచి రూ. 21.18 లక్షల వరకు ఉంటుంది.

అమెరికా వెళ్లేవారికి అలర్ట్

- కొత్త ఫీజులు రేపటి నుంచే..

అమెరికా వెళ్లాలనుకుని వీసా ప్రయత్నాల్లో ఉన్నవారికి షాకింగ్ వార్త ఇది. ఏప్రిల్ 1 నుంచి వలసేతర అమెరికన్ వీసా కోసం వసూలు చేసే ఫీజులో భారీ పెరుగుదల ఉండబోతోంది.వీసా ఫీజు ఒకేసారి దాదాపు మూడు రెట్లు పెరగనుంది. ఈ పెంపు హెచ్-1బీ ఎల్-1 ఈబీ-5 వీసాలకు వర్తిస్తుంది.అమెరికాలో నివసించడానికి వచ్చే భారతీయులు ఎక్కువగా హెచ్-1బీ, ఎల్-1, ఈబీ-5 వీసాలు తీసుకుంటారు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఈ ఫీజుల పెంపుదల జరుగుతోంది. గతంలో 2016లో ఫీజులు పెంచారు. వీసాల పెంపుదల తర్వాత ఏప్రిల్ 1 నుంచి కొత్త ఛార్జీలు వర్తిస్తాయని ఇప్పటికే జారీ చేసిన నోటిఫికేషన్‌లో యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) పేర్కొంది.కొత్త హెచ్1బీ వీసా కోసం దరఖాస్తు చేయాలనుకుంటే, దీని కోసం ఫారమ్ ఎ-129 ఉంటుంది. దీని రుసుము 460 డాలర్లు నుండి 780 డాలర్లకు పెరగనుంది. ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే రూ.38,000 నుంచి రూ.64,000కు పైగా పెరుగుతుంది. ఇది కాకుండా హెచ్1బీ రిజిస్ట్రేషన్ ఫీజు 10 డాలర్లు(రూ. 829) నుంచి 215 డాలర్లు (సుమారు రూ. 17,000) పెరుగుతుంది.ఇక ఎల్-1 వీసా రుసుము ఏప్రిల్ 1 నుంచి మూడు రెట్లు పెరగనుంది. ప్రస్తుతానికి ఇది 460 డాలర్లు ఉంది. ఇది ఏప్రిల్ 1 నుండి 1385 డాలర్లకు పెరుగుతుందని అంచనా. ఎల్-1 అమెరికాలో నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా కేటగిరీ కింద వస్తుంది. కంపెనీలో పనిచేసే ఉద్యోగుల బదిలీ కోసం దీన్ని రూపొందించారు.అలాగే ఈబీ-5 వీసా ఫీజులు కూడా మూడు రెట్లు పెరుగుతాయని భావిస్తున్నారు. ఇది ప్రస్తుతం 3675 డాలర్లు ఉండగా 11160 డాలర్లకు పెరగవచ్చని అంచనా. ఈబీ-5 వీసాను 1990లో యూఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. దీని కింద అధిక ఆదాయ విదేశీ పెట్టుబడిదారులు అమెరికన్ వ్యాపారాలలో కనీసం 5 లక్షల డాలర్ల పెట్టుబడి పెట్టడం ద్వారా వారి కుటుంబాలకు వీసాలు పొందవచ్చు. కనీసం 10 మంది అమెరికన్లు ఉద్యోగాలు పొందగలిగేలా ఈ వ్యాపారం ఉండాలి.

ఘనంగా మంచరామిలో పోచమ్మ తల్లి బోనాల జాతర

- హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, మార్చి 31 (జనంసాక్షి) : మండలంలోని మంచిరాల గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పోతురాజు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని మొక్కలు తీర్చుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పోచమ్మ తల్లి దయ వల్ల నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే విజయరమణారావు అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆషాడపు రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉప్పు సంపత్,రిటైర్డ్ ఏసిపి ఉప్పు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల లింగయ్య,పూరెల్ల సత్తయ్య, పూరెల్ల సంపత్,తమ్మడ వేణి కుమారస్వామి,జీడి కంటి తిరుపతి, వీర తిరుపతి,మధునయ్య తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

సుల్తానాబాద్,మార్చి 31(జనంసాక్షి) : పోచమ్మ తల్లి బోనాల లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు పోచమ్మ తల్లి దయవల్ల మున్సిపల్ ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు.ఆదివారం పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

నిరుపేద కుటుంబం ఆర్థిక సహాయం చేయండి

- అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం
- కొడుకు ఆత్మహత్య తండ్రి మూగవాడు

సుల్తానాబాద్, మార్చి 31 (జనంసాక్షి) : ఆర్థిక ఇబ్బందులు తాళలేక తెచ్చిన అప్పు తీర్చలేక శాస్త్రి నగర్ కు చెందిన వలస శివ సాయి మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు తండ్రి మూగవాడు కావడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో దయనీయమైన దుర్భర పరిస్థితి ఉంది చేతికి అందిన కొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబం బజారున పడింది మానవతావాదులు దాతలు సేవ భావం కలిగిన వారు దాతృత్వంతో ఆ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికంగా సహాయం చేయాలని గ్రామానికి చెందిన పలువురు కోరుతున్నారు రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి మన వంతు ఆర్థిక సహాయం చేసి మానవత దృక్పథాన్ని చాటుకుందాం సెల్ నెంబర్ 9542827123 గల నంబర్ కు ఫోన్ పే గూగుల్ పే చేయగలరని వేడుకుంటున్నాము.

ఉగాది పురస్కారం అందుకున్న యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్

సుల్తానాబాద్, మార్చి 31(జనంసాక్షి) : ఆదివారం పవిత్ర పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైఫ్ వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ లంబోదర కల్చర్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఉగాది నంది అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ గాయకులు ఘంటసాల మనవడు పవన్ గంటసాల చేతుల మీదుగా ఉగాది నంది అవార్డును అందుకున్న తుమ్మ రాజ్ కుమార్ ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నా ఇష్ట దైవమైన వేములవాడ రాజ రాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రం నందు నంది అవార్డుని అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని మా ఇంటికి సాక్షాత్తు 33 వేల దేవతలు వస్తున్నట్లు భావిస్తున్నానని నేను చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని నాకు ఇన్ని రోజులుగా సహకరిస్తూ వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుస్తున్నట్లు తుమ్మ రాజ్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లంబోదర కల్చర్ అకాడమీ అధ్యక్షులు కళా అశోక్ వై వేములవాడ ట్రస్ట్ చైర్మన్ మహేష్ ,దొంపిడి శ్రీనివాస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 31,(జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు నంది కిషన్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరికి పార్టీ కండువా కప్పి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల నుండి ఎన్నో అరాచకాలకు పాల్పడిందన్నారు. గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ వారు చేరడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మతితప్పి మాట్లాడుతున్నాడని ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం పట్ల తీవ్రంగా విమర్శించారు. తిట్టాలంటే తాము కూడా తిట్టవచ్చని, సభ్యత, సంస్కారం మాకు అడ్డు వస్తుందన్నారు. లుచ్చా గాళ్లు అని తిట్టడం పట్ల అది వారి కుటుంబానికి వర్తిస్తుందన్నారు. ఫోన్ టాపింగ్‌లో భార్య భర్తల మాటలు వినడం సిగ్గుచేటని పైగా అది కేటిఆర్ తన గొప్పతనం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆడపడుచూ అని చెప్పుకుంటూ బతుకమ్మకు అంబాసిడర్‌గా చెప్పుకున్న కవిత లిక్కర్ కేసులో చిక్కుకొని అరెస్టు కావడం తలదించుకోవలసిన విషయం అన్నారు. కేటీఆర్ మూలంగా కొంతమంది ఆడపడుచుల జీవితాలు నాశనం అయ్యాయని ఆరోపించారు. ఫోన్ టాపింగ్‌లో జైలుకు కేటీఆర్, కేసీఆర్‌లు వెళ్లక తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త అంటూ తేడా ఉండదన్నారు. ఎక్కడ ఎవరికి అవకాశం వస్తే అక్కడ వారిని సర్దుబాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కొమిరిశెట్టి తిరుపతి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సాహెబ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, కొండాపురం శ్రీనివాసరెడ్డి, నాయకులు గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, చేపూరి రాజేశం, సుధాకర్‌గౌడ్, డాక్టర్ దేవేందర్, సూడిద రాజేందర్, రాజు నాయక్, దత్తాద్రి గౌడ్, కిష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ఎల్లారెడ్డిపేట, మార్చి 31,(జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు అల్మాస్‌పూర్ గ్రామంలో ఆదివారం క్రిస్టియన్‌లు చర్చిలలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు కల్వరి సిలువలో మరణించి మూడవ దినమున పునరుత్తానుడై తిరిగి లేచి ప్రపంచంలో ఉన్న మానవాళికందరికి నిరీక్షణ కలిగించాడని అల్మాస్‌పూర్ గ్రామంలో పాస్టర్ కులేరి కిషోర్ అన్నారు. ప్రపంచంలో ఎవరి సమాధి ఖాళీగా లేదు కానీ, ఏసుక్రీస్తు సమాధి నేటికి కాలిగా దర్శనమిస్తుందని, ఏసుక్రీస్తు మృత్యుంజయుడని చనిపోయి తిరిగి మూడవ దినము లేచి ప్రపంచ మానవాళికి పాప విమోచన కలిగించి రక్షణను ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొర్రి ఇస్సాక్, అనిల్, పరంజ్యోతి, గోవర్ధన్, అశీర్వాదం, అశోక్, హనూక్, వివిధ గ్రామాలలో పాస్టర్లు, క్రైస్తవులు అధిక సంఖ్యలో ఈస్టర్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గౌరవ అధ్యక్షులు రత్నాకర్, అధ్యక్షులు రాజేష్, ఆయా సంఘ కాపరులు స్థానిక సంఘాలతో ప్రభువుని ఆరాధిస్తూ ఈస్టర్ వేడుకలను నిర్వహించి ఈస్టర్ సందేశాలను అందించారు. దేశ ప్రగతిలో, రాష్ట్ర అభివృద్ధిలో క్రైస్తవులు ముందుండాలని, సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఆయా మండలాల సంఘ కాపరులు, ఈస్టర్ శుభకాంక్షలు తెలుపుకున్నారు.

జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

యస్.పి. చందనా దీప్తి

నలగొండ బ్యూరో, మార్చ్ 31,(జనంసాక్షి): జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఏప్రిల్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు, జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని యస్.పి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతి నిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నున్న కృష్ణయ్య సేవలు భావితరానికి ఆదర్శం - ఘనంగా సన్మానం

కల్లూరు మార్చి 31 జనంసాక్షి : క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అది తన చేతలతో నిరూపించి భావితరాలకు ఆదర్శంగా నిలిచిన నున్న కృష్ణయ్య సేవలని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నున్న కృష్ణయ్య పదవి విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఆధ్వర్యంలో నున్న కృష్ణయ్య, కోటేశ్వరమ్మ దంపతులను ఘనంగా పూలమాలలు వేసి శాలవ లు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమా వేశానికి పాఠశాల నూతన ప్రధాన ఉపాధ్యాయులు వాసిరెడ్డి నాగ పద్మ అధ్యక్షతన జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ ఏ పాఠశాలలో పనిచేసిన ఆ పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల క్రమశిక్షణ చదివే లక్ష్యంగా పెట్టుకోవడం కృష్ణయ్యకు వెన్నతో పెట్టిన విద్యని కొనియాడారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించడమే ప్రతి మనిషికి క్రమశిక్షణ ప్రారంభమవుతుందని అన్నారు. తాను క్రమశిక్షణ పాటిస్తూ తోటి ఉపాధ్యాయులు తనతో పాటు క్రమశిక్షణ పాటించాలని చెప్పకుండానే తాను పాటించడంతో తోటి ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణ తో నడిచారు. అదేవిధంగా పిల్లల కూడా క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించటమే తన లక్ష్యంగా పెట్టుకొని పనిచేయటమే నున్నా కృష్ణ య్యకు ఎంతో మంచి పేరు వచ్చిందని పేర్కొన్నారు. ఆయన సేవలు విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచాయని వక్తలు వాసిరెడ్డి నాగ పద్మ, పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, చాంద్ సాహెబ్, యుటిఎఫ్ అ ధ్యక్ష కార్యదర్శులు రాయల నాగేశ్వరరావు, కే విజయ్ కుమార్, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షుడు బోడ నాగు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల కృష్ణయ్య, కే ఫ్రాన్సిస్, పాఠశాల ఉపాధ్యాయులు రాముల నాయక్, సహనాజ్ బేగం, బి రాంబాబు, రాయల బాల యేసు, కృష్ణయ్య కుమారుడు వెంకట క్రాంతి కిరణ్, కుమార్తె డాక్టర్ నున్న కావ్య దేవి, డాక్టర్ చేకూరి మురళి, ఉపా ధ్యాయులు మిత్రులు ఆయన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత కృష్ణయ్య మాట్లాడుతూ విధి నిర్వహణ లో తనకు సహకరించిన ఉపాధ్యాయు లకు విద్యార్థు లకు ఉపాధ్యాయ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగరంగ వైభవంగా కొండండ రామాలయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం

లక్కారం ఆలయ కమిటీ సభ్యులు..

ముత్తారం (జనంసాక్షి): ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలోని శ్రీ కోదండ రావ లయంలో కన్నుల పండుగగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. బహ్మోత్సవా లకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం రోజున మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు ఆవిష్కరించారు. ఏప్రిల్ 5 శుక్రవారం ఉదయం 9గంటలకు విశ్వక్సేవారాధన, పుణ్యహవాయనం, రక్షబం ధనం, స్వామివారి కల్యాణం, అరగోష్ఠి కార్యక్రమాలను పురోహితులు కె.శ్రీనివాస చార్యులు నిర్వహి స్తారని తెలిపారు. ఈ మహోత్సవానికి భక్త జనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృ పకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, చిలువేరి సది , కనవేన కుమార్, కంప మోహన్, దొంతరవేన రాజయ్య, కనవేన రమేష్, కాశిపేట మధునయ్య, బత్తిని ధనుంజయ్, కంప రాకేష్, రామగిరి రాజబాపు, అగ్గిమల్ల కొమురయ్య, మాదాసి రూపేష్, వ దాసి రాకేష్, కనవేన కుమార్, కాశిపేట కుమార్, దొంతరవేన నర్సయ్య, పంజాల నరేష్, కాసిపే ట లింగయ్య తదితరులున్నారు.

10వ తరగతి మూల్యాంకన నిధులను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయాలి

యుఎస్పీసి కరీంనగర్ జిల్లా శాఖ డిమాండ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (జనం సాక్షి) : 2022 సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పేపర్ వాల్యూయేషన్ లో పాల్గొన్న భౌతిక, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు రెమ్యునరేషన్ టిఏ.డి.ఏ డబ్బులు చెల్లించలేదని యుఎస్పిసి కరీంనగర్ జిల్లా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అదే విధంగా 2023 లో పదవ తరగతి పరీక్షలలో వెహికల్ ఇంఛార్జిలకు మూల్యాంకన విధులు నిర్వహించిన తెలుగు, ఆంగ్లం సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు ఇన్విజిలేటర్ నిధులు వారి ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. పలుమార్లు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు చెల్లించడం లేదని యుఎస్పీసి జిల్లా నాయకులు ముల్కల కుమార్, పోరెడ్డి దామోదర్ రెడ్డి, తూముల తిరుపతి లు తెలిపారు. గత రెండు సంవత్సరాల టి.ఎ, డి.ఎ లు పెండింగ్ లో ఉన్నాయని వారు తెలిపారు. ఇటీవలనే గత సంవత్సర పెండింగ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర నాయకులు తెలిపినప్పటికి ఇప్పటి వరకు చెల్లించక పోవడం విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తెలుపుతుందని వెంటనే ఆ పెండింగ్ నిధులను ఉపాధ్యాయుల ఖాతాలలో ఎప్రిల్ 2 లోగా జమ చేయాలని లేనిచో ఏప్రిల్ 3 నుండి జరుగబోయే పదవ తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ యువజన నాయకుడు బెల్లంకొండ దిలీప్ ను పరామర్శించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, మార్చి 31(జనంసాక్షి) : ఖమ్మం నగర బిఆర్ఎస్ యువజన నాయకుడు బెల్లంకొండ దిలీప్ తండ్రి బెల్లంకొండ వెంకన్న ఇటీవలే మృతి చెందాడు. ఆదివారం నగరంలోని త్రీ టౌన్ పిఎస్ఆర్ రోడ్ నందు దిలీప్ నివాసంకు వెళ్లి వారి కుటుంబాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పరామర్శించారు. అనంతరం వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

నవోదయ పాఠశాలకు ఎంపికైన కృష్ణవేణి విద్యార్థులు

రుద్రంగి మార్చి 31(జనంసాక్షి): రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి పాఠశాలలో చదువుతున్న ఐదో తరగతి విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఏకైక జెవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష రాయగా అట్టి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ తెలిపారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ ,పాఠశాల డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి ,ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు .ఈ పరీక్షలో ఎర్రం తనుశ్రీ, ఒద్యారపు హరిణి ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను టెన్నిస్ అభివృద్ధి కొరకు కృషి చేస్తాం

- రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యాక్షుడు అశోక్ కుమార్

అశోక్ కుమార్‌ని సన్మానిస్తున్న క్రీడాకారులు

యైటింక్లయిన్ కాలనీ మార్చి 31 (జనంసాక్షి) : గ్రామీణ క్రీడాకారులను లాన్ టెన్నిస్‌లో మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తానని టెన్నిస్ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యాక్షుడు అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో టెన్నిస్ అభివృద్ధిలో భాగంగా శనివారం రాత్రి రామగుండం-2 ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో ఉన్నటువంటి లాన్ టెన్నిస్ కోర్టును పరిశీలించారు. ఆనంతరం టెన్నిస్ క్రీడాకారులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లాన్ టెన్నిస్‌ను రాష్ట్రమంతా విస్తరించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర టోర్నమెంట్‌లు నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేందుకు ఉన్న సౌకర్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల్లో రోజురోజుకు లాన్ టెన్నిస్ పట్ల మక్కువ చూపుతున్నారని అలాంటి వారిని ప్రోత్సహిస్తామన్నారు. ఆధునాతన సౌకర్యాలతో 8 హర్డ్ కోర్టులు ఉన్న భువనగిరిలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. టెన్నీస్ అభివృద్ధికి అసోసియేషన్ అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పింగిళి శ్రీనివాస్ రెడ్డి, క్రీడాకారులు పెరుమాండ్ల శ్రీనివాస్, వెంకటచంద్రశేఖర్ రెడ్డి, బెక్కం రవీ, మేరుగు శేఖర్, శశిధర్ రెడ్డి, సురేందర్‌లు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు చాట్ల మల్లేశంను ఘనంగా సన్మానించిన ముదిరాజులు

పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్ లో ఆదివారం ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు చాట్ల మల్లేశం ని పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హాజరైన ముత్యాల రాజయ్య ,వైస్ ఎంపీపీ పెద్దపల్లి భూత గడ్డ సంపత్ ,కౌన్సిలర్ తీగల సదయ్య, హనుమంతుని పేట మాజీ సర్పంచ్ కొత్తపల్లి ఎంపీటీసీ సాయి కృష్ణ ,గణబోయిన సాగర్ ,గుర్రాల లింగమూర్తి ,రాగినేడి సొసైటీ అధ్యక్షులు. యాదగిరి శ్రీనివాస్, జాఫర్ గాని పేట సొసైటీ అధ్యక్షులు ముదిరాజు నాయకులు తూడి రవి ,నూనె పరమేష్, దావల్ల శ్రీనివాస్, జక్కుల రాజమౌళి,పిడుగు రాజేశం,సిటీ కేబుల్ సది ,కందుల రాజేందర్,మాతయాడ్స్ సంతోష్ ,భూత గడ్డ అజయ్ ,ఎర్రం సాగర్, సొప్పరి శ్రీకాంత్,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముదిరాజ్ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపిన జిల్లా అధ్యక్షులు చాట్ల మల్లేశం.

రైతు నిరసన దీక్షకు మద్దతు తెలిపిన ముత్తారం మండల నాయకులు

ముత్తారం (జనంసాక్షి): రైతులు పండించిన పంటలకు సాగునీరు లేక ఎండిపోతుతున్నాయి రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల గోడు పట్టించు కోవడంలేదని మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరికంటి చందర్ తో కలసి చేస్తున్న 36 గంటల రైతు నిరసన దీక్ష కార్యక్రమానికి ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైసీపీ సుధాటి రవీందర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు పాల్గొని తమ సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్యాపూర్ మాజీ సర్పంచ్ గాధం స్రవంతి శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు కూరాకుల ఓదెలు, పప్పు చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ మద్దెల దివాకర్ ,ముత్తారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్ చారి మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య నాయకులు దేవునూరి సతీష్ మల్లేష్ రాగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్లు

సుల్తానాబాద్, మార్చి 31(జనంసాక్షి) : ఏసుక్రీస్తు మరణించి సమాధి చేసిన మూడు రోజులకు తిరిగి లేచిన ఈస్టర్ డే వేడుకలను సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని చర్చలతో పాటు బేతేల్ గాస్పల్ చర్చ్ లో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చర్చి పాస్టర్ లూకాస్ ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు మరణించిన తర్వాత తిరిగి లేచిన పునరుత్థాన దినం వేడుక గురించి వివరించారు క్రైస్తవులు సంప్రదాయబద్ధంగా ఉదయం నాలుగు గంటల నుండి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పలు కార్యక్రమాల్లో చర్చి పాస్టర్లు బిషప్ జిజే ఐజాక్ ,డానియల్ ,న్యాతరి ప్రకాష్ ,ఏలియా తో పాటు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

తడబడిన సన్‌రైజర్స్

గుజరాత్ టైటన్స్ చేతిలో మరో ఓటమి

సుదర్శన్, మిల్లర్ వీరబాదుడు..

- 163 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలో ఛేదించిన టైటాన్స్
- అన్ని రంగాల్లో విఫలమైన సన్ రైజర్స్

ఐపీఎల్ 2024లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చిత్తుగా ఓడింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో అదరగొట్టిన అతిథ్య జట్టు గుజరాత్ టైటాన్స్ ఆల్ రౌండ్ షోతో సన్‌రైజర్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. హైదరాబాద్ విసిరిన 163 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ సునాయసంగా చేధించింది. ఆ జట్టు బ్యాటర్లు సాయి సుదర్శన్(44), డేవిడ్ మిల్లర్(44), శుభ్‌మన్ గిల్(36) చెలరేగారు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో 277 పరుగుల భారీ స్కోర్ సాధించిన హైదరాబాద్ బ్యాటర్లు ఈ సారి మాత్రం తేలిపోయారు. గుజరాత్ బౌలర్లు కట్టడి చేయడంతో సన్‌రైజర్స్ 162/8 పరుగులు మాత్రమే చేసింది. సీనియర్ బౌలర్ మోహిత్ శర్మ(3/25) హైదరాబాద్‌ను కట్టడి చేశాడు. ఈ సీజన్లో గుజరాత్‌కు ఇది రెండో విజయం.

ఆదుకున్న సమద్, షాబాజ్

"ఆ తర్వాతి ఓవర్‌లోనే మాక్రమ్(17)ను ఉమేష్ యాదవ్ ఔట్ చేశాడు. రషీద్ ఖాన్ సూపర్ క్యాచ్‌తో మాక్రమ్ ఔట్ అయ్యాడు. దీంతో 114 పరుగులకే సన్‌రైజర్స్ సగం వికెట్లు కోల్పో యింది. ఇలాంటి సమయంలో సన్‌రైజర్స్‌ను షాబాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్ ఆదుకున్నారు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 28 బంతుల్లో 45 పరుగులు జోడించార్రె. దీంతో సన్‌రైజర్స్ స్కోర్ 150 పరుగులు దాటింది. ధాటిగా ఆడిన సమద్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే ఇన్నింగ్స్ చివరి ఓవర్లో షాబాజ్ అహ్మద్(22), వాషింగ్టన్ సుందర్‌ను మోహిత్ శర్మ వరుస బంతుల్లో ఔట్ చేశాడు. సుందర్ డకౌట్ అయ్యాడు. 3 ఫోర్లు, ఒక సిక్సులతో 15 బంతుల్లో 30 పరుగులు చేసిన అబ్దుల్ సమద్ ఇన్నింగ్స్ చివరి బంతికి రనౌట్ అయ్యాడు. దీంతో చివరి ఓవర్లో 3 పరుగులు మాత్రమే రాగా 3 వికెట్లు పడ్డాయి. గుజరాత్ బౌలర్లలో మోహిత్ శర్మ 3 వికెట్లతో చెలరేగాడు. అజ్మతుల్లా, ఉమేష్ యాదవ్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీశారు.

ఐపీఎల్ చరిత్రలోనే రికార్డ్ స్కోర్‌తో చరిత్ర సృష్టించిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు షాక్ తగిలింది. సొంతమైదానంలో గుజరాత్ టైటాన్స్ జోరుముందు కమిన్స్ సేన నిలవలేకపోయింది. బ్యాటర్లు పోరాడగలిగే స్కోర్ అందించినా పసలేని బౌలింగ్‌తో ఆరెంజ్ ఆర్మీ రెండో ఓటమి మూటగట్టుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో చిత్తుగా ఓడిన గుజరాత్ ఆదివారం జులు విదిల్చింది. ఇంపాక్ట్ ప్లేయర్ సాయి సుదర్శన్(45), డేవిడ్ మిల్లర్(44 నాటౌట్), శుభ్‌మన్ గిల్(36)లు కీలక ఇన్నింగ్స్ ఆడగా.. విజయ్ శంకర్(14 నాటౌట్) సుడిగాలిలా విరుచుకుపడ్డాడు. దాంతో, గుజరాత్ ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 162 పరుగుల ఛేదనలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (36), వృద్ధిమన్ సాహాలు(25)లు ధనాధన్ ఆడారు. అచ్చొచ్చిన మైదానంలో గిల్ మరింత ప్రమాదకరంగా కనిపించాడు. ఇద్దరూ తొలి వికెట్‌కు 36 పరుగులు జోడించారు. ఆ తర్వాత కాసేపటికే గిల్‌ను మయాంక్ బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత సాయి సుదర్శన్ తన బ్యాటింగ్ షోతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చాడు. విధ్వంసక హిట్టర్ మిల్లర్‌తో కలిసి 50 ప్లస్ స్కోర్ చేశాడు. సుదర్వన్ వెనుదిరిగాక వచ్చిన విజయ్ శంకర్, మిల్లర్‌తో కలిసి లాంఛనం ముగించాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో 34 పరుగులకే మయాంక్(16) ఔటైనా.. అభిషేక్ జతగా హెడ్(19) దంచాడు. దాంతో, పవర్ ప్లేలోనే కమిన్స్ సేన వికెట్ నష్టానికి 56 రన్స్ చేసింది. ఆ తర్వాత నూర్ అహ్మద్ సూపర్ డెలివరీతో హెడ్‌ను బౌల్డ్ చేశాడు. అక్కడితో వికెట్ల పతనం మొదలైంది. కమిన్స్ సేనకు షాక్ తగిలింది. విధ్వంసక ఆటగాళు అభిషేక్ శర్మ(28), మర్క్‌రమ్(17), క్లాసెన్(24)లు భారీ స్కోర్ చేయలేక పోయారు. చివర్లో కుర్రాళ్లు అబ్దుల్ సమద్(29 నాటౌట్), షహాబాజ్ అహ్మద్(22)లు విరుచుకుపడడంతో హైదరాబాద్ ఆ మాత్రం స్కోర్ చేయ గలిగింది. గుజరాత్ బౌలర్లలో మోహిత్ శర్మ మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ పోరులో ఏ దశలోనూ సన్ రైజర్స్ కు గెలుపు అవకాశాలు కనిపించలేదు. సన్ రైజర్స్ బౌలర్లలో షాబాజ్ అహ్మద్ 1, మయాంక్ మార్కండే 1, కమిన్స్ 1 వికెట్ తీశారు. భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కట్, వాషింగ్టన్ సుందర్ ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ ను ఏప్రిల్ 5న చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడనుంది.

సన్‌రైజర్స్‌ను దెబ్బ తీసిన అఫ్ఘాన్ బౌలర్లు

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అజ్మతుల్లా ఒమర్జాయ్ వేసిన ఐదో ఓవర్‌లో ఓపెనర్ మయాంక్ అగర్వాల్(16) వికెట్ కోల్పో యింది. కాసేపటి తర్వాత మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్(19)ను స్పిన్నర్ నూర్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో 58 పరుగులకు హైదరాబాద్ జట్టు ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. అనంతరం మాక్రమ్‌తో కలిసి అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అయితే అభిషేక్ శర్మను 10వ ఓవర్‌లో సీనియర్ మోహిత్ శర్మ ఔట్ చేశాడు. 2 ఫోర్లు, 2 సిక్సులతో 20 బంతుల్లో అభిషేక్ శర్మ 29 పరుగులు చేశాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన క్లాసెన్ తన ఇన్నింగ్స్‌ను ధాటిగా ప్రారంభించాడు. ఈ క్రమంలో మాక్రమ్‌తో కలిసి జట్టు స్కోర్‌ను 100 పరుగులు దాటించాడు. అయితే ధాటిగా ఆడుతున్న క్లాసెన్‌ను 14వ ఓవర్‌లో స్పిన్నర్ రషీద్ ఖాన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఒక ఫోర్, 2 సిక్సులతో క్లాసెన్ 13 బంతుల్లో 24 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ కీలక బ్యాటర్లైనా మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, క్లాసెన్‌ను అఫ్ఘానిస్థాన్ బౌలర్లు అజ్మతుల్లా ఒమర్జాయ్, నూర్ అహ్మద్, రషీద్ ఖాన్ తీయడం గమనార్హం.

కోహ్లీ-గంభీర్ కలిసిపోయారు

ఉప్పునిప్పులా ఉండే విరాట్ కోహ్లీ, గౌతం గంభీర్ కలిసిపోయారు. ఇద్దరూ చేతులు కలుపుకొని మనసారా మాట్లాడుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కాగా, ఢిల్లీ పోలీసులు కూడా దీనిని ఉపయోగించుకున్నారు. ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం బెంగళూరు (ఆర్సీబీ)-కోల్‌కతా (కేకేఆర్) మధ్య బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో వీరిద్దరూ చేతులు కలుపుకొని ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.
16వ ఓవర్ ముగిశాక స్ట్రాటజిక్ టైమ్ అవుట్ సమయంలో ఇద్దరూ కలుసుకున్నారు. ఇద్దరూ చేతులు కలుపుకొని హగ్ చేసుకున్నారు. నవ్వుతూ కాసేపు ముచ్చటించుకున్నారు. గత సీజన్‌లో కలబడిన ఇద్దరూ ఇప్పుడిలా చేతులు కలుపుకొని ఆప్యాయంగా మాట్లాడుకోవడం చూసి స్టేడియంలోని ప్రేక్షకులే కాదు.. టీవీలో మ్యాచ్‌ను వీక్షిస్తున్నవారు కూడా పొంగిపోయారు. ఇప్పుడీ వీడియోను ఢిల్లీ పోలీసులు చక్కగా ఉపయోగించు కున్నారు. వివాదాల పరిష్కారం విషయంలో ఈ వీడియోను ఉపయోగించుకుని అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. ఈ వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో షేర్ చేసిన పోలీసులు.. గొడవ జరిగిందా? 112కు కాల్ చేయండి. గొడవను పరిష్కరించుకోండి. ఏ గొడవ అయినా విరాట్ (కోహ్లీ), గంభీర్ అంత పెద్దదేం కాదు. పరిష్కరించలేనంత తీవ్రమైనది కాదు.. అని ఆ వీడియోకు క్యాప్షన్ తగిలించారు.

ఐపీఎల్‌కు హసరంగ దూరం

ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు షాకింగ్ న్యూస్. స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ రాకకోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది అరెంజ్ అభిమానులకు నిరాశే మిగిలింది. అతడు మెగా టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. బంగ్లాదేశ్ పర్యటనలో గాయపడిన ఈ మిస్టరీ స్పిన్నర్ ఇంకా కోలుకోలేదు. దాంతో, అతడు ఐపీఎల్ 17వ సీజన్ కు అందుబాటులో ఉండడని ఆదివారం శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. 'ఐపీఎల్ టోర్నీలో హసరంగా ఆడడం లేదు. అతడు త్వరలోనే కాలి మడిమ నిపుణుల (పొడియాట్రిస్ట్)ను కలిసి చికిత్స చేయించుకోనున్నాడు. అనంతరం కొన్నిరోజులు పునరావాసంలో ఉంటాడు' అని శ్రీలంక క్రికెట్ సీఈఓ అష్లే డిసిల్వా వెల్లడించాడు. మెరుగైన వైద్య కోసం త్వరలోనే హసరంగా దుబాయ్‌కు వెళ్లనున్నాడు.

ఐపీఎల్ 16వ సీజన్‌లో హసరంగ అదరగొట్టాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన అతడు ఏకంగా 26 వికెట్లు పడగొట్టాడు. అయితే.. మినీ వేలానికి ముందు ఆశ్చర్యంగా ఆర్సీబీ హసరంగను వదిలేసింది. దాంతో, దుబాయ్‌లో జరిగిన వేలంలో హైదరాబాద్ రూ.1.5 కోట్లకు అతడిని కొన్నది. పదిహేడో సీజన్‌లో హసరంగ తమ ప్రధాన అస్త్రం అవుతాడని హైదరాబాద్ మేనేజ్‌మెంట్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. అయితే.. గాయం కారణంగా అతడు టోర్నీ నుంచి వైదొలగడంతో స్పెషలిస్ట్ స్పిన్నర్ లోటుతోనే కమిన్స్ సేన అన్ని మ్యాచ్‌లు ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. హసరంగా స్థానంలో ఎవరిని తీసుకుంటారు? అనేది ఆరెంజ్ ఆర్మీ ఇంకా వెల్లడించలేదు.

పాకిస్థాన్‌కు పెద్ద దిక్కు బాబరే..

పాకిస్థాన్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజాం మళ్లీ సారథిగా ఎంపికయ్యాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో దంచికొట్టిన అతడు త్వరలోనే వన్డే, టీ 20 సారథిగా పగ్గాలు చేపట్టనున్నాడు. టీ20 వరల్డ్ కప్ సమీపిస్తున్నందున జట్టును గాడిలో పెట్టగల సమర్థుడు బాబరే అని పాక్ క్రికెట్ బోర్డు, సెలెక్షన్ కమిటీ తీర్మానించాయి. ఊహించినట్టుగానే బాబర్ మళ్లీ సారథిగా ఎంపికవ్వడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కెప్టెన్‌గా మళ్లీ ఎంపికైన బాబర్ ఆదివారం పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని మర్యాద పూర్వకంగా కలిశాడు. పీసీబీ ఎక్స్ ఖాతాలో పెట్టిన ఆ వీడియో వైరల్ అవుతోంది.

వరల్డ్ కప్ ఓటమికి..

వన్డే వరల్డ్ కప్‌లో జట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ బాబర్ కెప్టెన్‌గా వైదొలిగాడు. దాంతో షాన్ మసూద్, షాహీన్ ఆఫ్రిదీలను పీసీబీ కొత్త కెప్టెన్‌లుగా నియమించింది. అయితే.. వీళ్లిద్దరూ జట్టును గెలుపు బాట పట్టించలేకపోయారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలో పాక్ దారుణంగా ఓడింది. దాంతో, త్వరలో వెస్టిండీస్, అమెరికాలో జరిగే టీ20 వరల్డ్ కప్ టోర్నీలో జట్టును నడిపించే సమర్థుడైన నాయకుడి కోసం పీసీబీ అన్వేషించింది. ఇలాంటి పరిస్థితుల్లో కెప్టెన్‌గా ఎన్నో విజయాలు అందించిన బాబర్‌కే మళ్లీ పగ్గాలు అప్పగించాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భావించింది. దాంతో, నాలుగు నెలల్లోనే బాబర్ వైట్ బాల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

మూసీ హైడ్రాలిక్స్ మోడల్స్ టెండర్ గడువు పొడిగింపు

సిటీబ్యూరో, మార్చి 31 (జనం సాక్షి) : మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా హైడ్రాలిక్స్ మోడల్స్ రూపకల్పన కోసం పిలిచిన టెండర్ గడువు ఏప్రిల్ 6 వరకు పొడిగించారు. నగరం మధ్యలోంచి పారుతున్న మూసీ నది మురికి నీటి కూపంగా మారింది. దీన్ని పూర్తి స్థాయిలో సుందరీకరణ చేసేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్)ను ఏర్పాటు చేసింది. తాజాగా రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొంది. 3 ఏళ్లలోనే దీని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా గండిపేట, హిమాయత్‌సాగర్‌ల నుంచి ప్రారంభమయ్యే నదుల ప్రవాహ ప్రాంతాలను సమగ్రంగా అధ్యయనం చేసి అవసరమైన నివేదికలను రూపొందించేందుకు 'సిమ్యులేషన్ మోడల్ ఫర్ హైడ్రాలిక్స్'పేరుతో టెండర్లను పిలిచింది. అనుభవం కలిగిన కన్సలెంట్ల ఎంపిక కోసం టెండర్లను ఏప్రిల్ 6 వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు.

విస్తృతంగా తనిఖీలు.. రూ. 25.66లక్షల నగదు సీజ్

సిటీబ్యూరో, మార్చి 31 (జనం సాక్షి) : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.25.66 లక్షల నగదు, రూ.56.39 లక్షల విలువ గల ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. 7 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు చెప్పారు. 74 ఆయు లైసెన్స్‌లను డిపాజిట్ చేశారని, 2138 మంది వద్ద లైసెన్స్ ఉన్న ఆయుదాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు. 17,112 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని సీజ్ చేయగా నలుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎంసీసీ అమలులో భాగంగా ఇప్పటి వరకు 1545 వాల్ రైటింగ్, 5838 పోస్టర్లు, 6937 బ్యానర్లు, 5645 ఇతర మొత్తం 19,997 ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి తొలగించినట్లు ఎన్నికల అధికారి చెప్పారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని కూడా గెలిపించాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సుధీర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రానిచ్చేది లేదు

ఎల్బీనగర్, మార్చి 31 (జనం సాక్షి) :

వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ , టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళు ్తందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టిపి చేసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కి గౌడ్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని వారికి కూడా త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు . తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసే ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలందించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు,, చల్లా నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు మంత్రి తుమ్మల నాగేశ్వరావు , మధు యాస్కి గౌడ్ సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి, కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదాశివుడు, బుద్ధ సత్యనారాయణ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, గోపాల్ ముదిరాజ్, మంజుల తదితర నాయకులు హాజరయ్యారు.

మాదిగలను మోసం చేస్తున్న కడియం శ్రీహరి : వంగపల్లి శ్రీనివాస్

విద్యానగర్, మార్చి 31 (జనం సాక్షి) :
కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల్లో ఒకడిగా చెప్పుకుంటూ రాజకీయంగా లబ్ధి పొందుతున్న కడియం శ్రీహరి అసలు కులం ఏంటో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మాదిగ నేతలను కాదని కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇస్తే.. కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కడియం శ్రీహరి మాదిగలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి కులం విషయంలో మొదటి నుంచి సందేహాలు ఉన్నాయని వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. 30 సంవత్సరాలుగా మాదిగనని చెప్పుకున్న కడియం బీఆర్ఎస్‌లో చేరినప్పుడు బైండ్ల కులంగా చెప్పుకున్నారని అన్నారు. బైండ్ల కులం మాదిగలలో ఉప కులం అయినప్పటికీ మాదిగ కులంగా చెప్పుకొని తమ జాతి నేతల అవకాశాలకు అడ్డుతగిలారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో మోత్కుపల్లి నర్సింహులు ఎదగకుండా కడియం శ్రీహరి కుట్రలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తాటికొండ రాజయ్య ఎదగకుండా, మంత్రి పదవి పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. మాదిగలను కాదని స్టేషన్ ఘన్ పూర్ టికెట్‌ను బీఆర్ఎస్ కడియం శ్రీహరికి ఇస్తే.. గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరారని మండిపడ్డారు. ఇప్పుడు తన బిడ్డ కావ్యకు కాంగ్రెస్ నుంచి ఎంపీ టికెట్ ఇప్పించుకోవడానికి మాదిగలకు టికెట్ దక్కకుండా అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏనాడు తెలంగాణ ఉద్యమంలో గానీ, మాదిగ దండోరా ఉద్యమం లో గానీ పాల్గొనని కడియం కావ్యకు వరంగల్ ఎంపి టికెట్ ఎలా ఇస్తారని వంగపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆంధ్రాకు చెందిన ముస్లింను వివాహం చేసుకున్న కడియం కావ్యకు తెలంగాణతో ఏం పని అని ఆయన ప్రశ్నించారు. అసలైన మాదిగలు మోతుకుపల్లి నర్సింహులు, ఆరూరి రమేశ్, పసునూరి దయాకర్ వంటి వారి అవకాశాలను కొల్లగొట్టి, మాదిగలను మోసం చేసిన చరిత్ర కడియం శ్రీహరిదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డికి మాదిగల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వరంగల్ టికెట్ మాదిగలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి, నాగర్ కర్నూల్ టికెట్ల విషయంలో అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు టికెట్ ఇవ్వకుండా ఎలా తిరుగుతారో చూస్తామని హెచ్చరించారు. కడియం కావ్యకు టికెట్ ఇస్తే రేవంత్‌రెడ్డి మాదిగల ద్రోహిగా నిలిచిపోతారని అన్నారు. మాదిగలను విస్మరిస్తే చంద్రబాబుకు ఏ గతి పట్టిందో భవిష్యత్తులో రేవంత్‌కు అదేగతి పడుతుందని హెచ్చరించారు. మాదిగలకు అన్యాయం చేస్తే తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కృష్ణారావు

**కేప

ప్రతి ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం ప్రకటించాలి

● మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

సూర్యాపేట ప్రతినిధి, మార్చి 31 (జనంసాక్షి) : ఎండిపోయిన పంటలకు ప్రతి ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ నష్టపరిహారం ఇచ్చేదాకా వేటాడుతాం.. వెంటాడుతాం.. ధర్నాలు చేస్తామని చెప్పారు. అవసరమైతే ఎక్కడికక్కడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీస్తామని స్పష్టం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని పలు మండలాలలో నీళ్లందక ఎండిపోయిన పంటలను కేసీఆర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఒకప్పుడు పంటలు నష్టపోతే కేంద్రానికి నివేదిక పంపించాల్సి ఉండేది.. మూడు నెలల తర్వాత అధికారులు వచ్చి పరిశీలించి.. రిపోర్టు రాయాలి.. అయినా రైతులకు పరిహారం అందే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. అందుకే ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పద్ధతిని మార్చేశా అని తెలిపారు. భయంకరమైన రాళ్ల వాన పడి మహబూబాబాద్, ఖమ్మం, ఇలా చాలా జిల్లాల్లో పంట నష్టం జరిగితే స్వయంగా వెళ్లి పరిశీలించిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడప్పుడే రైతులు బలపడుతున్నరు కాబట్టి వాళ్ల పరిస్థితి దిగజారవద్దని.. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం ఇచ్చా అని తెలిపారు. నష్టపోయిన ఆ పొలంలోనే నిల్చుండి ప్రకటించడమే కాకుండా.. ఐదారు రోజుల్లోనే నష్టపరిహారం అందించానని అన్నారు. ఆనాడు దాదాపు 500 కోట్లను రైతులకు అందించామని చెప్పారు. అదే ఇవాళ రాళ్ల వాన పడితే అడిగే దిక్కులేదని మండిపడ్డారు. అకాల వర్షాలు పడి సుమారు లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోతే దాని గురించి మాట్లాడే దిక్కే లేదని అన్నారు. ఓ ఎమ్మెల్యే పోడు.. మంత్రి పోడు.. ముఖ్యమంత్రికి అయితే ఢిల్లీ యాత్రలతోనే సరిపోతుందని

ఎద్దేవా చేశారు. ఏదేమైనా సరే.. రణరంగమైనా సరే.. ఈ ప్రభుత్వం మెడలు వంచి పరిహారం ఇప్పిస్తామని చెప్పారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయిన నాడు కూడా రూ.470 కోట్ల బకాయిలు పెట్టిపోతే.. మేం ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని తెలిపారు. అదే ఈనాడు తాము ఏ బకాయిలు పెట్టలేదని అన్నారు. 50 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పరిపాలనలో ఏనాడు ఇవ్వని 10వేలు నష్టపరిహారం అందిస్తే.. ఆనాడు దాన్ని ఎకసెకం చేసి మాట్లాడారని మండిపడ్డారు. 10 వేలు ఏమూల సరిపోద్ది.. 20 వేలు ఇవ్వాలని ఆనాడు కాంగ్రెస్ నాయకులు అన్న మాటలను గుర్తు చేశారు. మరి ఇవాళ ఏడ పడుకున్నరని నిలదీశారు. గుడ్డి గుర్రాల పళ్లు తోముతున్నరా.. వీళ్లు రైతులు కాదా.. ప్రజలు కాదా.. వీళ్ల గురించి పట్టింపు లేదా.. అని మండిపడ్డారు. ప్రజల తరఫున మాట్లాడేటోళ్లు లేరని అనుకుంటున్నారా.. ఒక మహాసముద్రం అంత బీఆర్ఎస్ పార్టీ ఉంది.. ఊరుకోదని హెచ్చరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వందకు వంద శాతం రైతుల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పంటలను మీరే ఎండబెట్టిర్రు కాబట్టి.. ప్రభుత్వ అసమర్థత వల్లే ఎండిపోయినయి కాబట్టి నష్టపరిహారం ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చి ఎన్యుమరేట్ చేయాలని సూచించారు. ఏ జిల్లాల్లో ఏ మండలంలో ఏ గ్రామంలో ఏ రైతు పంట ఎంత ఎండిపోయిందనే లెక్కలు తీయాలని అన్నారు. ధరలు అన్నీ పెరిగినయ్ కాబట్టి.. ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిహారం ఇచ్చే దాకా వేటాడుతాం.. వెంటాడుతాం.. ధర్నాలు చేస్తామని తెలిపారు. ఎక్కడికక్కడ మీ మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీస్తామని అన్నారు.. ప్రజాస్వామ్యంలో అడిగే హక్కు మాకు ఉంటది కాబట్టి.. ప్రధాన ప్రతిపక్షంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతు మేమే అని తెలిపారు. మీరు ఒకర్నో.. ఇద్దర్నో గుంజుకుని ఓహో అహో అని సంకలు గుద్దుకోవచ్చు. అది చిల్లర రాజకీయ స్టంట్. ప్రజల సమస్యల ముందు, ప్రజల బాధ ముందు.. ఎండిపోయిన పంటల ముందు చిల్లర రాజకీయాలు చేయడం కాదని అన్నారు. ఎండిన ప్రతి ఎకరాన్ని మీరు ఎన్యుమరేట్ చేయించాలని సూచించారు. బీఆర్ఎస్ దళాలు తిరుగుతున్నాయని.. కచ్చితంగా లెక్కలు తీస్తామన్నారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

● మాజీ సీఎం కేసీఆర్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) : రాష్ట్రంలో కరువు పరిస్థితులకు అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని పలు మండలాలలో పర్యటించిన అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇది వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ తెచ్చిన కరువని మండిపడ్డారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి, విద్యుత్ లో వోల్టేజ్ సరఫరాకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ముందు ఎనిమిదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రహ్మాండంగా కరెంటు ఇచ్చామని, ఎనిమిదేండ్లు ఇచ్చిన కరెంటు ఇప్పుడెట్ల మాయమైందని ప్రశ్నించారు. మేం పదేండ్లు రైతులను మేం బ్రహ్మాండంగా చూసుకున్నం... ఇప్పుడు వాళ్ల కండ్ల పొంటి నీళ్లు వస్తుంటే ఎట్ల చూడాలె... వాళ్లు బాధలు పడుతుంటే చూసి ఎట్ల ఊకోవాలె... ఇప్పుడే ఇట్లుంటే ముందుముందు ఎట్లుంటదని రైతులు భయాందోళన చెందుతున్నరు... అందుకే వాళ్లపక్షాన మేం నిలబడ్డామని అన్నారు. గత డిసెంబర్ 9న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తమన్నరు. డిసెంబర్ 9 పొయ్యి ఎన్నాళ్లయ్యింది.. ముఖ్యమంత్రి ఎక్కడున్నరు.. మీరు దొంగ హామీలు ఇచ్చి తప్పించుకోలేరు. మేం వెంటపడి తరుముతం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక ఇడిసిపెట్టేది లేదని అన్నారు. బ్యాంకులోళ్లు రైతుల ముక్కుపిండి రుణాలు వసూలు చేస్తున్నరు. మీకు బాధ లేదా.. కనీసం రైతుల దుస్థితి గురించి ఆలోచనైనా చేస్తున్నరా.. రైతుల పక్షాన ఎవడు మాట్లాడెటోడు లేడు, అడిగేటోడు లేడని మీరు అనుకుంటున్నరా అని నిలదీశారు. నేను రైతులకు చేతులెత్తి దండం పెట్టి చెబుతున్నా. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోవద్దని, మీ కోసం బీఆర్ఎస్ పార్టీ ఉందని, ప్రధాన ప్రతిపక్షంగా మీరు మాకు బాధ్యత ఇచ్చారు. కానీ ఎమ్మటే మాట్లాడితే ఓర్వ లేని తనం అంటరని ఓపిక పట్టిన.. ఇప్పుడు నాలుగో నెల వచ్చింది. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నయ్ కాబట్టి చూస్తూ ఊరుకోలేక వచ్చిన అన్నారు. అదేవిధంగా వాగ్దానాలు ఎగవెడితే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మీరు వాగ్దానాలను ఎగవెట్టి ఊరేగుదాం అనుకుంటున్నరా.. వాగ్దానాలు ఎగవెడితే నిద్ర గూడ పోనియ్యం చెప్తున్నా అని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ, పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, మధుసూదనా చారి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, రవీంద్ర కుమార్, చిరుమర్తి లింగయ్య, తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, పార్టీ భువనగిరి, నల్లగొండ ఎంపీ అభ్యర్థులు మల్లేష్, కృష్ణారెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి జీడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవం

హైదరాబాద్, మార్చి 31 (జనంసాక్షి) : 1921, మార్చ్ 31, ఏప్రిల్1వ తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ విజయవాడలోని గాంధీనగర్ ప్రాంగణంలో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహా సభలలో మన ఆంధ్రుడు పింగళి వెంకయ్య తయారు చేసిన జండా గాంధీ సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించబడి నేటికీ దేశ దేశాలలో భారత దేశ గౌరవాన్ని చాటుతున్న మన జాతీయ జండా 103 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 'నేడు పురన్ శాంతి షీలా హామ్స్ అపార్ట్మెంట్స్' ఆవరణలో 103 వ "జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవం' జరుపుకున్నారు. పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్' హైదరాబాద్, 'సీత అల్ ఇండియా రీసెర్చ్ అండ్ సోషల్ సర్వీసెస్' న్యూ ఢిల్లీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త భారతీయం సత్యవాణి, అతిథులు శాస్త్రి, పిల్లి బాలాజీ, సుందర్ రావు, రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి పింగళి వెంకయ్య పటానికి పూలమాల అర్పించారు. గౌరవ అతిధిల ప్రస్థానం కార్యక్రమమునకు వన్నె తెచ్చింది. పలువురు మన జాతీయ జండా ఆవిర్భావం గురించి, పింగళి వెంకయ్య గురించి మాట్లాడారు. సన్మానితుల సమక్షంలో కార్యక్రమం చాలా ఘనంగా జరిగిందని 'సీత అల్ ఇండియా రీసెర్చ్ అండ్ సోషల్ సర్వీసెస్' అధ్యక్షురాలు లంక సీత తెలియ జేశారు. చిన్నారుల పాడిన దేశభక్తి గీతాలు సభ్యులను ముగ్ధులు చేశాయి. జాతీయ గీతాన్ని ఆలపించడంతో కార్యక్రమం ముగిసింది.

ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగిన
రాష్ట్రంలో ఈ దుస్థితి ఎందుకు?

● ● మాజీ సీఎం కేసీఆర్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఎదిగిందని, ఇప్పుడు సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతు న్నాయని, అనతి కాలంలోనే రాష్ట్రంలో ఈ దుస్థితి ఎందుకొచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. ఆదివారం జనగామ, సూర్యాపేట జిల్లాల్లోని వివిధ మండలాల్లో పర్యటించిన ఆయన.. సూర్యాపేట ప్రెస్‌మీట్ నిర్వహించి మీడియాతో మాట్లాడారు. జనగామ జిల్లాలో, కొంతమేరకు బస్సులో ప్రయాణిస్తూ యాదాద్రి జిల్లాలో, అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో ఎండిపోయిన పంట పొలాలను మా బృందం పరిశీలించింది. చాలాచోట్ల రైతులు కన్నీరుమున్నీరై విలపించిన్రు. మేం పెట్టుబడులు పెట్టి నష్టపోయినం, మాకు తగిన పరిహారం ఇప్పించాలని వేడుకున్నరు. ప్రభుత్వం ముందుగా నీళ్లు ఇస్తమని చెప్పింది కాబట్టి తాము పంటలు వేశామని, కానీ తీరా పంటలు వేసిన తర్వాత నీళ్లు ఇవ్వకపోవడంతో నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతులు వాపోయిన్రు' అని తెలిపారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటదనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని స్పష్టమైన విధానాలు తీసుకుని చర్యలు చేపట్టిందని తెలిపారు. ఒకటి రైతులకు అనేక పద్ధతుల ద్వారా నీరు సరఫరా చేయడం, రెండోది రైతుబంధు కార్యక్రమం ద్వారా రైతులకు సమయానికి పెట్టుబడి సాయం ఇవ్వడం. మూడోది సాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందజేయడం, నాలుగోది ప్రభుత్వమే రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేయడం, ఐదోది రైతులకు అనుకోనిది ఏదైనా సంభవిస్తే రైతుబీమా అందజేయడం. ఈ విధంగా అద్భుతమైన విధానాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ, పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, మధుసూదనా చారి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, రవీంద్ర కుమార్, చిరుమర్తి లింగయ్య, తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, భువనగిరి ఎంపీ అభ్యర్థి మల్లేష్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి జీడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

మా సేవలు గుర్తించి క్రమబద్ధీకరించండి

మేడిపల్లి, మార్చి 31 (జనంసాక్షి) : ఎన్‌హెచ్ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వం లక్ష్మారెడ్డి గౌరవ ముఖ్యమంత్రివర్యులు అనముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్చం ఇచ్చి రిప్రజెంటేషన్ ఇచ్చారు. ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎంలో 20 సంవత్సరాల నుంచి వైద్య రంగంలో అన్ని రకాల సేవలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తుందని మాట ఇచ్చి తప్పారన్నారు. ఈ ప్రభుత్వంలోనైన మా సేవలను గుర్తించి మమ్మల్ని క్రమబద్ధీకరించాలని కోరారు. అలాగే సాలరీస్ ఈమధ్య టైం కు రావడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలన్నీ తమ దృష్టిలో ఉన్నాయని, త్వరలోనే దీనికి పరిష్కారం ఆలోచిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఎన్ఎంలు ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

మోడల్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి

● మార్కెట్ లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, మార్చి 31 (జనంసాక్షి) : మోడల్ మార్కెట్ తో చిరు వ్యాపారులకు ఉపాధి లభిస్తుందని, మార్కెట్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించారు. కూరగాయల విక్రయ దారులతో మాట్లాడి వ్యాపారం తీరుతెన్నులపై అడిగి తెలుసుకున్నారు. ఆశించిన మేర గిట్టుబాటు కావడం లేదని కూరగాయల అమ్మకం దారులు ఎమ్మెల్యేకు తెలిపారు. మోడల్ మార్కెట్లో నాన్ వెజ్ అమ్మకాలు అతి త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, దీని పై మున్సిపల్ అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మూత్రశాలలో త్రాగునీరు విద్యుత్ దీపాలు తదితర సమస్యలను విక్రయదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అనంతరం విక్రయదారుల వద్ద ఎమ్మెల్యే స్వయంగా కూరగాయలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ప్రతి మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ భవన సముదాయాల ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు. మున్సిపాలిటీ ప్రజల సౌకర్యార్థం ఒకే దగ్గర అన్ని వసతులతో కూడిన మోడల్ మార్కెట్ ఉండటం గర్వకారణమన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌తో పట్టణ విస్తరణ పట్ల అవగాహన పెంచుకోవాలని భవిష్యత్ తరాలకు సరిపోయే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మార్కెట్ పై భాగములో మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మున్సిపాలిటీకి ఆదాయవనరులు పెరుగుతాయని సూచించారు. మార్కెట్ చుట్టూ ప్రహరీ , మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని ఏకైక మున్సిపాలిటీ అయిన తొర్రూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అనేక విప్లవాత్మక మార్పులకు పూనుకుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, దొంగరి రేవతి శంకర్, కొలుపుల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, బిక్షం గౌడ్, నల్లపు రాజు, తూనం శ్రావణ్ కుమార్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, ప్రవీణ్ గౌడ్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని
కొడుకు ఆత్మహత్య

రేగొండ, మార్చ్31(జనం సాక్షి) : తల్లి మందలించిందని క్రిమిసంహారక మందు తాగి కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నిజాంపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై ఎన్.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నిజాంపల్లి గ్రామానికి చెందిన గూడ విరాట్(25) అను యువకుడు తరచూ మద్యం సేవిస్తూ ఉండేవాడు. తల్లి గూడ రజిత ఎన్నిసార్లు చెప్పినా మానకపోగా ఈనెల 29 శుక్రవారం ఐదు గంటల ప్రాంతంలో మద్యం సేవించి వచ్చాడు. ఎప్పటి మాదిరిగానే మద్యం తాగి వచ్చాడని గమనించిన తల్లి మందలించడంతో ఇంటి వద్ద నుండి వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా చికిత్స పొందుతూ 31 ఆదివారం 12.20 నిమిషాలకు మరణించాడు. మృతుని తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105